అనుదినం... జనస్వరం
మెదక్-సిద్దిపేట-సంగారెడ్డి
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ప్రత్యేక సంచిక
12 పేజీలు
మంగళవారం 15 ఆగస్టు 2023

76వ స్వాతంత్ర్య దినోత్సవ
నవతెలంగాణ
8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు

ప్రజల పక్షపాతి నవతెలంగాణ

- కల్పనలు, కట్టుకథలకు తావులేని శాస్త్రీయ దృక్పథం
- ప్రజా పోరాటాలకు ప్రాణంపోసే పాత్ర
- ప్రమాణాలే ప్రాణంగా బావించే పత్రిక

ప్రజల గొంతుక...ప్రత్యామ్నాయ వేదిక

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కల్పనలు, కట్టుకథలకు తావులేని శాస్త్రీయ దృక్పథం. ప్రమాణాలే ప్రాణంగా బావించే తత్వం. ప్రజా పోరాటాలకు ప్రాణం పోసే పాత్ర. ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ, దేశ సమగ్రత, సమైక్యత కోసం కృషి చేస్తూ పత్రికా రంగంలో నూతన ఒరవడితో ప్రజల పక్షపాతిగా ముందుకు సాగుతోంది నవతెలంగాణ దిన పత్రిక. ఉమ్మడి రాష్ట్రంలో జాతీయోద్యమ స్పూర్తితో నెలకొల్పడబడిన ప్రజాశక్తి వారసత్వాన్ని ప్రత్యేక తెలంగాణలో కొనసాగించే కర్తవ్యాన్ని నవతెలంగాణ బుజాననెత్తుకుంది. ఆర్థిక వనరులు లేకపోయినా ప్రజలు, పాఠకులు, సామాజిక చైతన్యంతో పత్రికా రంగాన్ని ప్రోత్సహించే వ్యక్తులు, సంస్థల సహాయ సహాకారాలతో ముందుకు సాగుతోంది. కరోనా లాంటి కష్టకాలాన్ని సైతం మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొని నిలబడింది నవతెలంగాణ పత్రిక. యాజమాన్యం, సిబ్బంది, విలేకర్ల సమిష్టి కృషితో అనేక ఆటుపోటులకు తట్టుకుని విజయవంతంగా తన 8వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. కార్మికులు, కర్షకులు, రైతులు, కూలీలు, మహిళలు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాల గొంతుకగా తన వార్తలు, కథనాలు, విశ్లేషణలను అందిస్తోంది. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలను ప్రజల కోణంలో విశ్లేషిస్తూ సరైన అంచనా కట్టి ప్రజలకు స్పష్టమైన దృక్పథాన్ని అందిస్తోంది. మూఢ విశ్వాసాలు, నమ్మకాల డొల్లతనాన్ని ఎత్తిచూపుతూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తోంది. ప్రజా పోరాటాల్ని ప్రతిభింభించే వార్తల్ని ప్రచురిస్తుంది. ప్రజలెదుర్కొంటున్న సమస్యల్ని కనిపెట్టి పాలకుల దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్ధిష్టమైన అంశాలతో



స్టోరీలను ప్రచురిస్తుంది. పత్రికను వ్యాపారం కోసం, లాభాల కోసం, రాజకీయ లబ్ధి కోసం, వ్యక్తుల ప్రాపగండ కోసం కాకుండా సమాజ హితం కోరుతూ నవతెలంగాణ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. అందులో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో పాఠకాధరణ పొందింది. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోని అన్ని మండలాల్లోనూ విలేకర్ల వ్యవస్థ కల్గి ఉన్న నవతెలంగాణ అనుదినం జన స్వరం నినాదంతో ప్రజలకు వార్తల్ని అందిస్తోంది. మల్లన్న సాగర్, రంగనాయకసాగర్, కొండపోచమ్మసాగర్, గౌరవెల్లి సింగూరు వంటి ప్రాజెక్టుల నిర్మాణంలో సర్వం కోల్పోయిన నిర్వాసితుల పక్షాన అక్షరాల్ని ఆయుధం చేసి ప్రభుత్వంపై పోరాడింది నవతెలంగాణ. రైతులకు మద్ధతు ధర, పంట రుణాలు, విత్తనాలు, ఎరువులు, మార్కెట్ సదుపాయం, పంట నష్టపరిహారం వంటి విషయాల్ని ఎప్పటికప్పుడు వార్తలుగా అందిస్తోంది. చెరకు, ధాన్యం, ఆలు, మొక్కజొన్న, నర్సరీలు, ఫామాయిల్ వంటి పంటల సాగుకు సంబంధించిన స్టోరీలు రాస్తోంది. ఉమ్మడి మెదక్ జిల్లా పారిశ్రామిక రంగంలో ఎంతో పురోగతిని సాధించింది. వేల కోట్ల సంపద ఉత్పత్తిలో శ్రమ జీవులే కీలకంగా ఉన్నారు. పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్టు, వలస కార్మికులెదుర్కొంటున్న సమస్యల్ని ఎప్పటికప్పుడు

3లో...



జెండా పండగ రోజు సగటు మనిషి ఆలోచనలు

సాధారణ పౌరుడు ఏమి ఆలోచిస్తాడు? మన స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలా? ప్రధాని చెప్తున్న ప్రగతా? దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లా ? నిత్య జీవితంలో ఎదురయ్యే ఇక్కట్లా? సామాన్య మనిషి ఆశలు, ఆకాంక్షలు పాలకులకు అర్ధమవుతాయా? తన అభిప్రాయాలు పాలకులకు తెలిపే అవకాశం సగటు మనిషికి వుందా? తన వేదన ఎవరికి నివేదన చేయగలడు ? తన ఆవేదనను ఎవరు ఆలకిస్తారు? తన మనోవేదనను ఎవరు తీరుస్తారు?

స్వాతంత్ర్య వేడుకలు జరుపుకునే వేళ సగటు పౌరుడి మనసులో వుండే ఆలోచనలేమిటి? సాధారణ భారతీయుడు ఈ రోజును పండగగానే చూస్తున్నాడా? మనసు నిండా దేశభక్తి నిండి వుందా? ప్రధాన మంత్రి ఎర్ర కోట నుంచి హావభావాలతో చేసే ప్రసంగం సగటు పౌరుడికి అర్ధమవుతుందా లేక ఊకదంపుడు ఉపన్యాసంగానే మిగిలిపోతుందా? సగటు పౌరుడు అంటే ఎవరు? ఎవరి మొఖానా సగటు పౌరుడు అని రాసి వుండదు. మీరు, నేను అందరం సగటు పౌరులమే (పండితులైనా, పామరులైనా, కిసాన్ అయినా, జవాన్ అయినా, ఆఫీసరైనా, గుమాస్తా అయినా). సంపాదనలో తారతమ్యాలు వుండొచ్చు. జీవన విధానంలో మార్పులు వుండవచ్చు. కానీ అందరం సామాన్య మనుషులమే. అందరి ఆశలు, ఆకాంక్షలు దాదాపుగా ఒకటే. అది ఎవరి స్థాయికి తగ్గట్టు వారు మెరుగైన జీవితం కోసం పడే ఆరాటం, చేసే పోరాటం. అదే జీవన తరంగం. కొద్ది మంది ఈ పోరాటంలో నెగ్గుతారు, ఈ ఆరాతో కోట్లతోనే అశువులు బాస్తున్నారు.

మన దేశంలో చాలా వరకు ప్రభుత్వమే శాసిస్తుంది. అభివృద్ధి కుంటుపడకుండా, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడమే ప్రధాన ధ్యేయంగా చెబుతుంది ప్రభుత్వం. సంక్షేమం అంటే ప్రభుత్వానికి పెద్ద పాత్ర ఉందని అర్ధం. సంక్షేమం అనగానే మనకి గుర్తొచ్చేది బడుగు బలహీన వర్గాల ప్రజలు. ప్రజలందరి సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమే అయినా సంక్షేమం అనగానే సమాజంలో అట్టడుగు వర్గాల వారే మొదటి ధ్యేయం. ఈ వర్గాల వారికి కనీస అవసరాలు తీర్చుకునే శక్తి ఉండదు. ఎందుకంటే వీరు కడు పేదరికంలో బతుకు బండిని నెట్టుకొస్తుంటారు. చదువు వుండదు, ఆస్తిపాస్తులు వీరు ఎరుగరు. కడుపు నిండా తిండి, ఒంటి నిండా బట్ట, తల దాచుకోవడానికి నీడ అనేవి సమాజంలో అట్టడుగు వర్గాల వారికి నెరవేరని కనీస కోరికలు. ఏ ప్రభుత్వమైనా వీరి సంక్షేమానికే పాటుపడుతున్నామనీ, వీరి అభివద్ధికి పెద్ద పీట వేస్తున్నామని చెబుతోంది. కానీ అది ఆచరణలో ఏ మాత్రం సాధ్యమైంది, ఎంత మందికి చేయూతనిచ్చింది ?

స్వతంత్ర దినోత్సవం నాడు పొద్దున్నే ప్రధాన మంత్రి ఎర్ర కోట మీద నుంచి దేశ ప్రజలనుద్దేశించి రాచరికాన్ని తలపించే రీతిలో ఉపన్యసిస్తారు. దేశం సాధించిన ప్రగతి, సాధించవలసిన లక్ష్యాలు, సమస్యల మీద మాట్లాడతారు. తన సారథ్యంలో ప్రభుత్వం సాధించిన ఘనత గురించి గొప్పగా చెబుతారు. కానీ ఈ ఉపన్యాసంతో ఎంతమంది కనెక్ట్ అవుతారు? సాధారణ పౌరుడు ఏమి ఆలోచిస్తాడు? మన స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలా? ప్రధాని చెప్తున్న ప్రగతా? దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లా? నిత్య జీవితంలో ఎదురయ్యే ఇక్కట్లా? సామాన్య మనిషి ఆశలు, ఆకాంక్షలు పాలకులకు అర్ధమవుతాయా? తన అభిప్రాయాలు పాలకులకు తెలిపే అవకాశం సగటు మనిషికి వుందా? తన వేదన ఎవరికి నివేదన చేయగలడు? తన ఆవేదనను ఎవరు ఆలకిస్తారు? తన మనోవేదనను ఎవరు తీరుస్తారు ?

ఎర్రకోట నుంచి ప్రధాని వల్లె వేసే స్థితితో నిండిన ప్రగతి కబుర్లు, భావోద్వేగంతో చెప్పే అభివృద్ధి కథలకు, సగటు మనిషి జీవితానికి ఏమైనా సంబంధం వుందా? ప్రభుత్వ ప్రకటనల్లో, ప్రధానమంత్రి ఉపన్యాసంలో వృద్ధి రేటుతో సగటు మనిషి జీవితం మెరుగుపడిందా? ఇవి చాలామందిని వేధిస్తున్న ప్రశ్నలు. దీనికి ఎవరు సమాధానం ఇవ్వగలరు? వృద్ధి రేటుతో సగటు మనిషి జీవితంలో మార్పులు వచ్చాయి? ఇది చదువుకున్నవారికీ అర్థంగాని ప్రశ్న.ఏమి చదివారో చెప్పని నాయకులకు ఏం అర్ధమవుతుంది వృద్ధి రేటు కథ? మనం సాధించామని చెబుతున్న ప్రగతితో సామాన్యుడిలో రేపటి గురించిన అభద్రత తగ్గిందా? మనం సాధించిన అభివృద్ధితో నేడు సగటు మనిషి అన్నంలో టొమాటో పప్పు తినగలుగుతున్నాడా? ప్రగతి అంకెలు, వృద్ధి రేటు కథలూ ప్రజలకు అర్థం కాకపోవటానికి అసలు కారణం ఆ కథలు నిజ జీవితానికి కడు దూరంగా వుండటమే !

మనం స్వతంత్ర దేశంగా అభివృద్ధి చెందలేదని ఇక్కడ వాదన. స్వతంత్రం వచ్చిన నేటికీ మన దేశ స్థితిగతుల్లో ఉత్పత్తి మార్పు వచ్చిన మాట కాదనలేని నిజం. నదులకు ఆనకట్టలు కడుతున్నాము, విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాము, వ్యవసాయానికి సాగునీరు అందజేస్తాము. దేశంలో చాలా వరకు విద్యుత్ సదుపాయం విస్తరించింది. ఒకనాడు సంపన్నుల ఇంట వుండే వంటగ్యాస్ ఇప్పుడు అందరికీ అందుబాటులో వుంది (బండ ఖరీదు బండెడు భారంగా మారింది.

అది వేరే విషయం). జాతీయ గుర్తింపును అభివృద్ధి చేసుకున్నాము. రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నాము. రాజధాని, శతాబ్ది, వందే భారత్ లాంటి అధునాతన రైళ్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నడుపుతోంది. విమానాశ్రయాలు కడుతున్నాం. అంతరిక్షంలోకి విదేశాల ఉపగ్రహాలను కూడా పంపే స్థాయికి ఎదిగాం. చందమామ మీద కాలు మోపాలని ఆశపడుతున్నాం. ఇంటర్నెట్ వాడుతున్నాం, ప్రపంచంలో ఏ మూల ఏం జరుగుతుందో ఇట్టే తెలుసుకోగలుగుతున్నాం. నేడు ప్రపంచం మన వాణి వింటుంది. ఇది గర్వించదగ్గ ప్రగతి. సందేహం లేదు. కానీ, ఇది స్వతంత్రం వచ్చినప్పటి నుంచి అన్ని ప్రభుత్వాల సమిష్టి కృషి ఫలితం. ఘనతను విస్మరించేవారు ఘనమైన చరిత్రను సృష్టించలేరన్నది చారిత్రక సత్యం.



మనం సాధించిన ప్రగతి సమాజంలో అట్టడుగు వర్గమైన రిక్షా కార్మికుడు, రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారి, నాలుగు ఇళ్లలో పాచి పని చేస్తే గానీ జరగుబాటు లేని 'పనిమనిషి', మురికివాడలో బతికే జీవి, రెక్కడితేగాని డొక్కాడని వ్యవసాయ కూలీ లాంటి కోట్లాది మంది ప్రజల జీవితాలను ఏ విధంగా ప్రభావితం చేయగలిగింది? ఈ ప్రశ్నకు సంతృప్తికరమైన సమాధానం లేదు. మన ప్రగతి ఫలాలు అట్టడుగు వర్గాలకు అందటం లేదన్న తర్వాత మనం అంగీకరించాలి. ముందు సమస్య ఉందని ఒప్పుకుంటేనేగదా సమస్యకు పరిష్కారం వెతకగలం. మనం సాధించిన అభివృద్ధి కొన్ని వర్గాలకే పరిమితమైంది. అన్ని వర్గాలవారికి ప్రగతి ఫలాలు అందించడంలో మనం విఫలమయ్యామని ఒప్పుకోవాలి. మనం మాట్లాడుకుంటున్న అట్టడుగు వర్గాల ప్రజలు వందే భారత్ రైలు ఎక్కగలరా? విమానాశ్రయం దరిదాపులకు పోగలరా? జాతీయ జాబితాలో కార్ల మీద తిరగగలరా? వీరికి ఆధునిక వైద్యం ఉందా? ఆధునిక విద్య అందుబాటులో ఉందా? విద్య వలన దిగువ మధ్య తరగతి వారు కొందరు మధ్య తరగతిలో కలిసిపోయారు, మధ్య తరగతివారు కొందరు మధ్యతరగతిలో కలిసిపోయారు, బ్యాంకు మధ్యతరగతి వారు కొందరు సంపన్నుల్లో కలిసిపోయారు, బ్యాంకు సంపన్నుల్లో కొందరు మోసం చేసి దేశం వదిలి పారిపోయారు! మరి కొందరు దేశంలోనే వుండి అధికార పార్టీలో చేరి వారి నేరాలను కడిగేసుకున్నారు! ఇదే కదా మన ప్రగతి కథ! విద్య వలన అట్టడుగు వర్గాలు ఇంకా తమ స్థితిగతులను మార్చుకోలేక పోతున్నాయి. మరి, అట్టడుగు వర్గాలకు చెందిన కోట్లాదిమంది ప్రజలు ప్రభుత్వ ప్రగతి నివేదికలతో ఏ విధంగా కనెక్ట్ అవుతారు? అధికారులు పేదలను సంప్రదించకుండా, పేదలతో నిమిత్తం లేకుండా పేదరిక నిర్మూలన కోసం ఎక్కడో దూరాన ఏసీ గదుల్లో కూర్చొని పథకాలు రచిస్తే పేదరికాన్ని ఎలా ఓడించాలి? నిజానికి, సమాజంలో పేదరికం ఉండటం పాలకులకు అవసరం. పేదరికం ఉంటేనేగదా దానిని నిర్మూలించేది? మన పాలకులకు పేదరికాన్ని కాపాడటం చాలా అవసరం !

అట్టడుగు వర్గాలవారి అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు రూపొందించామని అదేపనిగా నాయకులు, అధికారులు. కానీ ఈ పథకాలకూ వీటిని ఉద్దేశించిన ప్రజలకు మధ్య ఎంతో అంతరం వుంది. దీన్ని పూడ్చలేక పోతున్నాము. అందుకు కారణం పథకాలను రూపొంచేవారికి లబ్ధిదారుల అవసరాల పట్ల అవగాహన లేకపోవటమే. మన సమస్యలు అన్నిటికీ ఐఎస్ అధికారులే పరిష్కారం అనే ఆలోచన నుంచి బయటపడలేకపోతున్నాం. దానికి సమాధానం లేక విరుగుడుగా ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు వెదజల్లుతున్నాము.

కొన్ని రోజుల్లో రాష్ట్రాల చట్ట సభలకు మరి కొద్ది రోజులు ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఆ తరువాత వచ్చే ఏడాది మొదటి సగభాగంలో పార్లమెంటుకు కూడా ఎన్నికలు వస్తాయి. డబ్బు పంపిణీ చేసే పండగ సీజను. ఇది హామీల సీజను కూడా. నది లేకపోయినా బ్రిడ్జి నిర్మిస్తామని హామీలు గుప్పించేవి రాబోయే రోజులు. పోయినసారి ఎన్నికలప్పుడు ఏం హామీలిచ్చారు, వాటిని ఏ మేరకు నెరవేర్చారు, ఇప్పుడు ఇచ్చే హామీలు నెరవేర్చటానికి వీలైనవా లేక స్వర్గానికి నిచ్చెనలేసే విధంగా ఉన్నాయా అని నిశితంగా పరిశీలించాల్సిన చైతన్యం మనకు ఉండాల్సిన సమయమిది. అందుకే ప్రజాస్వామ్యంలో ఎన్నికల సమయం ప్రజలకు చాలా కీలకం. ఇప్పుడు గనక మనం జాగ్రత్త వహించకపోతే వచ్చే ఐదేండ్లు నోరు మెదిపే అవకాశముండదు. ఎందుకంటే మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజల నేతలను నిలదీసి అడగగలిగేది ఎన్నికలప్పుడే. ఓటును అమ్ముకుంటే నిలదీసి అడిగే నైతిక హక్కు వుండదు. ఐదు వేళ్లతో ఐదేండ్లు నోటికి తాళం వేసుకోవాల్సిందే !

మనకి ప్రజాస్వామ్యం కొత్త. రాజ్యాంగ పాలన కొత్త. రాజ్యాంగం, హక్కులు, బాధ్యతల గురించి లోతైన అవగాహన లేదు. పుట్టుకతోనే వివక్షను వారసత్వపు బహుమతిగా పొందే వ్యవస్థ మనది. మనిషిని మనిషిగా గౌరవించి, బాధ్యతలు తెలుసుకొని, హక్కులను, కాపాడుకుంటామో అప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన పండగ. మన ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వం మధ్య అంతరం తగ్గుతుంది. అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయి. ప్రజల స్వతంత్ర దినోత్సవ వేడుకలు, గణతంత్ర దినోత్సవ వేడుకలకు నిండు మనసుతో సులభంగా కనెక్ట్ అవుతారు.

మనలో జాతీయతా వాదాన్ని బలపరచటానికి, ప్రపంచంలో మనం గౌరవప్రదమైన స్థానం పొందటానికి ఇదే సరైన మార్గం. అంతేగానీ ప్రజలు పేదరికం నుంచి బయట పడాలని కోరుతుంటే పాలకులేమో అయోధ్యలో మందిరం నిర్మిస్తాం, ఆర్టికల్ 370ని రద్దు చేశాం, ఏకరూప పౌర స్మృతిని తెస్తాం, హిందీని బలవంతంగా నేర్పుతాం...అనేది వితండవాదం. ఇవి అనుత్పాదక అంశాలు. వీటివలన ఎవరి కడుపూ నిండదు. ఈ ఉన్మాదంతో జాతీయతా భావం బలపడుతుందా, పలచబడుతుందా? ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది. భారత్ అనేది ఒక వైవిధ్యభరితమైన భావన.

విభిన్న జీవన విధానాలు విలసిల్లుతున్న ఈ భరత భూమి మీద రాజ్య విధానం ఎవరి గౌరవానికీ భంగం కలిగేలా వుండదు అన్న విశ్వాసాన్ని ప్రజల్లో నింపడం చాలా అవసరం. అప్పుడే మనం ఒక జాతిగా ఐకమత్యంతో ముందుకెళతాం. కానీ పాలకులు దీన్ని అర్థం చేసుకోవటం లేదు. ఈ సత్యాన్ని అర్థం చేసుకోవటంలోనే వుంది ప్రజాస్వామ్యానికి అర్ధం, పరమార్థం. అప్పుడే మువ్వన్నెల జండాకి గౌరవం, జాతికి గర్వం. ఇదే నేడు సగటు మనిషి మదిలో మెదిలే ఆలోచన. ఈ వ్యాసానికి నేపథ్యం కూడా సగటు మనిషి ఆలోచనలే. కానీ పాలకులు దీన్ని అర్థం చేసుకోవటం లేదు. ఈ సత్యాన్ని అర్థం చేసుకోవటంలోనే వుంది ప్రజాస్వామ్యానికి అర్ధం, పరమార్థం. అప్పుడే మువ్వన్నెల జండాకి గౌరవం, జాతికి గర్వం.

- గుమ్మడిదల రంగారావు (వ్యాసకర్త లోక్‌సభ సచివాలయం మాజీ డైరెక్టర్)

జెండాను గుండెల్లో ఎగరేద్దాం

వందల సంవత్సరాల బానిస సంకెల్లనుండి విడిపడి 76సంవత్సరాల కిందట స్వాతంత్ర్య పతాకను ఎగరేసిన మన పూర్వీకుల ఘనతను స్మరించుకోవడం నేడు మనందరి కర్తవ్యం. మూడురంగుల జండా మన అస్తిత్వానికి ప్రతీక. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ అంటే ప్రస్తుత ఏలికలవలె కేవలం మూడురంగుల జండాను ఎగురేయడం, సంబరాలు చేసుకోవడం ఎంతమాత్రం కాదు. ఆ జండా రెపరెపల వెనుక దాగున్న లక్షలాది గుండెల తపనను, వేలాది జీవితాల త్యాగాలను గుర్తుచేసుకోవడం. మన స్వాతంత్రం ఎంతవిలువైనదో, రక్తతర్పణలు చేసిన నాటి త్యాగధనుల దేశభక్తి ఎంతగొప్పదో స్మరించడం, ఆలోచించడం, వారి స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడం. ఇదే త్రివర్ణపతాకానికి మనమిచ్చే నిజమైన గౌరవం.

మనం గొప్పగా చెప్పుకుంటున్న ఈ కాలంలో కూడా ఒంటరిగా పోలీసుస్టేషన్‌కు వెళ్ళడానికి జంకుతున్నాం, వ్యవస్థకు వ్యతిరేకంగా గళమెత్తడానికి భయపడుతున్నాం, సామాజిక మాధ్యమంలో కూడా స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేసే సాహసం చేయలేకపోతున్నాం. అటువంటిది వందల సంవత్సరాల బానిసపాలనలో, దేశం బ్రిటిష్



కబంధహస్తాలలో విలవిలలాడుతున్న కాలంలో దేశ స్వాతంత్రం కోసం ఎలుగెత్తడమే కాదు, తమ ధన మాన ప్రాణాలను తృణప్రాయంగా భారతమాత పాదాలముందు నిండు భక్తితో సమర్పించిన నాటి స్వాతంత్ర యోధుల ఘనతను, వారి నిష్కళంక దేశభక్తిని అందిపుచ్చుకోవడమే నేడు మనముందున్న కర్తవ్యం. ప్రపంచ చరిత్రలో అత్యంత పాశవిక ఘటనగా నిలిచిపోయిన 'జలియన్ వాలాబాగ్' సంఘటన ప్రపంచానికి తెలియడానికి నెలరోజులకుపైగా పట్టిందంటే నాటి నిర్బంధాన్ని ఏమని వర్ణించాలి!

నేడు సువిశాల భారతదేశం మన కండ్లముందు సుస్పష్టంగా కనిపిస్తున్నది. కానీ, నాడు 500 సంస్థానాల రూపంలో చిన్నాభిన్నంగా ఉన్న ప్రాంతాన్ని ఒక దేశంగా ఊహించుకుని, మాతృదేశ విముక్తికోసం ఎలుగెత్తిన నాటి తరాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సింది పోయి మనలో కొందరు వారి చిత్తశుద్ధిని ప్రశ్నించడం, వికృత ఉద్దేశాలను నాటి మహనీయులకు ఆపాదించడం విడ్డూరం, దురదృష్టకరం. సర్వసత్తాక ఘనతంత్ర దేశంలో జీవిస్తూ కూడా విదేశీ పెట్టుబడులకు, సామ్రాజ్యవాదులకు దాసోహమంటున్న కొందరు నేటితరం సూడో దేశభక్తులనేమనాలి? నిర్భంధంలో కూడా రాజీపడకుండా గుండె ధైర్యాన్ని ప్రదర్శించిన, జీవితాలను తృణప్రాయంగా త్యాగంచేసిన నాటి స్వాతంత్ర యోధుల నిజాయితీని, నిష్కళంక దేశభక్తిని, ఔన్నత్యాన్ని దురుద్దేశంతో తూలనాడటం ఆకాశం మీద ఉమ్మేయడమే.

మువ్వన్నెల జండావెనుక దాగున్న మన పూర్వుల ఉద్దేశాలను, ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, కులమతాలకతీతమైన శాంతి, సహనం, సామరస్యాల ఔన్నత్యాన్ని నిలబెట్టడం, కొనసాగించడంలోనే మన దేశభక్తి దాగున్నదనేది అక్షరసత్యం. ఏడున్నర దశాబ్దాల కిందట ఆ స్ఫూర్తిదాతలు మనకందించిన ఆ జయకేతాన్ని నిజంగా ఎగురేయాల్సింది మనింటి గోడలమీదనో, సందుచివర జండాగద్దెలమీదనో కాదు, మన గుండెల మీద.

ప్రజల పక్షపాతి నవతెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

పసిగడుతూ వార్తలు, స్టోరీలు ఇస్తోంది. షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్‌లో కనీస వేతనాల జీవోల్ని అమలు చేయడంలేదని, అనేక కంపెనీల్లో కనీస సదుపాయల్లేక కార్మికులు పడుతున్న ఇబ్బందులు, కంపెనీలు వెదజల్లే పొల్యూషన్ సమస్య, కార్మికుల శ్రమ దోపిడి, ఫార్మా, కెమికల్ కంపెనీల్లో తరచూ జరిగే అగ్ని ప్రమాదాలు, లేబర్ చట్టాల ఉల్లంఘన వంటి అంశాలను పరిశీలించి ప్రత్యేక కథనాలు అందించింది. కార్మిక సంఘాలు చేసే పోరాటాలకు బాసటగా నిలుస్తూ అనేక వార్తల్ని ప్రచురిస్తోంది. అంగన్‌వాడీ, ఆశాలు, రెండో ఏఎన్ఎంలు, భవన నిర్మాణ, రవాణా, హమాలీ కార్మికుల సమస్యలపై వార్తలు రాస్తోంది. గ్రామీణ ఉపాధి హామీ, వ్యవసాయ కార్మికులు సమస్యలపై వార్తలు ఇస్తుంది. విద్యా, వైద్య రంగంపై ప్రత్యేక దృష్టితో సమస్యలపై కేంద్రీకరిస్తుంది. ఉమ్మడి జిల్లాలో మన ఊరు-మన బడి పనుల్లో జాప్యం, గురుకులాలు, హాస్టల్స్, స్కూల్స్‌లో నాసి రకం భోజనం, ఇతర సమస్యలపై దృష్టి సారిస్తోంది. సామాజిక తరగులైన దళితుల పట్ల కొనసాగే వివక్షను ఎండగడుతూ స్టోరీలు రాసింది. దళితులకు పోడు భూములకు పట్టాలివ్వాలని క్షేత్ర పరిశీలన చేసి స్టోరీలు రాసింది.

పాఠకులకు చేరువలో...

మీడియా రంగంలోకి కార్పొరేట్ శక్తుల పెట్టుబడులు వచ్చి పడడంతో ఆధునిక టెక్నాలజీ పెరిగింది. టీవీలు, పత్రికలు రాజకీయ పార్టీల ప్రయోజనాలకు కొమ్ముకాస్తున్నాయి. ఏదో ఒక రాజకీయ పార్టీ పక్షాన న్యూస్‌ను వాళ్ల వ్యూస్‌గా ఇస్తున్న పరిస్థితి ఉంది. ఏది నిజమో ఏది అబద్దమో అంతుచిక్కని గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. అలాంటి పరిస్థితులకు భిన్నంగా నవతెలంగాణ ప్రజల పక్షం వహిస్తోంది. పీడిత ప్రజల ప్రశ్నించే గొంతుకగా, ప్రత్యామ్నాయ వేదికగా నిలబడుతోంది. సాంకేతిక మార్పులను అందిపుచ్చుకుంటు పేజీలను పెంచుతూ వస్తోంది. పది పేజీల నుంచి పన్నెండు పేజీలతో పత్రిక రాబోతుంది. మెదక్ రీజియన్‌గా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కార్యాలయం కల్గి ఉండి మూడు జిల్లాల్లోని అన్ని మండలాల్లోనూ పత్రికను అందిస్తోంది. కుతుబుషాహీలు ముద్దుగా పిలుచుకున్న గుల్షానాబాద్(తోటలనగరం) అదే మన మెతుకు సీమ మెదక్ ఉమ్మడి జిల్లా వెతలు.. కథలకు అక్షర రూపమిచ్చిన పత్రికల్లో పూర్వపు ప్రజాశక్తి ఒకటి. అదే ఒరవడిని కొనసాగిస్తోంది నవతెలంగాణ. శత్రుదుర్భేద్యమైన కోట గుర్జులు... రక్తమోడిన పోరాట ఘట్టాలు, అందాల హరివిల్లు సిద్దిపేట పార్కు... ఏడు పాయల ఓయలు, లయలు ఇలా ఎన్నో ఎన్నెన్నో వింతలు, విశిష్టతలతో సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ పట్టణాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయి. మరోపక్క పారిశ్రామిక వాడల్లో విషం చిమ్ముతున్న కాలుష్య విష కోరల ప్రభావం జనజీవనాన్ని ఇబ్బందులు పెడుతోంది. ఈ నేపథ్యంలో బాధ్యత కల్గిన నవతెలంగాణ రోజువారీగా జరిగే కార్యక్రమాలను కవర్ చేస్తూనే జనజీవన స్రవంతితో మమేకమై వారి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎజెండా సెట్టింగ్ న్యూస్ ప్లాన్‌తో ప్రత్యేక కథనాలను ఇస్తుంది. కవులు, కళాకారులు, సాహితీ పరమైన వార్తలు, కవితలు, రచనలకు ప్రత్యేక స్థానం కల్పిస్తోంది. ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలైన దళితబంధు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులు, రైతుబంధు, రుణమాఫీ, గొర్రెలు, చేప పిల్లల పంపిణీ, మైనార్టీలు, బీసీ కుల వృత్తులకు లక్ష ఆర్థిక సహాయం వంటి పథకాల అమలో లోపాల్ని, అర్హులకందని తీరును ఎప్పటికప్పుడు కవరు చేస్తోంది. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ మూడు జిల్లాలు, మండల, మున్సిపల్, నియోజకవర్గ కేంద్రాల్లో పత్రికను మరింత విస్తరించుకునే ప్రయత్నం చేసింది. ఏడు వసంతాలు పూర్తి చేసుకుని ఎనిమిదో వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా 8వ వార్షికోత్సవ స్పెషల్‌ను పాఠకులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అందిస్తోంది.







నవ వసంతం

నా తెలంగాణ ప్రాంతాన
నవ నవోన్మేశమై వెలుగులీన
వార్తలు చిమ్ముతూ ప్రతీ ఉదయాన
వాస్తవాలతో నిలుస్తుంది ప్రతీ రోజున
పాఠకుల మనసుల దోచుకుంటూ
తనను తాను మార్చుకుంటూ
"అంకురం" నుండి ఆకాశం దాకా
నిత్య సత్యాలను నిజా నిజాలను
నిర్మొహమాటంగా తెలుపుకుంటూ
"అష్ట" వసంతాలను అధిగమిస్తూ
నవ నవోత్తేజంగా నవతెలంగాణ
నడయాడుతుంది మన తెలంగాణ
కవుల, కళాకారుల,
కామన్ మ్యాన్ బాధల
సమస్య ఏదైనా
సాక్షాత్కరింప చేయ
సగటు మనిషి
కెపుడూ చేయూతనీయ
'నవ'వసంతంలోకి అడుగు పెట్టగా
'నవ'తెలంగాణను ఆవిష్కరించగా
'నవ'తరానికి అభ్యుదయ
దారి చూపగా

- మంగళగిరి రామచంద్రమూర్తి
కవి, గాయకుడు, బాలసాహితీవేత్త,
ప్రభుత్వ ఉపాధ్యాయుడు
చేర్యాల-9866202991











అజరామరం మన స్వాతంత్ర్యం


భారతదేశం సామ్రాజ్యవాదుల చెర నుండి బయటపడి స్వతంత్ర్య దేశంగా అవతరించి 76 సంవత్సరాలైంది. స్వాతంత్ర్య సాధన కోసం నేలకొరిగిన అసంఖ్యాకుల త్యాగనిరతికి పునరంకితమయ్యే ఉద్విగ్న సమయమిది. గాంధీ, నెహ్రూ, పటేల్ అకుంఠిత పోరాట పటిమకు ముందు రాణి లక్ష్మీబాయి, మంగల్ పాండే, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ అస్ఫకుల్లా ఖాన్, రామ్ ప్రసాద్ బిస్మిల్, ఉద్దం సింగ్ వంటి ఎందరో త్యాగధనుల ఫలితమే మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర్యం. దేశానికి స్వతంత్రాన్ని సిద్ధించి పెట్టిన అమరవీరులకు భారత జాతి సర్వదా రుణపడి ఉంటుంది. మన స్వాతంత్ర్య సంగ్రామం అజరామరమైనది, శత్రుశేషం లేనిది. చాలా దేశాలు స్వాతంత్ర్యాన్ని పొంది ఉండవచ్చు, అట్టి స్వాతంత్రం కోసం ఆ దేశ సైనికులు వీరోచితంగా పోరాటం చేసి ఉండవచ్చు, కానీ మన స్వాతంత్ర్య సంగ్రామంలో అసంఖ్యాకమైన ప్రజానీకమే అన్ని రకాల సైన్యం. అహింసా, శాంతి, సత్యాగ్రహాలే ఆయుధాలుగా పోరాడి సాధించిన ప్రత్యేకత ఇది. దేశానికి స్వాతంత్ర్యంతో పాటు, దాదాపు 12లక్షల మంది చనిపోయి, కోటిన్నర మంది నిరాశ్రయులైన, దేశ విభజన గాయాన్ని మిగిల్చిన ఆంగ్లేయుల దుర్నీతిని ఈ జాతి ఎన్నడు మర్చిపోదు. సంకుచిత వాదనతో మతరాజ్యంగా పాకిస్థాన్ ఏర్పడినప్పటికీ, ఏడు మతాలు వందలకొలది కులాలతో 22 అధికారిక భాషలు 122 బహుళ ప్రాచుర్యం గల భాషలు, 1600 ఇతర మాట్లాడగలిగిన భాషలతో విరాజిల్లుతున్న భారతదేశం సర్వమతాలకు నిలయమై లౌకిక రాజ్యంగా భిన్నత్వంలో ఏకత్వంగా విరాజిల్లుతున్నది.

200ఏండ్ల ఆంగ్లేయుల పాలన కన్నా ముందే వందల సంవత్సరాలుగా భారతదేశం విభిన్న కులాలకు, భాషలకు, ఆచారాలకు ఆలవాలమై ఉన్నది. మతమనే ప్రస్తావన అత్యాధునికమైనది. ప్రపంచంలోని అనేక దేశాల మాదిరిగానే భారతదేశంపై కూడా ఎందరో సామ్రాజ్యవాదులు దండెత్తడం, కొంతకాలం పాలన సాగించడం ఆ తర్వాత అది మరొకరి సొంతం కావడం జరిగింది. ఆక్రమించుకున్న ప్రతి ఒక్కరూ తమ మతాన్ని, అభిమతాన్ని, ఆచారాలను అమాయక ప్రజలపై బలవంతంగా రుద్ది బలిపశువులను చేశారు. దేశమంతా వివిధ సంస్థానాలుగా ఉండి, సంస్థానాధీశులు బ్రిటీష్‌కు దాసోహంగా ఉన్న పరిస్థితుల్లో విదేశీ పాలనను వ్యతిరేకించాలంటూ రాజుకుంటున్న ప్రతి పౌరుడి కాంక్షను మహాత్మా గాంధీ పెల్లుబికేలా చేసి పోరు మార్గం చూపారు. ఆయన ఆధ్వర్యంలో - కుల, మత, ప్రాంత, ధనిక, బీద అనే తారతమ్యాలు లేకుండా స్వతంత్ర సంగ్రామంలో ఆనాటి ప్రజలంతా పాల్గొన్నారు. నాటి స్వాతంత్ర్య సంగ్రామం కేవలం రాజకీయ మార్పు మాత్రమే కోరుకోలేదు. ప్రజా జీవన విధానాలలో మార్పు కోరుకున్నది, బానిసత్వం నుండి విముక్తి కోరుకున్నది, గౌరవప్రదమైన జీవితానికి నిర్దేశిత ఉపాధి లభ్యతను కోరుకున్నది, పాలకుల జవాబుదారీ తనాన్ని, ప్రోద్బలాన్ని కోరుకున్నది.

నిజం నిప్పులాంటిది. ఆ నిప్పు కూడా అప్పుడప్పుడు కదల్చకుంటే నివురు గప్పి కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నది. చరిత్రకు సాక్ష్యాలుగా వాస్తవాలు లిఖించబడిన పుస్తకాలను కల్పిత వార్తల వాట్సాప్ ఫార్వర్డింగ్లు రీప్లేస్ చేశాయి. ఇందులో భాగంగానే స్వాతంత్ర్య సంగ్రామ హీరోలను కనుమరుగు చేసేలా ఒక దుష్ప్రయత్నం జరుగుతోంది. దండెత్తి రాజ్యాలను స్వాధీన పర్చుకున్న నియంతల వలే ప్రజాస్వామ్య యుగంలోనూ సర్వ జనుల సమ్మిళితమైన దేశ చారిత్రక ఐక్యతకు భంగం కలిగేలా అస్తిత్వ విభజన బీజాలను వెదజల్లుతున్నారు. ప్రాంతాలూ, మతాలూ, భాషలకు అతీతంగా సాగిన స్వాతంత్ర్య సంగ్రామాన్ని కొందరు మితవాదులకు ఆపాదించజూస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాల వల్ల దేశ సమైక్యత, మత సామరస్యం ప్రమాదంలో పడ్డాయి. సత్యాగ్రహం, సహాయ నిరాకరణోద్యమం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో అభేద్యమైన పాత్ర పోషించి స్వాతంత్ర్య సాధనలో కీలకంగా నిలిచిన కార్మికవర్గానికి వారసులుగా, విచ్ఛిన్నకర శక్తుల పట్ల జాగరూకులై ఉండటం మన కర్తవ్యం.

స్వేచ్ఛ భారత్ ఏమి సాధించింది

ఈ ముప్పావు శతక కాలంలో చాలానే సాధించాం. రవాణా వ్యవస్థల నుండి భారీ ప్రాజెక్టుల నిర్మాణం, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విద్యాలయాలు, వైద్య పరిశోధనలకు భారతదేశం నెలవై ఉన్నది. స్వాతంత్రం పొందిన సందర్భంలో కేవలం 14శాతానికి పరిమితమైన అక్షరాస్యత నేడు 70శాతానికి చేరింది, రూ.2 లక్షల 70 వేలుగా నమోదైన దేశ స్థూల జాతీయోత్పత్తి నేడు 2.7 ట్రిలియన్ డాలర్లకు చేరింది(210 లక్షల కోట్ల రూపాయలు). అంతరిక్ష పరిశోధనల్లో దాదాపు స్వయం సమృద్ధి సాధించుకున్నాం. త్రివిధ దళాలతో సహ పరిపాలనా సంబధిత అధికారులెప్పుడూ ప్రభుత్వ గీత దాటలేదు. ఇది అభినందనీయం. ఆంగ్లేయుల ఆధీనంలో ఉంటే ఇవన్నీ



సాధించగలిగే వాళ్ళమో కాదో చెప్పలేం. కానీ కేంబ్రిడ్జి యూనివర్సిటీ చరిత్రకారుల ప్రకారం 1700 సంవత్సరం వరకు ప్రపంచ స్థూల జాతీయ ఉత్పత్తిలో భారత్ 22.6శాతం కలిగి ఉన్నది. ఆనాటికి ఐరోపా మొత్తం 23.3శాతాన్ని మాత్రమే కలిగి ఉంది. ఆంగ్లేయులు భారత్‌ను విడిచి వెళ్లిన తర్వాత, 1952లో ప్రపంచ జీడీపీలో భారత్ 3.8శాతానికి పరిమితమైంది. ఇప్పుడది 3.09శాతం మాత్రమే. ఇవన్నీ ప్రపంచ బ్యాంకు నివేదికలోని వాస్తవాలు. స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి 80శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి స్థూల జాతీయోత్పత్తిలో 50శాతం వాటాను కలిగి ఉంది. ఇప్పుడు 60శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి స్థూల జాతి ఉత్పత్తిలో కేవలం 17శాతానికే మాత్రమే పరిమితమైంది. 76 సంవత్సరాల స్వపరిపాలనను ఇది వెక్కిరించడం లేదా? ప్రత్యామ్నాయానికి బదులు గత్యంతరం లేని ఉపాధిగా వ్యవసాయం మారింది.

1947లో ఆంగ్లేయుల పాలన అంతమై భారతీయుల పరిపాలన మొదలైంది. ఇదేనా స్వాతంత్ర్యం అంటే? ఒక జాతికి స్వాతంత్ర్యం అంటే తమను తాము స్థానిక భౌగోళిక సాంస్కృతిక పద్ధతుల ప్రకారం పాలించుకోవటమే కావచ్చు, కానీ సామ్రాజ్య వాదము ఈ 76 సంవత్సరాలలో అనేక రూపాలు తీసుకున్నది. సామ్యవాద పోకడలులేని ఏ రాజ్యమూ స్వేచ్ఛాయుత ప్రదేశం కాదు. సామ్రాజ్యవాద కాంక్ష వదిలిపెట్టని, పూర్తి పెట్టుబడిదారీ దేశమైన అమెరికా పౌరులకు అక్కడ ఉన్నంత స్వేచ్ఛా సమానత్వాలు, సమాన అవకాశాలు సమాన గౌరవాలు ప్రస్తుతం భారతదేశంతో సహ అనేక దేశాల్లో లేవు.

నామమాత్రం అవుతున్న ప్రజాస్వామ్యం

ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఊపిరి పోస్తే పార్లమెంటు దానిని నిరాఘాటంగా కొనసాగించడానికి ప్రయత్నిస్తుంది. ఎన్నికలలో ఓటమిని అంగీకరిస్తూ అధికార మార్పిడికి అందరూ సహకరిస్తుండటం ఇప్పటికైతే మనం సాధించిన ఘనతే. రిసార్టు రాజకీయాల నేపథ్యం దీనిపై అనుమానాలు రేకెత్తిస్తున్నది. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికల నిర్వహణకు మాత్రమే పరిమితమైపోయింది. ఎన్నికల అనంతరం ప్రభుత్వ ఏర్పాటులో ప్రజాస్వామ్య విధానాలు పాటించబడటం లేదు. మెజారిటీ ప్రజల ఓట్లు పొందిన రాజకీయ సమీకరణాలు గద్దెనెక్కి పరిపాలన చేస్తాయన్న నమ్మకం లేదు. ఎవరైనా ఎప్పుడైనా డబ్బులకు అమ్ముడుపోయి మెజారిటీ ప్రభుత్వాలు మైనారిటీగా, మైనారిటీ ప్రభుత్వాలు మెజారిటీగా మారుతున్న అసహజ పరిస్థితులు నేడు నెలకొన్నాయి. యదేచ్ఛగా పార్టీ ఫిరాయింపులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. పార్లమెంటు అసెంబ్లీల ఎన్నికలన్నీ కూడా ప్రజా సమస్యలపై కాకుండా కుల మత ప్రాంతీయ విద్వేషాల ఆధారంగా జరుగుతున్నవి. సమాజ అసమానతలకు కారణం కులమేనని, దాని ప్రక్షాళనకు నడుము కట్టిన అంబేద్కర్ ఆశయం కొంతైనా సాధించగలమని భావించిన వాళ్ళకి 76 సంవత్సరాల తర్వాత అదే చేదునిజం బయటపడుతోంది. కులమే ప్రధానమై రాజకీయాలను శాసించే స్థాయికి చేరింది.

ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలుగా వ్యవహరించాల్సిన శాసన నిర్మాణం, కార్యనిర్వహణ, న్యాయ వ్యవస్థ, మీడియా అన్యాక్రాంతమైపోతున్నవి. శాసన నిర్మాణాలలో సలహాలకు, మార్పు చేర్పులకు తావు లేకుండా ఏకపక్షంగా సాగుతున్నది. రైతు చట్టాలు, విద్యుత్ సవరణల బిల్లు, కార్మిక చట్టాల సవరణ, ఢిల్లీ బిల్లు వంటివన్నీ కొన్ని ఉదాహరణలు. కార్యనిర్వహణ న్యాయవ్యవస్థలు కనీసం శాసనాలను తూచా తప్పకుండా పాటించడం వదిలిపెట్టి ఆ సమయంలోని పాలకులకు ఏజెంట్లుగా వ్యవహరించే స్థితికి పడిపోయాయి. రాజ్యాంగ నిర్దేశాల కన్నా రాజుల ఆజ్ఞలకే ప్రాధాన్యమిస్తున్నాయి. నాలుగవ స్తంభమైన మీడియా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించేలా ప్రజలను మేల్కొల్పు వలసిన బాధ్యతను వదిలి ప్రభుత్వానికి వందిమాగదుల్లా వంత పాడుతూ వ్యవహరిస్తున్నది. మీడియాలోని మెజారిటీ భాగం ఇలా వ్యవహరించడం వలన కాస్తో కూస్తో ప్రశ్నించిన వారందరినీ నిర్దాక్షిణ్యంగా జైలు పాలు చేస్తున్న సంఘటనలు ఉన్నవి. మణిపూర్ ఘటనలు బయటకు రాకుండా ప్రభుత్వాలు తొక్కి పెట్టేందుకు ప్రయత్నించినా సోషల్ మీడియా ప్రభావంతో బయటకు వచ్చింది. అయినా ఆ ఘటన గురించి మాట్లాడేందుకు ప్రధాని మోడీ మాట్లాడకపోవడం బాధాకరం. ప్రధాని మోడీ మాట్లాడలేదు అని చెప్పేందుకు కూడా మెజారిటీ మీడియా సాహసం చేయలేదు. గత తొమ్మిదేండ్ల కాలంలో చేయని నేరాలకు జైలు పాలైన పత్రికా ప్రతినిధులు 22 మంది. ప్రభుత్వ తీరును, వైఫల్యాలనూ ప్రజలకు వివరించగలరన్న మేధావి వర్గాన్ని జైల్లో నిర్బంధించి కనీసం వాదించుకునే అవకాశం లేకుండా చేస్తున్న ఫాసిస్టు ధోరణి నేడున్నది. సర్వమత సమ భావన ప్రమాదంలో ఉన్నది. భారతదేశం సర్వమతాలకు, సంస్కృతులకు ఆచారాలకు నిలయమైనప్పటికీ 76 సంవత్సరాలుగా ఐక్యంగా ఉండగలగడం గొప్ప విషయమే కాదు విజయం కూడా. అదే సమయంలో స్వేచ్ఛాయుత రాజ్యాలుగా అవతరించిన పాకిస్థాన్ వంటి అనేక దేశాల్లో ఇంత ఐక్యత కొనసాగటం లేదు. ఇంతటి సహనాన్ని, మెజారిటీ అభిప్రాయానికి గౌరవాన్నీ ప్రదర్శిస్తున్న ప్రజలూ పార్టీలూ అభినందనీయులే. కానీ ఈ ఐక్యత శత వసంతాల స్వతంత్ర భారత్ వరకు కొనసాగలదా? సబ్కా సాథ్ సబ్కా విశ్వాస్‌ను గౌరవించకుండా ఇది అసాధ్యం. ఎందుకంటే ఇప్పుడు లౌకికత్వం గురించి మాట్లాడటం అంటే మెజారిటీ మతాన్ని అవమానించినట్లేనని భావించబడుతున్నది. మైనార్టీలైన ఇస్లాం, క్రైస్తవ మతాలు పరదేశీయమైనవిగా భావింపబడుతున్నవి. కేవలం భావనకే పరిమితం కాకుండా అట్టి మైనారిటీల పైన విపరీతమైన దాడులు కొనసాగుతున్నవి. హిందూ మతానికి ఈ రెండు మతాలతో వైరమున్నట్లుగా భావితరాల మెదళ్ళలో విషబీజాలు వేస్తున్నారు. ఇతర మతాల ప్రస్తావన హిందూమత మనుగడకు ప్రమాదమని తప్పుడు సంకేతాలు ప్రచారంలో పెట్టబడుతున్నవి. ఇట్లాంటి పోకడలను రాజ్యమే నేరుగా ప్రోత్సహిస్తున్నది. మతపరమైన ఏకీకరణ కోసం దేవుడి గుళ్ళ పేర భక్తి భావనను అడ్డం పెట్టుకొని ప్రజల భావోద్వేగాలను రెచ్చగొడుతూ సమాజంలో ఒక జాతి పై మరొక జాతికి వైరం విపరీతమయ్యేలా నేటి పాలకులు వ్యవహరిస్తున్నారు. ఈ పరిణామాలన్నీ, నివారించకుంటే, భవిష్యత్తులో తీవ్ర రూపం దాల్చి మారణహోమానికి దారి తీయవని చెప్పలేం. అభ్యుదయవాదం అంటే అసాధ్యమైనదిగా భావవాదము, భక్తివాదము అంటే ఫలితాలు ఇచ్చేదిగా ప్రజాజీవనంలో చూపించ బడుతున్నది. దీనిని తిప్పి కొట్టే వారి సంఖ్య రోజురోజుకు తగ్గిపోతుంది. దేశ విభజనకు మత సంకుచితత్వం కారణం, మరి నేడు ఆ సంకుచితత్వం పెరిగిందా తగ్గిందా? విశాల భారత్ కోరుకునే వారు ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన సమయమిది.

భారత పౌరులందరూ ఓటు హక్కు వినియోగించుకోవడంలో తప్ప మరెందులోనూ సమానమైన వారు కారన్నది ఎంత నిజమో స్త్రీల వెనుకబాటుతనం స్వాతంత్రం సిద్ధించిన నాటి స్థాయిలోనే ఉన్నదనేది కూడా అంతే నిజం. మహిళల హక్కులను హరించడంలో మతాలన్నీ ఏకీభవిస్తున్నవి. ఆచారాలు సంప్రదాయాలు ఆధిపత్యం అనే గొలుసులతో బంధించి ధిక్కరించిన వారి భవిష్యత్తును అంతమొందించడంలో అందరూ పోటీ పడుతున్న ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. వెనుక బడిన జాతులలో ఒకరిద్దరికి రాజ్యాంగ పదవులు ఇచ్చి, కొన్ని కమిషన్లు ఏర్పాటు చేసి అదే దళిత గిరిజనాభివృద్ధి అని ప్రకటిస్తే నిజమైన రిపబ్లిక్ ఎలా అవుతుంది. దేశ జనాభాలో ప్రతి ఏడుగురిలో ఒక ముస్లిం ఉన్నాడు. మూడు వందలకు పైగా పార్లమెంటు సభ్యులను లను కలిగి ఉన్న బీజేపీలో ఒక్క ముస్లిం ఎం.పి కూడా లేకపోవడం వారు సబ్కా సాథ్ లేరనడానికి సాక్ష్యం. ప్రపంచానికి కోవిడ్ టీకా ఇవ్వగలిగిన దేశంలో మెరుగైన వైద్యం, వంద శాతం అక్షరాస్యత, ప్రత్యామ్నాయ ఉపాధి కోసం ప్రయత్నాలతో ఆర్థిక అసమానతల తొలగింపే నేటి అత్యంత ఆవశ్యకంగా కనిపిస్తున్నా, మత సామరస్యం, స్వేచ్ఛాయుత వాతావరణం అత్యంత ప్రాధాన్యత ఈ 76 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉన్నది.



ప్రజల చైతన్యంతోనే ప్రజాప్రతినిధుల్లో కదలిక

గజ్వేల్ ఎంపీపీ దాసరి అమరావతి శ్యామ్ మనోహర్

నవతెలంగాణ- గజ్వేల్

ప్రజా ప్రతినిధుల్లో కదిలికలు చైతన్యం వచ్చిందంటే ప్రజల్లో వచ్చిన చైతన్యమేనని గజ్వేల్ మండల పరిషత్ అధ్యక్షురాలు దాసరి అమరావతి శ్యాం మనోహర్ అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తున్నాన న్నారు. ప్రజల నుండి ప్రశ్నించిన తత్వం పెరిగినప్పుడే ప్రజాప్రతి నుండి జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న ప్రతి పథకం మహిళల పేరిట ప్రకటించారన్నారు. ఆసరా పింఛన్లు, కెసిఆర్ కిట్టు, షాదీ ముబారక్ ,కళ్యాణ లక్ష్మి రైతు బంధువు, రైతు బీమా రైతుల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమని విస్మరించిందని ఆమె పేర్కొన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి రైతుల పట్ల అవగాహన లేదని రైతుకు మూడు గంటల కరెంటు చాలని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా 24 గంటల కరెంటు ఇస్తూ రైతుకు అవసరం ఉన్నప్పుడు విద్యుత్ వాడుకునేలా సీఎం కృషి చేస్తున్నారని ప్రతిపక్షాలు గమనించాలన్నారు. వర్షాకాలంలో గజ్వేల్ మండలంలో రైతులు తమ పంట పొలాలు మునిగిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారని ఆమె అన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉందని ఆమె పేర్కొన్నారు. రైతులకు అన్ని విధాల ఎరువులు విత్తనాలు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వంకే దక్కిందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎరువులు కావాలంటే ఫర్టిలైజర్ కావాలంటే చెప్పులు, తువ్వాలను వరుసలో పెట్టిన సంఘటనలు రేవంత్ రెడ్డికి తెలవదాన్ని ఆమె ప్రశ్నించారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని ఆమె చెప్పారు.





యోచన

నిశ్శబ్దంతో పడే మంచుబిందువులు ..సుగంధపరిమళాలను వెదజల్లే పుష్పాలు.. వికసించడానికి దోహదపడినట్లే భారతీయ సంస్కృతి, ప్రపంచదేశాలను ప్రభావితం చేస్తూ వచ్చింది. ఈ భూమండలంలో పుణ్యభూమి అని ప్రశంసించబడే ప్రదేశం ఏదైనా ఉందంటే అది కేవలం భారత దేశం మాత్రమే. అలాంటి భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధించి 76 వసంతాలు నిండిపోయాయి. స్వతంత్రభారతం ఈ 76 సంవత్సరాలలో ఎన్నో రంగాలలో ఎంతో ప్రగతిని సాధించింది.ఇది నిర్వివాదాంశం. బాహ్యస్వాతంత్ర్యం మిరుమిట్లు గొలుపుతున్నా వేర్పాటువాదాలు, పరమత ద్వేషాలు, పరస్పర కలహాలతో సతమతమవుతూనే ఉంది నేటి భారతం.స్త్రీలపై దాడులు హత్యలు, ఆత్మహత్యలు పెరిగిపోయాయి.స్వాతంత్ర్య సమరం చేసి బాహ్యశత్రువులైన ఆంగ్లేయుల్ని తరిమికొట్టాం కానీ, అరిషడ్వర్గాలను జయించలేదు. ఈ అంతరింగిక శత్రువుల్ని ఎదుర్కొని 'ఆత్మ స్వాతంత్ర్యం 'సాధించడంలో ఘోరంగా విఫలమైనందువల్లనే, దేశప్రజలను ధర్మమార్గంలో పాలించి, శాంతిసౌఖ్యాలను అందించవలసిన దేశరక్షకులు దేశభక్షకులుగా తయారవుతున్నారు.ఈ సకల అశుభ లక్షణాలు స్వతంత్రదేశంకు నిర్వచనాలా? మన ముఖం మనకు కనబడనట్లే మన ప్రవర్తనలో ముడతలూ మనకు కనిపించవు.ముఖానికి మెరుగులు దిద్దుకోవాలంటే అద్దం ఎలాగో మనలో మంచి మార్పు రావాలంటే ఆత్మవిమర్శ అలాగే.పూర్వాకాలంలో రాజులు, చక్రవర్తులు తమ పాలనను, ప్రవర్తనను సమీక్షించుకొనేందుకు మారువేషాల్లో వెళ్లి సామాన్య ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని తమ పాలనను విశ్లేషించుకుంటూ, తమలోపాలను సరిదిద్దుకొనేవారు.ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యధోరణి వల్ల ప్రజాస్వామ్యం అడుగంటుతోంది,వారిని మరుగుజ్జు వక్షాల్లా మార్చేస్తోంది. ఈ విధంగా నేటి పాలకుల ప్రవర్తనవల్ల ఒక విధమైన నిరాశావాదంతోదేశం నిండిపోయింది. "భ్రష్టులతోనిండిన ఈ దేశాన్ని తీర్చిదిద్దలేం" అనే నిరాశావాదం భారతీయులలో చోటుచేసుకుంది. నేను ఒంటరిగానైనా సరే దేశాన్ని కాపాడగలను, నా స్పర్శతో ఎడారులు నందనోద్యానవనాలవుతాయి, భీకరమైన పిడుగుధ్వని శ్రావ్యగానమౌతుందనీ, మహామృత్యువు మధురముక్తిగా మారుతుందన్న ఆశావాదంతో ప్రతిపౌరుడూ ముందుకు సాగాలి.నా దేశం అమరధామమని చాటాలి. ఇదే విధంగా పాలకులు త్యాగంలోనే శాశ్వతానందముందని,సర్వజనుల హితంలోనే నిజమైన సౌఖ్యముందని గుర్తెరగాలి.అప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం.

- వేమూరి శ్రీనివాస్



ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ



నవతెలంగాణ-చేర్యాల

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులో జాతీయ జెండాలను ఇంటింటికీ పంపిణీ చేసినట్లు కమిషనర్ జి.రాజేంద్ర కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు చెవిటి లింగం,మంగోలు చంటి, ఆడెపు నరేందర్, జుబేదా ఖాతూన్, తుమ్మలపల్లి లీల, పచ్చిమడ్ల సతీష్, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ జె. ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.









నవతెలంగాణ

ప్రమాణాలు ముఖ్యం



పత్రికల నడవడిలో ప్రమాణాలు ముఖ్యం. పత్రికల్లో వచ్చే వార్తలు, కథనాలను పాఠకులు చదివితే అవి నిజాలనే నమ్మకం వారికి కలగాలి. కొత్త విషయాలను తెలుసుకున్నామనే భావన ఏర్పడాలి. సమస్యల్ని పరిశీలించి రాయాలి. వాటికి పరిష్కారాలేమిటో కూడా సూచించగలగాలి. అప్పుడే పత్రికల పట్ల గౌరవప్రదమైన బావన కల్గుతుంది. అలాంటి సాంప్రదాయాల్ని పూర్వ నుంచి ప్రజాశక్తి ప్రస్తుతం నవతెలంగాణ పాటిస్తూ వస్తుంది. కమర్షియల్ వార్తలకు చోటివ్వకుండా ప్రజల కోసం అక్షరాలను పదునైన ఆయుధంగా ఉపయోగిస్తూ మరింత ముందుకు సాగాలని ఆశిస్తున నవతెలంగాణ పత్రిక తన ఏనిమిదోవ వార్షికోవత్సవం జరుపుకుంటున్న సందర్భంగా సిబ్బంది, విలేకర్లకు శుభాకాంక్షలు.

– డాక్టర్ ఎ.శరత్, జిల్లా కలెక్టర్

కార్మికవర్గ చైతన్య పత్రిక



కార్మిక, కర్షక వర్గ దృక్పథంతో చైతన్య పరుస్తూ ప్రత్యేక ఒరవడితో నవతెలంగాణ ముందుకు సాగుతోంది. ప్రజా పోరాటాలకు బాసటగా నిలుస్తోంది. ఇతర పత్రికల మాదిరి కాకుండా నిరంతరం సమాజ హితం కోసం పాటుపడుతోంది. సిద్దిపేట జిల్లాలో ప్రజా పోరాటాల్ని బలపరుస్తూ అనేక సమస్యలపై ప్రత్యేక వార్తలు ఇస్తుంది. ముఖ్యంగా నిర్వాసితులు, నిరుపేదలు చేసిన ఉద్యమాలకు ప్రాధాన్యత ఇచ్చింది. రైతాంగం, కార్మికవర్గం, వ్యవసాయ కూలీలు, మహిళలు, విద్యార్థులు, యువజనులు, సామాజిక తరగతులకు చెందిన సమస్యలపై స్టోరీలు, వార్తలు, విశ్లేషణలు చేస్తూ అందరి ఆదరణ పొందుతోంది. రాజకీయ ఆంశాల్లో స్పష్టమైన వర్గ దృక్పథాన్ని కల్గి ఉంది.

– ఆముదాల మల్లారెడ్డి, సీపీఐఎం జిల్లా కార్యదర్శి సిద్దిపేట

వాస్తవాలు..



కేంద్ర రాష్ట్ర ఆర్థిక విధానాల పై వాస్తవాలను బయట పెడుతున్న పత్రిక నవతెలంగాణ. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ మతోన్మాద చర్యల గూర్చి ప్రజలకు నిర్భయంగా తెలియజేస్తుంది. బడుగు బలహీనర్గాల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారం చూపుతుంది. ఏడేళుగా రాజీలేని అక్షర పోరాటం చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాల్ని ఎప్పటికప్పుడు ఎండగడుతూ వచ్చింది. ప్రజల మద్దతుతో నవతెలంగాణ నడుస్తోంది.

– ఏ. మల్లేశం,
సీపీఎం జిల్లా కార్యదర్శి, మెదక్

ప్రజల కోసం ముందుంటున్న...



ప్రజల కోసం పనిచేస్తోన్న నవతెలంగాణ పత్రికకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో 1942లో మద్రాసులో ఏర్పడిన ప్రజాశక్తి 1945 నుంచి విజయవాడ కేంద్రంగా ప్రచురించబడింది. వార పత్రిక నుంచి 1981లో దినపత్రికగా మారిన ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో పనిచేసింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత నవతెలగాణగా ఏర్పడి దినదినాభివృద్ధి చెందుతూ ప్రజల ఆధరణను పొందుతోంది. ఏడేళ్లుగా రాజీలేని అక్షర పోరాటం చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాల్ని ఎప్పటికప్పుడు ఎండగడుతూ వచ్చింది. ప్రభుత్వం నుంచి సహకారం లేకపోయినా ప్రజల మద్దతుతో నవతెలంగాణ నడుస్తోంది. సంగారెడ్డి జిల్లాలో కార్మికుల పక్షాన అనేక వార్తలు, కథనాలు రాస్తూ చైతన్యం నింపుతోంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికంగా అభివృద్ధి చెందాలి. పేజీల్లో నాణ్యత, కంటెంట్‌ను మరింత మెరుగుపర్చుకోవాలి.

– జి.సాయిలు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

నిజాలు నిర్భయంగా...



నవతెలంగాణ - మెదక్

నిజాలను నిర్భయంగా రాస్తూ పాటకులచే విశేష ఆదరణ పొందుతున్న పత్రిక నవతెలంగాణ. సమాజంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తుంది. నవతెలంగాణ పత్రికను క్రమం తప్పకుండా చదువుతున్నాము. అయితే సర్క్యులేషన్లో కొంత ఇబ్బందులు తలెత్తుతున్నా వార్తలను చాలా బాగా కవరేజ్ చేస్తున్నారు. నిరంతరం ప్రజలు, శ్రమజీవుల పక్షాల నిలబడుతూ... వారి సమస్యల పరిష్కారంలో నవ తెలంగాణ ముందుంటోంది. శ్రామికులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అధికారుల దృష్టికి తీసుకెళ్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు జరుగుతున్న అవకవతకలను అధికారుల వివరిస్తోంది. గత ఎనిమిది సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నో సమస్యల పరిష్కారానికి నవ తెలంగాణ తనవంతు కృషి చేస్తోంది. ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకర్లకు శుభాకాంక్షలు.

– బసవరాజ్ సీఐటియు జిల్లా కార్యదర్శి, మెదక్

ఆదర్శ సిద్దిపేటకు తోడ్పాటు



ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు సహకారంతో సిద్దిపేట మున్సిపాలిటీకి జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక అవార్డులు వచ్చాయి. మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు నవ తెలంగాణ పత్రికలో ప్రచురించడంతో జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డుల కోసం ఈ వార్తలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. సమస్యలను కూడా అధికారుల దృష్టికి తీసుకువస్తూ, వాటి పరిష్కారంలో మార్గాన్ని చూపుతున్నాయి. ప్రజల మాటలను అక్షర రూపంలో మా దృష్టికి తీసుకువస్తూ వారి మనోభావాలను తెలుపుతున్నారు. మా పాలన ఎలా ఉందో అర్థమవుతుంది. సమస్యలు ఉంటే సరిదిద్దడానికి నవ తెలంగాణ వార్తలు దోహదపడుతున్నాయి. 8వ వార్షికోత్సవ సందర్భంగా నవ తెలంగాణ విలేకరుల బృందానికి, సిబ్బందికి శుభాకాంక్షలు.

– మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు

ప్రజల పక్షాన నవతెలంగాణ



తెలంగాణలోని అన్ని పత్రికల్లో కేవలం రాజకీయ నాయకులు, ఇతర సెలబ్రిటీలకు సంబంధించిన న్యూస్ మాత్రమే ప్రధానంగా కనబడతాయి. ఉదయాన్నే లేవగానే పేదవాడి స్థితిగతులను, కార్మికుల స్థితిగతులను, మహిళల స్థితిగతులను ప్రధానమైన అంశంగా ప్రచురించే ఏకైక పత్రిక నవ తెలంగాణ. తెలంగాణ ప్రజల పక్షాన నిలబడ్డ నవతెలంగాణ పత్రికకు కృతజ్ఞతలు. రాష్ట్రానికి సంబంధించినవే కాకుండా దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలు, వారికి సంబంధించిన విశ్లేషణాత్మక అంశాలను ప్రచురించే ఏకైక పత్రిక నవతెలంగాణ. దేశ సంపదను సృష్టించే కార్మికుల పక్షాన, మధ్యతరగతి, పేద ప్రజల పక్షాన నిలబడ్డ ఏకైక పత్రిక నవ తెలంగాణ. నవ తెలంగాణ విలేకరుల బృందానికి, సిబ్బందికి అభినందనలు.

– యాదగిరి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు

ప్రజలను చైతన్యం పరుస్తూ...

నవ తెలంగాణ ములుగు

ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం మీడియా. ప్రజలను చైతన్య పరుస్తూ వాటి పరిరక్షణ కోసం మీడియా నిరంతరం కృషి చేయాలి. ప్రజా సమస్యలపై నిజాలను నిర్భయంగా రాస్తూ దూసుకుపోతున్న నవ తెలంగాణకు శుభాకాంక్షలు.

– బట్టు అంజిరెడ్డి,
పిఏసిఎస్ చైర్మెన్, డిసిసిబి డైరెక్టర్







నిజాలను నిర్భయంగా రాసే పత్రిక



నవ తెలంగాణ ములుగు

నిజాలు నిర్భయంగా రాసే పత్రిక నవ తెలంగాణ. ఎప్పటికిప్పుడు ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తోంది. సమాజంలో మార్పు కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజలకు అత్యంత రహస్య సమాచారాన్ని చేరవేస్తూ నిజమైన వార్తలను నిలువెత్తు రూపంగా నిలుస్తోంది.

– జుబేర్ పాషా, ఏజెడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు

ప్రజాభిమానం పొందుతున్న పత్రిక



నవ తెలంగాణ ములుగు

నవ తెలంగాణ దినపత్రిక సంచలన వార్తలు రాస్తూ ప్రజాభిమానాన్ని పొందుతోంది. నిష్పక్షపాతంగా వార్తలు రాస్తూ పత్రిక అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ప్రజా సమస్యలను వెలికి తీస్తూ... పరిష్కార మార్గం చూపుతున్న నవ తెలంగాణ పత్రిక యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి ఎనిమిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.

– లావణ్య అంజన్‌గౌడ్, ఎంపీపీ



అన్ని వర్గాల అభ్యున్నతి కృషి

నవాతెలంగాణ ములుగు



నిజాలను నిర్భయంగా రాసే ఏకైక పత్రిక నవ తెలంగాణ. నవ తెలంగాణ దినపత్రిక ఆవిర్భవించిన రోజు నుండి పత్రికా విలువలను పాటిస్తోంది. బడుగు, బలహీన, కార్మిక, కర్షక వర్గాల సమస్యలను ఎత్తి చూపిసుా వారి అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తోంది. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా నిజాలను నిష్పక్షపాతంగా రాస్తోంది. ప్రజా సమస్యలను గొంతెత్తి వినిపిస్తోంది. సమకాలీన పరిస్థితులకు అద్దం పడుతూ ముందుకు సాగుతోంది.

– నాగరాణి శ్రీనివాస్ గౌడ్, మామిడియాల సర్పంచ్





కవులకు ప్రోత్సాహం



నవతెలంగాణ దినపత్రిక ప్రజల సమస్యలను కళ్లకు కట్టినట్లుగా చూపిస్తూ సమస్యల పరిష్కారానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. సమాజానికి చైతన్య వంతులైన కవులకు నవతెలంగాణ దినపత్రిక అందించే ప్రోత్సాహం మరువలేనిది. సాహిత్యానికి ప్రత్యేక శీర్షిక అందించి కవుల ప్రతిభను గుర్తిస్తూనే, సమాజానికి సాహిత్యం అవగతం అయ్యేలా దోహదం చేస్తుంది. ఇలా నవతెలంగాణ దినపత్రిక ద్వారా ప్రజలు మరింతగా చైతన్యవంతులు కావాలని ఆశిస్తున్నాను. నవ తెలంగాణ విలేకరుల బృందానికి, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

– ఉండ్రాళ్ళ రాజేశం, బాలసాహితీవేత్త, సిద్దిపేట





పండగ అంటే జరుపుకునేది, ప్రదర్శించేది కాదు

"హర్ గర్ తిరంగా" పేరున దేశంలో జరుగుతున్న హడావిడి అంతా ఇంతా కాదు. హర్ గర్ తిరంగా అంటే ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలి అని అర్థం. జాతీయ జెండాను ఎగురవేయాలి అన్నంతవరకు సరే కానీ ఆ జెండాను ఎగరవేయడానికి వున్న నియమ నిబంధనలు, వాటిని ఎలా పాటించాలి అన్న అంశాలను ప్రజలకు గైడ్ చేయకుండా, ప్రతి ఇంటి పైన జెండా ఎగురవేయండి అని చెప్పడంలో జెండాకు గౌరవం ఇప్పించడం కన్నా చెప్పిన వారి మాటలకు గుర్తింపు ఇప్పించుకోవడమే ప్రధానంగా కనిపిస్తున్నది. ఒక్కసారిగా అడిగితే ఎన్నుకోబడిన చాలామంది ప్రజా ప్రతినిధులలో కూడా జెండా రంగుల్లో వరుసక్రమంగాని, అవరోహణ ఆరోహణ క్రమంలో రంగులను గాని చెప్పడం అసాధ్యమే! అలాంటప్పుడు పల్లెల్లో నివసించే వాళ్ళు, ఎప్పుడో స్కూల్ చదువులు మానేసి పట్టణాల్లో అసంఘటిత రంగంలో పనిచేసే వాళ్ళందరూ ఈ జెండాను ఎగరేసే క్రమంలో తప్పులు చేసే అవకాశం ఉన్నదా లేదా? జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేస్తే నేరం. జెండా కర్రకు పైభాగం వరకు చేర్చకుండా ఎగరేస్తే అది సంతాపానికి సూచకం(అవనతం). ఇలాంటి అనుకోని పొరపాట్లు జరిగితే వాటిని సోషల్ మీడియాలో ఫోటోలు తీసి ప్రచారంలో పెడితే తెలిసో తెలియక చేసిన అలాంటి తప్పుల పైన ఎంతోమందిని శిక్షించాల్సి రావచ్చు. ఇలాంటి పని చేసే అవకాశం సరాసరి ప్రభుత్వమే ఇచ్చింది అని అంతర్జాతీయ సమాజము నిందించే అవకాశం ఉన్నది.



పాఠశాలల్లో ప్రతిరోజు జాతీయ గీతాన్ని ఆలపించడం, కనీసం రెండుసార్లు జాతీయ పతాకాన్ని ఎగురవేయడం ఒక ఆనవాయితీ మాత్రమే కాదు తప్పనిసరి. అది సరైనదే. ఎందుకంటే బాల్యంలో ప్రతి ఒక్కరూ ఆ రకమైన దేశభక్తిని అలవర్చుకోవడం అవసరం. పెద్దయ్యాక కూడా జనగణమన పాడడానికి ఎవరూ సంకోచించరు, పాడుతున్నంత సేపు అందరూ పరవశించిపోతారు. విద్యాభ్యాసం అయిన తర్వాత ఏదో ఒక ఉపాధిలో స్థిరపడ్డాక క్రమం తప్పకుండా జాతీయ గీతాన్ని ఆలపించడం గానీ, జెండా వందనం చేయడం గానీ జరగదు. అలాంటి వాళ్ళని ఉన్నఫళంగా జండా ఎగరవేయండి ఇంటి పైన అంటే అది ఇబ్బందికరమైన పరిస్థితే! ఇంకో సమస్య ఏమంటే ఏదో ఒక కారణం వలన అనగా ఇంట్లోని అశుభం వల్లనో లేదా తెలియకపోవడం వల్లనో లేదా సరిగ్గా ఎగరేస్తామో లేదోననే భయం వల్లనో తమ ఇంటిపై జెండా ఎగరవేయకుంటే దానిని కూడా సమస్యాత్మకంగా మలిచే అల్లరి మొక్కలు లేవనగలమా? నివాస కాలనీల్లో ఘర్షణకు ఇది తావీయదా? ఈ అతి జాతీయ భావనల వల్ల జెండా ఎగరేయడమే కాదు ఎంత పెద్ద జెండా ఎగరేస్తే అంతా ఎక్కువ దేశభక్తి ఉన్నట్లుగా అనేకమంది అత్యుత్సాహపడుతుంటారు. అనేక చోట్ల పెద్ద పెద్ద జాతీయ జెండాలను తయారుచేసి ప్రదర్శిస్తారు ఆ తర్వాత రోజు ఆ జెండా వస్త్రము ఏమైందో ఎవరికీ తెలియదు. కొందరు ఉత్సాహవంతులు జాతీయ జెండాలను జేబుకు పెట్టుకునేలా సప్లై చేస్తారు. జెండా వందనం అయిన తర్వాత రోడ్డుపైన అట్లాంటి జెండాలన్నీ పడి వాటిపైన వాహనాలు మనుషులు తిరుగుతుంటారు. ఇది జాతీయ జెండాకు గౌరవంగా మనం భావించవచ్చా? గతంలో కొందరు అత్యుత్సాహకులు జాతీయ జెండా రంగుల్లో కేకు కట్ చేసినందుకు జాతీయ జెండా రంగున్న చీరను ధరించినందుకు చట్టరీత్యా ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటనలు మనం చూశాం. ఇప్పుడు కూడా జాతీయ జెండా రంగుల్లో టీషర్టు మరియు ఇతర వస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నారు. ఇది అంత ప్రోత్సహించదగినది కాదు. ఎందుకంటే జాతీయ జెండా రంగుల వరుస క్రమము ఎట్టి పరిస్థితుల్లోనూ మారకూడదు. దాని కొలతల్లోనూ మార్పు రాకూడదు. మనిషి సైజును బట్టి వస్త్రాలు ధరిస్తే అది జాతీయ జెండాకు అగౌరవం కూడా. సినిమా థియేటర్లలో జాతీయగీతం ఆలపించాలని చట్టం చేశారు. కొన్నాళ్ల తర్వాత దానిని ఉపసంహరించుకున్నారు. ఇప్పుడు కొన్ని హాళ్ళల్లో జాతీయ గీతాలాపన జరుగుతున్నది కొన్ని చోట్ల జరగడం లేదు.

థియేటర్లలో జాతీయ గీతాలాపన సందర్భంగా అందరూ లేచి నిలబడాలి కానీ కొందరు పాటిస్తున్నారు కొందరు పాటించడం లేదు. ఈ క్రమంలో అనేక చోట్ల వాగ్వాదాలు చట్టపరమైన చిక్కులు ఏర్పడ్డాయి. ఇలాంటి పోకడలన్నీ దేశభక్తిని జాతీయ భావాన్ని అందరిలో పెంపొందిస్తాయని అనుకోవడం అంత సరైంది కాదు.

ఈరోజుల్లో పండగలన్నీ ఇంట్లో నుండి వీధుల్లోకి వచ్చాయి. అనగా ఇంటిలో కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవాల్సిన వాటిని, వీధిలో ప్రదర్శిస్తూ తమ ఆర్థిక, భావోద్వేగ బలానికి ప్రతీకగా మారుతున్నాయి. ఓ నాలుగు దశాబ్దాల క్రితం వరకు వినాయకుని పండుగ ఇంటికే పరిమితమై ఉండేది. కాలక్రమేనా ఊరికొక వినాయకుడు వెలిశాడు, ఆ తర్వాత వీధికొక్కటి, ఆ తర్వాత మూలకు ఒకటి. గౌరవంగా ఊరేగింపు చేసి నీటిలో నిమజ్జనం చేయాల్సిన వినాయక విగ్రహాన్ని విపరీతమైన శబ్ద వాయిద్యాలతో ఊరేగించి పోటాపోటీ నిమజ్జనమే నిజమైన భక్తిగా మార్చారు. వినాయక నిమజ్జనం తో పాటు ఓ దశాబ్ద కాలం కింద మొదలైన దుర్గాదేవి విగ్రహ ప్రతిష్టలు, అర్ధ దశాబ్ద కాలం కింద మొదలైన హనుమజ్జయంతి ఊరేగింపులు ఇవే కోవలోకి చేరుతున్నాయి. వీటన్నిటిలో భక్తి ఉందా లేక బల ప్రదర్శన ఉందా, భావోద్వేగం ఉందా ఎవరికి వారే ఆత్మ విమర్శ చేసుకోవాలి. పెళ్లయిన కొత్త జంటను మేర్నె లేదా భారాత్ వంటి పేర్లతో ఊరేగించి బొడ్రాయి దగ్గర పూజలు చేయించి ఊరంతా పరిచయం చేస్తూ సంబరం చేసుకునేవారు. అలాంటి మనుషుల మధ్య సంబంధాల పెంపుదల కోసం జరిగే ఊరేగింపులను కన్నా ఉత్సవ విగ్రహాలనుకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామా! ఆలోచించుకోవాలి.

నిజానికి భారత స్వేచ్ఛా స్వాతంత్ర్యలను బలిగొన్న ఆనాటి ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకంగా, ఆనాటి సంస్థానాధీశుల దాష్టీకాలకు వ్యతిరేకంగా స్వాతంత్ర దినోత్సవము అధికారికంగా నిర్వహించాలి. ఆనాటి ఆంగ్లేయుల పాలనలోని లోపాలను ఎత్తిచూపకుండా, ఆనాటి సంస్థానాధీశుల బలవంతాలను వ్యతిరేకించకుండా కేవలం అతి జాతీయతా భావంతో జండా ప్రదర్శన చేయడం సందర్భోచితం కాదు. భారత స్వాతంత్ర్య గ్రామంలో కుల మత ప్రాంతాలకు అతీతంగా ప్రాణాలర్పించిన అశేష అమరవీరులకు నివాళులర్పిస్తూ ప్రభుత్వం అధికారిక లాంఛనసలతో జరపడం అవసరం. దీనిని మించి.. నెరవేరని స్వాతంత్ర్య లక్ష్యాలను మరొక్కసారి నెమరు వేసుకుని, వాటి సాధనకు పునరంకితమవుతామన్న ప్రతిజ్ఞ తీసుకోవడం నిజమైన స్వాతంత్ర దినోత్సవ సంబరం.

అన్ని వర్గాల్లో పెరిగిన ప్రశ్నించేతత్వం



నవతెలంగాణ- గజ్వేల్

అన్ని వర్గాల్ల ప్రజల్లో ప్రశ్నించే తత్వం పెరిగింది. ఒకప్పుడు ప్రభుత్వ పథకాలు ఒకరికి దొరికే అందేటివి. ఇప్పుడు ప్రజల్లో వస్తున్న చైతన్యంతో ప్రతి ఇంటికి ఏదో ఒక ప్రభుత్వ పథకం అందుతుందని చెప్పాలి. ఆర్థికంగా సామాజికంగా వ్యక్తులకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలు పరిమితమయ్యేది. ప్రస్తుత పరిస్థితులు ప్రజల్లో వచ్చిన చైతన్యం ప్రశ్నించే త్వరితం అన్ని వర్గాల ప్రజలకు చోటు దక్కుతుందని చెప్పాలి. స్వాతంత్ర్యం ఏర్పడి ఏడ్దశాబ్దాలు దాటిన సందర్భంగా ప్రజల్లో చైతన్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. కొన్ని సమస్యలు ఏళ్లబడి పరిష్కారం అయ్యే టివి కావు ఇప్పుడు కొద్ది నెలల్లోనే వాటిని పరిష్కరించేందుకు చేతులు చేతులు కలుపుతూ తన చైతన్యాన్ని ప్రదర్శిస్తున్నారు. దీంతో ప్రభుత్వాలు దిగిరాక తప్పడం లేదు. గజ్వేల్ నియోజకవర్గంలో అనేక సమస్యలను ప్రజలు పరిష్కరించుకున్నారు. ఒకప్పుడు కు గ్రామంగా ఉన్న గజ్వేల్ ఇప్పుడు దేశ, రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందింది అంటే ప్రజల నుండి వచ్చిన చైతన్యమని చెప్పాలి. తాగేందుకు నీళ్ల లేక మైళ్ల దూరం మహిళలు నడవడంతో అనేకసార్లు ప్రసార మాద్యాలు వాటిని ప్రచురించి మహిళల్లో చైతన్యం నింపడంతో ప్రభుత్వాలు దిగివచ్చి ఇప్పుడు ఇంటింటికి తాగుని తెచ్చే స్థాయికి వచ్చారు. బిందెడు తాగునీరు కోసం ఇంటిలోపాది తల్లడిల్లిన రోజు లేకపోలేదు. ఇప్పుడు ఇంటింటా గంటల తరబడి రోజుకు తాగునీరు సరఫరా జరుగుతుందంటే ప్రజల్లో వస్తున్న మార్పు అని స్పష్టమవుతుంది. అంతేకాకుండా వ్యవసాయ రంగంపై ఆధారపడ్డ రైతులు ప్రజలు వారికి కావలసిన విద్యుత్ ,సాగునీరు వనరులను సాధించుకోవడం సైతం పిడికిలి బిగించడం జరిగింది. దీంతో ప్రభుత్వాలు స్పందించి రైతుల చైతన్యాన్ని చూసి ప్రస్తుతం నిరంతరంగా విద్యుత్తు, ఎంతో కొంత సాగునీరు అందుతుందంటే గ్రామీణ ప్రాంతంలో ప్రజలు వస్తున్న ప్రశ్నించే తత్వమే అని అంటున్నారు. గజ్వేల్ ప్రాంతంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులు ఏర్పడి ఇక్కడున్న రైతులకు ఎంతో కొంత సాగునీరు అందుతుందంటే ఇక్కడి రైతుల్లో వచ్చిన చైతన్యం ప్రశ్నించే గుణం అని చెప్పుకోవచ్చు. ఇవన్నీ స్వాతంత్ర ఫలితాలని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాలకు సరైన రవాణా సౌకర్యం, రోడ్డు సౌకర్యం గతంలో లేకపోయేది. ఇవి కూడా కొన్ని సామాజిక వర్గాలు నివసిస్తున్న ప్రాంతాలకే పరిమితం కావడంతో ప్రజల నుండి వచ్చిన గొంతు ప్రభావంతో ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లో కు గ్రామాలకు కూడా రోడ్డు బస్సు కొంతవరకు అయింది అంటే ఇది ప్రజలు సాధించుకున్న ఘనత అని చెప్పుకోవచ్చు. కాలినడకతో నడిచి కు గ్రామాలకు వెళ్లేవారు. ఇప్పుడు రోడ్ల బస్సులు కావడంతో గంటలోపే వారి గమ్యం లోకి చేరుతున్నారు. గంటకు బస్సు, అరగంటకు అటు ఆ గ్రామాలకు ఇప్పుడు ఉండడంతో రవాణా సౌకర్యం అందుబాటులోనికి రావడంతో అన్ని గ్రామాలు ఆర్థికంగా సామాజికంగా బలోపేతం అవుతున్నాయి. ప్రజల్లో వచ్చిన చైతన్యం ఖద్దర్ చొక్కాలకు కొంత భయం పట్టుకుందని చెప్పాలి. ఏడు పదులు దాటిన స్వాతంత్రంలో ప్రజలకు ప్రశ్నించే గొంతు వచ్చిందంటే ఇది ప్రజా చైతన్యమే అంటారు.

గమ్యం చేరేందుకు..

(14, ఆగస్టు 1947 అర్ధరాత్రి అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఉపన్యాసం)

చాలా సంవత్సరాల క్రితం గమ్యం చేరడానకి ఒక ప్రయత్నం జరిగింది. ఇప్పుడు ఆ ప్రతిజ్ఞను గణనీయంగా పూర్తిచేసే సమయం వచ్చింది. అర్ధరాత్రి సమయంలో, ప్రపంచం నిద్రపోతున్నప్పుడు, భారతదేశం కొత్త జీవితంలోకి, స్వేచ్ఛలోకి మేల్కొంటోంది. ఈ రోజు మనం కష్టాల కాలాన్ని ముగించాం, దీంతో భారతదేశం మళ్లీ తనను తాను కనుగొంటుంది. ఈ రోజు మన దేశం జరుపుకునే విజయం ఒక అడుగు మాత్రమే, ఎదురు చూసే గొప్ప విజయాల గమ్యంలో ఇది మనకు ఒక అవకాశం. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, భవిష్యత్తు సవాళ్ళను స్వీకరించడానికి మనం తగినంత ధైర్యంగా, అవగాహనతో ఉన్నామా? స్వేచ్ఛ, అధికారంతో బాధ్యత కూడా వస్తుంది. భారతదేశ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సార్వభౌమాధికార సంస్థ అయిన ఈ అసెంబ్లీపై ఆ బాధ్యత ఉంది. స్వాతంత్ర్యం రాకముందే ప్రసవ వేదనలన్నిం టినీ భరించాం, ఆ దుఃఖాన్ని తలచుకుంటే గుండె బరువెక్కుతుంది. ఆ కష్టాల్లో కొన్ని ఇప్పుడు కూడా కొనసాగుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ గతం ముగిసింది. భవిష్యత్తు మనముందు సిద్ధంగా ఉంది. ఆ భవిష్యత్తు సౌలభ్యం లేదా విశ్రాంతికి సంబంధించినది కాదు, ఎడతెగని కృషితో కూడినది. అలా చేయగలిగినప్పుడు మాత్రమే మనం తరచుగా తీసుకున్న ప్రతిజ్ఞలను, తీసుకోబోయే ప్రతిజ్ఞలను నెరవేర్చగలం. భారత దేశానికి సేవ అంటే, కష్టాలు అనుభవిస్తున్న లక్షలాది మంది ప్రజల సేవ. దీని అర్థం పేదరికం, అజ్ఞానాన్ని రూపుమాపటం. వ్యాధులను, అసమానతలను అంతం చేయడం. మన తరంలోని గొప్ప వ్యక్తుల ఆశయం భారత ప్రజల కన్నీటిని తుడవడం. ఆ లక్ష్యం మనకు పెద్దదే కావచ్చు, కానీ కన్నీళ్లు, బాధలు ఉన్నంత కాలం మన పని ఆగదు. మన కలలకు వాస్తవికతను అందించడానికి మనం శ్రమించాలి. ఆ కలలు భారతదేశం కోసం మాత్రమే కాదు, ప్రపంచం కోసం కూడా. ఎందుకంటే అన్ని దేశాలు, ప్రజలు ఈ రోజు చాలా దగ్గరగా ముడిపడి ఉన్నారు. వారిలో ఎవరూ విడిగా జీవించలేరు. శాంతి, స్వేచ్ఛ, శ్రేయస్సు ఇవన్నీ విభజించలేనివి. ప్రపంచం శకలాలుగా విభజించబడితే అది ముప్పే అని భావించాలి. భారతదేశ ప్రజల ప్రతినిధులుగా ఉన్న మాతో, ఈ గొప్ప ప్రయత్నంలో విశ్వాసంతో చేతులు కలపాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఎట్టకేలకు నిర్ణీత రోజు రానే వచ్చింది. సుదీర్ఘ నిద్ర, పోరాటం తర్వాత, భారతదేశం మేల్కొని, కీలకమైనదిగా, స్వేచ్ఛగా, స్వతంత్రంగా మళ్లీ నిలబడిన రోజు. గతం తాలూకు జ్ఞాపకాలు ఇప్పటికీ ఏదో ఒక కొలమానంలో మనకు అంటిపెట్టుకుని ఉంటాయి. అయితే మన ప్రతిజ్ఞలను నెరవేర్చడానికి ముందు మనం చాలా చేయాల్సి ఉంటుంది. ఈ క్షణం భారతదేశంలోని మనకు, మొత్తం ఆసియాకు, ప్రపంచానికి మధుర క్షణం. ఒక కొత్త నక్షత్రం ఉదయించింది. తూర్పున స్వేచ్ఛ, ఒక కొత్త ఆశ ఉనికిలోకి వచ్చింది. దీర్ఘకాలంగా కోరుకుంటున్న స్వేచ్ఛ సాకారమవుతున్న క్షణం. ఈ నక్షత్రం ఎప్పటికీ అస్తమించరాదు, ఆ ఆశలు ఎప్పుడూ వమ్ము కాకూడదు! మేఘాలు మమ్మల్ని చుట్టుముట్టినప్పటికీ, మనలో చాలా మంది ప్రజలు దుఃఖంతో, కష్టమైన సమస్యలు చుట్టుముట్టి బాధలు పడుతున్నప్పటికీ, ఈ స్వాతంత్ర్యానికి మేము సంతోషిస్తున్నాం. కానీ స్వేచ్ఛ బాధ్యతలనూ భారాలనూ తెస్తుంది కాబట్టి... మనం వాటిని స్వతంత్రతా భావమున్న, క్రమశిక్షణ గల వ్యక్తుల స్ఫూర్తితో నిర్వర్తించాలి. ఈ రోజున మన మొదటి ఆలోచనలు ఈ స్వేచ్ఛ యొక్క రూపశిల్పి, మన జాతిపిత వైపు వెళ్తాయి. భారతదేశ గత స్ఫూర్తిని మూర్తీభవిస్తూ, స్వాతంత్ర్య జ్యోతిని పట్టుకుని, మన చుట్టూ ఉన్న చీకటిని వారు పారద్రోలి, వెలుగుని ప్రసరించారు. మనమే కాదు భవిష్యత్ తరాలు కూడా వారి సందేశాన్ని గుర్తుంచుకుంటాయి. ఈ దేశపు గొప్ప పుత్రుని అద్భుతమైన విశ్వాసం, బలం, ధైర్యం, వినయాన్ని తమ హృదయాలలో ముద్ర వేసుకుంటాయి. ఈ స్వాతంత్ర్య సంబరాలలో ప్రస్తుతం సంతోషంగా పాలుపంచుకోలేని, రాజకీయ హద్దుల వల్ల మనతో దూరంగా ఉన్న మన సోదర సోదరీమణుల గురించి కూడా మనం ఆలోచించాలి. వారు మనవారు, మంచి, చెడులలో మనతోనే ఉండిపోతారు. వారి మంచి చెడులలో మనం ఎప్పటికీ భాగస్వాములమే. భవిష్యత్తు మనల్ని పిలుస్తోంది. మనం ఎక్కడికి వెళ్తాం? మన ప్రయత్నం ఏమిటి? భారతదేశంలోని సామాన్యులకు, రైతులకు, కార్మికులకు స్వేచ్ఛ, అవకాశాలను కల్పించడం, పేదరికం, అజ్ఞానం, వ్యాధులను అంతం చేయడం, సంపన్న, ప్రజాస్వామ్య, ప్రగతిశీల దేశాన్ని నిర్మించడం, ప్రతి పురుషుడు, స్త్రీకి న్యాయం అందించడం. చక్కని జీవితాన్ని కల్పించే సామాజిక, ఆర్థిక, రాజకీయ సంస్థలను సృష్టించడం. మనం మున్ముందు చాలా కష్టపడాల్సి ఉంది. మన ప్రతిజ్ఞ నెరవేరేవరకు, దేశ ప్రజలందరికీ మనం కోరుకున్నట్లు జరిగే వరకు మనలో ఎవరికీ విశ్రాంతి లేదు.

మనం ఈ గొప్ప దేశపు పౌరులం. దేశ పురోగతి కోసం ధైర్యంతో, ఆ ఉన్నత ప్రమాణాలకి అనుగుణంగా జీవించాలి. మనమందరం ఏ మతానికి చెందిన వారమైనప్పటికీ, సమాన హక్కులు, అధికారాలు, బాధ్యతలు కలిగిన భారతదేశపు పౌరులం. మనం మతతత్వాన్ని లేదా సంకుచిత మనస్తత్వాన్ని ప్రోత్సహించరాదు. ఎందుకంటే సంకుచిత స్వభావం, ఆలోచనలు కలిగిన వ్యక్తులు ఉన్న ఏ దేశమూ గొప్పది కాదు. ప్రపంచంలోని వివిధ దేశాలకు, ఆయా దేశాల ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాం. ప్రపంచంలో శాంతి, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం కొనసాగడంలో వారితో సహకరిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. మనకు ఎంతో ఇష్టమైన, ప్రాచీనమైన, శాశ్వతమైన, నిత్యనూతనమైన మన మాతృభూమికి గౌరవప్రదమైన వందనాలర్పిస్తున్నాం. దేశ సేవకు పునరంకితం అవుతామని తెలియచేస్తున్నాం.

త్యాగ బ(ఫ)లం



ఆకాశాన రెపరెపలాడే జాతీయ జెండా
అందరం ఒక్కటై 'కాపాడాలి' మనసు నిండా
కీర్తించాలి మనమూ ఆ"నాటి" త్యాగాలు
కీర్తిశేషులు అయిన వాళ్ళ జీవన రాగాలు
చ"1 గుండె ఎదురుగాగుండె నిలిపిన ఆనాటి స్ఫూర్తి
గుండెల్లోన నింపుకుని కాపాడాలి కీర్తి
మరవకుండా మననం చేస్తూ తలవాలి నిత్యం
మనకూ స్వేచ్ఛను ఇచ్చారన్నది నగ్న సత్యం
కీర్తించాలి మనమూ స్ఫూర్తి నింపాలి
బతికినంత కాలం వారిని బ్రతికించాలి
చ"2 ఈ దేశంలోని పుట్టడమే మనకొచ్చిన వరమూ
నేనూ,నువ్వూ ఒక్కటై కలపాలి స్వరమూ
స్వాతంత్ర్యా దినమూ సంబరమవ్వాలి
సహకరమ్మూ మనలో అంబరమంటాలి
మనిషే-మనిషి తోడుగ ఉండే కాలం రావాలి
మనలో మనకూ ఐక్యతతో దేశం నిలవాలి

- మంగళగిరి రామచంద్ర మూర్తి
కవి, గాయకుడు, బాలసాహిత్యవేత్త, ప్రభుత్వ ఉపాధ్యాయుడు
చేర్యాల-9866202991

వర్గపోరాట ఆయుధం



వర్గ దృక్పథంతో కార్మిక, కర్షకుల పక్షాన పోరాట ఆయుధంగా పనిచేస్తున్న నవతెంగాణ ప్రశ్నించే గొంతుకల ప్రత్యామ్నాయ వేదికగా సైధాంతిక, వర్గ పోరాట ఆయుధంగా పని చేస్తోంది. నిబద్ధతతో ప్రమాణాలు పాటిస్తు సాగిస్తున్న పయణం అభినందనీయం. పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ అందిస్తున్న వార్తలు, కథనాలు, ఆర్టిక్స్ సైధాంతిక భావజాల వ్యాప్తికి దోహదపడుతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, చట్టాల ఉల్లంఘునలు, యాజమాన్య దోపిడికి సంబంధించిన పోరాటాలను ముందుకు తీసుకుపోయే విధంగా వర్గ దృక్పథంతో పత్రిక నడుస్తోంది. ట్రేడ్ యూనియన్ నిర్వహించి పోరాటాలను బలపరుస్తూ కథనాలు ప్రచురించింది.

- చుక్క రాములు, సీఐఎం(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

ప్రజల గొంతుక నవతెలంగాణ



ప్రజల గొంతుకగా నవతెలంగాణ దిన పత్రిక పనిచేస్తోంది. పూర్వ ప్రజాశక్తి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక ఆంశాలను సమగ్ర దృక్పథంతో ప్రజల కోణంలో పాఠకులకు కథనాలు, వార్తలు, సమాచారాన్ని అందిస్తోంది నవతెలంగాణ. ప్రజా సమస్యలపై పరిశీలనాత్మక కథనాలు అందిస్తోంది. శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజల్లో పెంపొందించేందుకు కృషి చేస్తోంది. సంగారెడ్డి జిల్లాలో కార్మికుల సమస్యలపై కేంద్రీకరించి పనిచేస్తుంది. జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగే పోరాటాలకు ప్రాధాన్యతనిస్తుంది. ఆర్థిక వనరుల్లేకపోయినా ప్రజల సహకంతో పత్రికను నడపడం గొప్ప విషయం. పత్రిక యాజమాన్యం, సిబ్బంది, విలేకర్లకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- గొల్లపల్లి జయరాజ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి





నవతెలంగాణది ప్రత్యేక ఒరవడి



పత్రికా రంగంలో నవతెలంగాణది ప్రత్యేక ఒరవడి. అన్ని పత్రికల మాదిరి కాకుండా ప్రత్యామ్నాయ ఆలోచనా విధానాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లే కర్తవ్యాన్ని నిర్దేశించుకుని పని చేస్తుంది. ముఖ్యంగా కార్మిక, రైతు, కూలీలకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తుంది. మహిళలు, యువజనులు, ఉద్యోగులు, విద్యార్థులు, సామాజిక తరగతుల పక్షాన గొంతుకై వినిపిస్తుంది. కార్మిక వర్గ పోరాటాలకు బాసటగా నిలుస్తోంది. కార్మిక వర్గంపై జరుగుతున్న దాడుల్ని ఎలుగెత్తి చాటుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల్లోని డొల్లతనాన్ని ఎత్తిచూపుతోంది. కార్మికుల్లో చైతన్యం తెచ్చేందుకు ప్రత్యామ్నాయ విధానాల్ని తెలియజేయడంలో నవతెలంగాణ కృషి అభినందనీయం. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా కార్మికులెదుర్కొంటున్న సమస్యల్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని కథనాలుగా ప్రచురిస్తుంది. కార్మికుల పక్షాన పనిచేస్తున్న నవతెలంగాణకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- జె. మల్లికార్జున్,
సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు





కార్మిక, కర్షక పక్షపాతి నవతెలంగాణ



కార్మికులు, కర్షకుల పక్షపాతిగా నవతెలంగాణ పనిచేస్తోంది. ప్రధాన పత్రికలకు తీసిపోని పద్దతుల్లో నవతెలంగాణ అన్ని అంగులతో పాఠకుల మన్ననలు పొందుతుంది. సామాజిక చైతన్యం, సమాజ హితం కోసం పనిచేస్తూ కార్మికవర్గ పక్షపాతిగా నవతెలంగాణ ముందుకు సాగుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో కార్మిక వర్గం సమస్యలతో పాటు ప్రజల పక్షాన అనేక ఆంశాల్ని వెలికితీసి వార్తలిచ్చి పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తోంది. అందరికీ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- బి.మల్లేశం, సీఐటీయు జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి





50 శాతం సబ్సిడీకే రైతులకు ట్రాక్టర్లు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోసం 50 శాతం సబ్సిడీతో ప్రధానమంత్రి ట్రాక్టర్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. చిన్న సన్నకారు రైతుల అభివృద్ధి కోసం ఈ స్కీమును ప్రవేశపెట్టింది. ప్రస్తుతం రెండు ఎకరాలు ఉన్న రైతు వ్యవసాయం చేయాలంటే కూలీలతో ఎక్కువ సమయం డబ్బులు వృధా అవుతున్నాయి ప్రస్తుతం ఒక వ్యక్తి కూలి రోజుకి రూ.1000-1200 అవుతుంది. అదే 10 ఎకరాలు ఉన్న వ్యక్తికి లక్షల్లో పెట్టుబడి అవుతుందనే ఉద్దేశంతో ఈ స్కీం ని ప్రవేశపెట్టింది దీంతో రైతులకు ఎంతో మేలు జరగనుంది.రైతులకు తక్కువ ధరకు వ్యవసాయ పనిముట్లను అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ట్రాక్టర్ యోజన పథకాన్ని అమలు తీసుకువచ్చింది. ఈ పథకంలో భాగంగా, రైతులు ట్రాక్టర్‌ను 50 శాతం తక్కువ ధరకు (సబ్సిడీ) కొనుగోలు చేయవచ్చు. ట్రాక్టర్‌ను సగం ధర చెల్లించి కొనుగోలు చేసేందుకు కేంద్రం అవకాశం కల్పిస్తోంది. ఈ పథకానికి ఆయా రాష్ట్రాలు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తాయి. భారతదేశంలోని ప్రతి చిన్న, సన్నకారు రైతు ప్రధాన మంత్రి ట్రాక్టర్ యోజన పథకానికి అర్హులు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునే రైతు వయస్సు 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య ఉండాలి. సొంత పొలం లేకపోయినా పర్వాలేదు.. కౌలు రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుంది. కౌలు రైతులు.. యజమాని నుంచి ఎన్ ఓసీ తీసుకోవాలి. పీఎం ట్రాక్టర్ పథకానికి దరఖాస్తు చేసుకునే రైతు కుటుంబ వార్షికాదాయం రూ.1.50 లక్షలకు మించకుండాఉండాలి. దరఖాస్తు చేసుకున్న రైతు అర్హులైతే సగం రేటుకు ట్రాక్టర్ కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. ట్రాక్టర్ ధరలో సగం కేంద్ర ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తోంది. మిగిలిన సగం మొత్తాన్ని బ్యాంకులు రైతులకు రుణంగా ఇస్తాయి. ట్రాక్టర్ కొనుగోలు చేసేందుకు రైతుకు రుణం ఇచ్చే బ్యాంకుకు కేంద్రం ఈ సబ్సిడీని బదిలీ చేస్తుంది. ట్రాక్టర్ ధర రూ. 8 లక్షలు అనుకుందాం. అందులో కేంద్రం రూ. 4 లక్షలు భరిస్తుంది. మరో రూ. 4 లక్షలు బ్యాంకు రైతుకు రుణంగా ఇస్తుంది. రైతు ట్రాక్టర్ కొన్న తర్వాత.. రూ.లక్ష అప్పు తీసుకున్నాడు. 4 లక్షలు వాయిదా పద్ధతిలో తిరిగి చెల్లించడానికి సరిపోతుంది. గత 7 ఏళ్లలో ట్రాక్టర్ కొనుగోలు చేయని వారు ఈ పథకం కింద మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పథకం కింద ఒక రైతు ఒక ట్రాక్టర్ మాత్రమే కొనుగోలు చేయవచ్చు. రైతు తనకు నచ్చిన ట్రాక్టర్‌ను తనకు నచ్చిన ధరకు, తనకు నచ్చిన కంపెనీకి కొనుగోలు చేసే అవకాశం ఉంది.

- పీఎం ట్రాక్టర్ స్కీమ్ కావాల్సిన డ్యాకుమెంట్స్.
- రైతుఆధార్ కార్డు చెల్లుబాటు అయ్యేలా ఉండాలి
- పాన్ కార్డ్/ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ ఏ ఒక్కటైన ఉండాలి.
- పొలానికి సంబంధించిన అడంగల్ పత్రాలు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఆదాయ ధృవీకరణ పత్రం, తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటో.
- ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రాంతాల్లో ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అనుమతిస్తున్నాయి.

- తెలంగాణలో సాధారణ సేవా కేంద్రాలలో (మీసేవా కేంద్రాలు) దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఆన్‌లైన్‌లో ఇలా దరఖాస్తు
- కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ వెబ్‌సైట్లో https://pmkisan.gov.in ఆన్‌లైన్ అప్లికేషన్ పెట్టుకోవచ్చు.
- దీని కోసం ముందుగా లాగిన్ ఐ డి క్రియేట్ చేసుకోవాలి.
- లాగిన్ తర్వాత.. అప్లికేషన్ విండో ఓపెన్ అవుతుంది.
- ఏమైనా అనుమానాలు తలెత్తితే.. రైతుల కోసం పీఎం కిసాన్ వెబ్‌సైట్‌లో హెల్ప్‌లైన్ నంబర్ ఉంటుంది. 155261/011-24300606కు ఫోన్ చేసి ప్రశ్నలు అడగొచ్చు.


స్వాతంత్ర్య దినోత్సవ మరియు నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనుదినం జనస్వరం అనే నినాదం తో
ముందుకు సాగుతు. పేద బడుగు బలహీన వర్గాల
పక్షాన నిలబడుతూ.. ప్రజా సమస్యల ను
ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి
తీసుకు వస్తున్న నవతెలంగాణ 8వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా విలేఖరులకు
సిబ్బందికి వార్షికోత్సవ శుబాకాంక్షలు
మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
శ్రీమతి యం. పద్మాదేవేందర్ రెడ్డి
శాసన సభ్యురాలు - మెదక్
లావణ్య రెడ్డి
జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మెదక్
చిలుముల హనుమంత్ రెడ్డి
పిఎసిఎస్ చైర్మన్ మెదక్


స్వాతంత్ర్య దినోత్సవ మరియు నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
Prop: Chandra Shekar
Cell: 9393797930, 9676066050
శ్రీ బాలాజీ వీరభద్ర రోడ్ లైన్స్
నవతెలంగాణ
2015-2023
ANNIVERSARY CELEBRATIONS
August 01 to 31
SRI BALAJI VEERABHADRA
ROAD LINES
అనుదినం... జనస్వరం అనే నీనాదం తో ముందుకు సాగుతున్న నవతెలంగాణ దినపత్రిక
8వ వార్షికోత్సవం మరియు స్వాతంత్ర్యదినోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా నవతెలంగాణ విలేఖరులకు, సిబ్బందికి, ప్రజలకు, నాయకులకు ప్రజాప్రతినిధులకు
హార్థిక శుభాకాంక్షలు


స్వాతంత్ర్య దినోత్సవ మరియు నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
అనుదినం... జనస్వరం అనే నీనాదం తో
ముందుకు సాగుతున్న నవతెలంగాణ దినపత్రిక
8వ వార్షికోత్సవం మరియు స్వాతంత్ర్యదినోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా
నవతెలంగాణ విలేఖరులకు, సిబ్బందికి,
ప్రజలకు, నాయకులు ప్రజాప్రతినిధులకు
హార్థిక శుభాకాంక్షలు
నవతెలంగాణ
2015-2023
ANNIVERSARY CELEBRATIONS
August 01 to 31
జంగం శ్రీనివాస్ - (ఎంపిపి)
శంకరంపేట (ఎ)
ఆసూరి మురళీ పంతులు
మండల బీఆర్ఎస్ అధ్యక్షులు



మంత్రి తలసానిని కలిసిన వర్గల్ యాదవ నేతలు

నవతెలంగాణ-వర్గల్

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండల కేంద్రానికి చెందిన శ్రీకృష్ణ యాదవ సంఘం నేతలు స్థానిక జడ్పీటీసీ బాల మల్లు యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్‌లతోకలిసి సికింద్రాబాద్‌లోని మంత్రి తలసాని శ్రీనివాస్‌ను ఆయన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వర్గల్ యాదవ సంఘం ఇంటింటికి తలా ఒకచేయి వేసి ఐకమత్యంతో మంచి ఫంక్షన్‌హాల్ నిర్మించుకోవడం చాలా అభినందనీయమని మంత్రి అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని.. వర్గల్‌లో ఏ అభివృద్ధి కార్యక్రమం తీసుకున్న అన్ని విధాలుగా అండగా ఉండి సహకరిస్తానన్నారు. ఈ ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు మామిండ్ల యాదయ్య యాదవ్, మామిండ్ల పుల్లయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్ చీర్ల రఘువర్ధన్ యాదవ్, బిక్షపతి, మల్లేష్, స్వామి యాదవ్, జిల్లా నాయ కులు కూచారం రవీందర్ యాదవ్, వనం మల్లేష్ యాదవ్, గొల్లరాజు యాదవ్,ఎక్కలదేవి కనకరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థులకు కోసం ఉచిత కంప్యూటర్ కోర్సులు

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులు అందించబోతున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆయన విడుదల చేశారు. జీవిఆర్ ఫ్రీ స్కిల్స్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో భాగంగా సి, సి ప్లస్ ప్లస్, పైతాన్, జావా, వెబ్ టెక్ తదితర అంశాల్లో ఉచితంగా శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. తొలి విడతగా పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతిరోజు సాయంత్రం ఉచితంగా క్లాసులు నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాల కోసం ఊశయ్య 8978064011, శ్రవణ్ కుమార్9177378737లను సంప్రదించాలని కోరారు. ఈ సదావకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



జాతీయ జెండాల పంపిణీ

నవతెలంగాణ-రామచంద్రాపురం

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని సోమవారం రామచంద్రాపురం డివిజన్లో కార్పొరేటర్ జాతీయ జెండాలను ప్రజలకు అందించారు. పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీలలో ఉదయం కార్పొరేటర్ పుష్ప నగేష్ అధికారులతో కలిసి జాతీయ జెండాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జాతీయభావం ఉట్టిపడేలా జాతీయ జెండాలను తమ ఇంటి వద్ద ఎగరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, వర్తక సంఘం అధ్యక్షులు జయరాం, సాయి కాలనీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, అబ్దుల్ ఘనీ, అబ్దుల్ గఫ్ఫార్, సీఎం మల్లేష్, రవికిరణ్ గౌడ్, ప్రీతీ గౌడ్, అర్చన, వర్తక సంఘం సభ్యులు, సాయి నగర్ కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.



అధ్యాపకుడు నాగరాజుకు డాక్టరేట్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్‌లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న బొంగుల నాగరాజు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మోనాడ్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందినట్టు స్థానిక ప్రిన్సిపల్ అస్లం ఫాలోకి తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజును సోమవారం ఘనంగా సన్మానించారు జంతుశాస్త్ర విభాగంలో ఆన్ ఇంపాక్టల్ స్టడీ అఫ్ హెవీ మెటల్స్ ఆన్ ఆక్వాటిక్ ఏఖో సిస్టం అండ్ ఏంజీమ్మెటిక్ ఆక్టివిటీ, అఖుట్ టాసిక్ ఎఫెక్ట్స్ అఫ్ ఫ్రెష్ వాటర్ ఫిషస్ అనే అంశం పై చేసిన పరిశోదనకు గాను నాగరాజుకు ఇటీవలే డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్రవీందర్ రెడ్డి అధ్యాపకులు డాక్టర్ అయేషా బేగం, శకుంతల డాక్టర్ సురేందర్, రాములు, ప్రీతి, అధ్యాపకతర బృందం విష్ణు ప్రియ, సౌభాగ్య, రషీద్, ఇతర అధ్యాపక అధ్యాపకతర బృందం తదితరులు పాల్గొన్నారు.



నేటి విద్యార్థులే రేపటి భావిభారత నిర్మాతలు

నవతెలంగాణ-సంగారెడ్డి

భారతదేశ అభివృద్ధికి నేటి విద్యార్థులే మూలమని, నేటి యువకులే ప్రపంచంలో భారతదేశ అభివృద్ధి, ఖ్యాతిని చాటి చెప్పుటలో మూల స్తంభాలని లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ కార్యదర్శి లయన్ లాడె మల్లేశం అన్నారు. భారతదేశ 76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ ఆధ్వర్యంలో లయన్ చేపూరి రజనీకాంత్ ప్రోగ్రామింగ్ చైర్మెన్ (డోనర్) దాతృత్వంతో పాఠశాలలో 'భారతదేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర' అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాస, వ్యాస రచన పోటీలను నిర్వహించారు. విజేతలకు లయన్స్ క్లబ్ నగదు బహుమతులను అందజేశారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రజిత లీల, లాడె మల్లేశం విజేతలైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు లయన్ మాణిక్ రావ్, లయన్ దూడం రామచంద్రం, పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు 'తల్లిపాల'పై అవగాహన

నవతెలంగాణ-గుమ్మడిదల

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గుమ్మడిదల మండలం బొంతపల్లి పంచాయతీ కార్యాలయంలో సోమవారం తల్లిపాలపై మహిళలకు సీడీపీఓ చంద్రకళ అవగాహన కల్పించారు. ముఖ్యంగా బిడ్డకు మొదటి గంటలో పట్టే ముర్రుపాలు.. వారికి మొట్టమొదటి టీకాగా పనిచేస్తుందన్నారు. అలాగే ఆరు నెలల లోపు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలన్నారు. అంతేకాకుండా తల్లి ఆరు నెలల నుంచి తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇస్తూ.. రెండేండ్ల వరకు తల్లిపాలను కొనసాగించాల న్నారు. బిడ్డకు పాలు ఇవ్వడం వలన పిల్లలు అనారోగ్యం పాలుకా కుండా ఉంటారన్నారు. తల్లికి గర్భస్థ ముఖద్వారానికి క్యాన్సర్ రాకుండా ఉంటుందని.. రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుందన్నారు. పిల్లలకు పాలు ఇవ్వడం వల్ల గర్భసంచి యథాస్థాయికి వస్తుందన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, మూడేండ్లు దాటిన చిన్న పిల్లలకు సర్పంచ్ అలేటి నవీన శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న సూపర్వైజర్లతో కలిసి అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. సూపర్వైజర్స్ కవిత, మన్నెమ్మ, సల్మా సుల్తానా, ప్రతిభ, విశ్వనీత, జ్యోతి, జయశ్రీ, మీరాబాయి, అంగన్వాడి టీచర్స్ ప్రమీల, స్వప్న, శారద, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో మెదక్ దూసుకెళ్తోంది

- పూర్తిస్థాయి జిల్లా కేంద్రంగా మెదక్ ఏర్పాటైంది
- ఆర్థిక, ఆరోగ్య శాఖమంత్రి హరీశ్‌రావు
- ఈనెల 19న మెదక్‌కు సీఎం కేసీఆర్ రాక..
- కలెక్టరేట్, ఎస్పీ, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవం
- ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి

నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లా అభివృద్ధిలో దూసుకెళ్తోందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈనెల 19 న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభినున్న మెదక్ నూతన సమీకృత కలెక్టర్ భవనం, ఎస్పీ కార్యాలయం, బీఆర్ఎస్ భవనం పనులను ఎమ్మెల్యేలు పద్మదేవేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, క్రాంతి కిరణ్, ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మెన్ హేమలత, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి సోమవారం పరిశీలించారు. మెదక్ సీఎస్ఐ చర్చి ప్రాంగణంలో భారీ బహిరంగ సభ జరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం



నిర్వహించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సీఎం రాక సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రత పై అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మెదక్ జిల్లా కావాలనే ఎన్నో ఏళ్ళ ప్రజల కల, ఆకాంక్షను సీఎం కేసీఆర్ నెరవేర్చారన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు మెదక్ పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. 4 లైన్‌రోడ్స్‌తో పాటు జాతీయ రహదారి పనులు వంటి ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, ఈ నెల 19న సీఎం కేసీఆర్ మెదక్ జిల్లాలో పర్యటించనున్నటు తెలిపారు. ముందుగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఎస్పీ ఆఫీస్, సమీకృత కలెక్టరేట్ కార్యాలయాలను సీఎం ప్రారంభిస్తారన్నారు. అనంతరం మెదక్ సీఎస్ఐ చర్చి ప్రాంగణంలో ఏర్పాటుచేసే భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగించనున్నట్లు తెలిపారు. బహిరంగ సభకు మెదక్ జిల్లా నుంచి భారీగా జన సమీకరణ చేస్తామన్నారు. సీఎం కు ఘన స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాటు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైరపర్సన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ చంద్ర పాల్, వైస్ చైర్మెన్ మల్లిఖార్జున్ గౌడ్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ బట్టి జగపతి, పీఏసీఎస్ సొసైటీ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ రాగి అశోక్, కౌన్సిలర్లు, సర్పంచ్ లు నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.





మెదక్ ఎమ్మెల్యే కార్యాలయంలో మంత్రి కేటీఆర్..

నవతెలంగాణ-మెదక్

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేశారు. ఎల్లారెడ్డి పర్యటన ముగిచుకొని మెదక్ మీదుగా తిరిగు పయనమైన మంత్రి కేటీఆర్.. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్‌కు మెదక్, నర్సాపూర్, అందోల్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన, సభ ఏర్పాట్లపై వచ్చిన రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుతో కొద్దిసేపు ముచ్చటించి సీఎం పర్యటనకు సంబందించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ

- దళిత బంధు, బీసీ రుణం
- గృహలక్ష్మి కోసం బారులు
- వొడవని ధరణి సమస్యలు
- సత్వర పరిష్కారానికి చర్యలు: కలెక్టర్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రీవెన్స్ దే వచ్చిదంటే చాలు జనం కలెక్టరేట్‌కు బారు లు తీరుతున్నారు. ధరణితో తలెత్తిన భూ సమస్యలు, వివిద శాఖల పరిధిలో పరిష్కారం కాని సమస్యలతో పాటు కొత్తగా ప్రవేశ పెట్టిన దళిత బంధు, బీసీ కుల వృత్తులు, మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, గృహలక్ష్మి పథకంలో లబ్దిచేకూర్చాలని కోరుతూ ప్రజావాణిలో జనం దరఖాస్తు చేసుకుంటున్నారు. మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారం కాకపోవడంతోనే జనం విసుగెత్తి కలెక్టర్‌కు విన్నవించేందుకు ప్రజావాణికి వస్తున్నారు. సమస్య పరిష్కారం కావాలంటే కలెక్టరేట్‌కు వెళ్లాల్సిందే తప్ప స్థానికంగా ఎక్కడికక్కడ పరిష్కారం చేయరు అనే భావన ప్రజల్లో ఏర్పడింది.

ప్రజావాణిలో తరచూ వచ్చే పిర్యాదుల్లో ధరణికి సంబంధించినవే ఉంటాయి. భూమికి సంబంధి పౌతీ చేయట్లేదని, భూమి తక్కువ ఎక్కించారని, సర్వే నెంబర్లు తప్పు పడడం, అసైన్డ్ భూముల్ని నిషేదిత జాబితాలో చేర్చడం, ఇతరు కబ్జా చేయడం, ఆక్రమించుకోవడం, కంపెనీలు, ప్రభుత్వ అవసరాల కోసం పేదల భూముల్ని లాక్కోవడం వంటి సమస్యలతో ప్రజలు ప్రజావాణికి వస్తున్నారు. కొన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. కొన్ని అపరిష్కృతంగా ఉండడంతో జనం పదే పదే ప్రజావాణికి వచ్చి పిర్యాదులు చేస్తున్నారు. ధరణితో పాటు రేషన్‌కార్డులు, పింఛన్లు, డబుల్‌బెడ్‌రూం, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తులు చేస్తున్నారు. తాజాగా కొత్త రకం దరఖాస్తులు వస్తున్నారు. గత వారం ప్రజావాణి నుంచి దళిత బంధు ఇవ్వాలని, అనర్హులకు ఇచ్చారని గ్రామాలకు గ్రామాలే వచ్చి కలెక్టర్‌కు మొరపెట్టుకుంటున్నారు. గత వారమే కాకుండా ఈ సోమవారం కూడా ప్రజావాణికి ఐదారు గ్రామాల నుంచి వందలాది మంది దళితులు వచ్చారు. కొండాపూర్ మండలంలోని మారెపల్లి నుంచి దళితులు వచ్చారు. సదాశివపేట మండలంలోని మాచిరెడ్డిపల్లికి



దళితులు కలెక్టరేట్‌కు వచ్చారు. తమ గ్రామంలో నిరుపేదలైన దళితులకు కాకుండా ఆర్థికంగా ఉన్న వాళ్ళు, రాజకీయ పార్టీ నాయకుల అనుచరులు, వాళ్ల బంధువులకే దళిత బంధు మంజూరు చేశారంటూ పిర్యాదు చేశారు. ఆ గ్రామ సర్పంచ్ బీఆర్ఎస్‌కు చెందిన వ్యక్తి అయినప్పటికీ ఆయన చెప్పిన వాళ్లకు కాకుండా మరో నాయకుడు చెప్పిన 11 మందికి దళిత బంధు మంజూరు చేశారని, వారంతా కూడా పేదలు కాదని పలువురు మహిళలు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంలో 80 దళిత కుటుంబాలున్నాయి. అందరికీ దళిత బంధు ఇవ్వాలంటూ ఆందోళన చేశారు. ఇదే మండలంలోని బాలిల్‌గాంలో 300 దళిత కుటుంబాలున్నాయి. ఇక్కడ 16 మంది దళిత బంధు మంజూరైంది. ఇకే కుటుంబానికి చెందిన ఇద్దరు ముగ్గురికి ఇచ్చి పేదలమైన మమ్ముల్ని పట్టించుకోలేదని వందలాది మంది కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. అదే విధంగా వీఆర్ఎలను ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించింది. వీఆర్ఎల అర్హతల్ని బట్టి ఆయా శాఖల్లో ఉద్యోగులిచ్చింది. న్యాల్‌కల్ మండలంలోని మెటల్‌కుంటకు చెందిన చాకలి అంజయ్య వీఆర్ఎగా పనిచేశారు. అనారోగ్య సమస్య రావడంతో తహశీల్దార్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న సమయంలో ప్రభుత్వం పర్మినెంట్ చేసింది. సంగారెడ్డిలోని ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో అటెండర్ పోస్టు ఇచ్చారు. ఆయన కదలలేని పరిస్థితిలో తన కొడుకులు ఆయన్ను ఎత్తుకుని వచ్చి కలెక్టర్ గ్రీవెన్‌సెల్‌లోకి తీసుకొచ్చారు. తన తండ్రి ఉద్యోగం పిల్లలకు ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేశారు. మొత్తం 67 దరఖాస్తులు రాగా అందులో 27 వరకు రెవెన్యూ అంటే ధరణికి సంబంధించిన ఉన్నాయి. మిగతావి ఎస్సీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లు, హౌసింగ్, మున్సిపాల్టీలో రుణాల కోసం దరఖాస్తులు వచ్చారు.

సత్వర పరిష్కారానికి చర్యలు

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదలను సత్వరమే పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. రెవెన్యూ, ఇతర శాఖలకు చెందిన ఫిర్యాదుల్ని వెం టనే పరిశీలించి తగిన పరిష్కారం చేస్తున్నాం. రెవెన్యూ సమస్యలు కోర్టు వివాదాలు, పెండింగ్ సమ స్యలతో పదే పదే తిరుగుతున్నారు. ఇతర శాఖల ఫిర్యా దు లు కూడా ప్రాధాన్యతా క్రమంలో పరిష్కారమవుతున్నాయి.

- డాక్టర్ ఎ.శరత్ కలెక్టర్

మాకు న్యాయం చేయాలి: సత్తమ్మ, అంతయ్య



వీఆర్ఎ పోస్టు విష యంలో తమకు న్యాయం చేయాలి. చౌటకూరు మండలంలోని సేరిరాంరెడ్డిగూడకు చెందిన బంటు సత్తమ్మ, బంటు అంతయ్య, బంటు రామస్వామి మా మూడు కుటుంబాలకు చెందిన తాతలు వీఆర్ఎ పని చేశారు. మూడు కుటుం బాలు వీఆర్ఎ పోస్టుకు వారసులంగా ఉన్నాం. మాకు తెల్వకుండా మోసం చేసి వీఆర్ఎ పోస్టును బంటు రామస్వామి తన పేరిట ఎక్కించుకుని మోసం చేశాడు. అట్టి విషయం తెలిసి మేము అధికారులకు పిర్యాదు చేశాం. గ్రామ సర్పంచ్ ఇతర పెద్దల సమక్షంలో చర్చించి ముగ్గురం ఒక్కో ఏడాది చొప్పున డ్యూటీ చేసుకోవాలని తీర్మానం చేశారు. ఆ ప్రాకారం ముగ్గురం కూడా డ్యూటీ చేస్తూ వచ్చాం. తీరా ప్రభుత్వం వీఆర్ఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో రామస్వామికి మాత్ర మే ఉద్యోగం ఇస్తున్నారు. దీని వల్ల మా రెండు కుటుం బాలకు తీరని అన్యాయం జరుగుతోంది. రామస్వామికి ఉద్యోగం ఇవ్వడం రద్దు చేసి మాకు న్యాయం చేయాలి.

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను ప్రతిఘటించి క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. సోమవారం స్థానిక నటరాజ్ థియేటర్ సెంటర్‌లో నిర్వహించిన జనజాగరణ సభలో ఆయన మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. మోడీ ప్రభుత్వం స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తికి విఘాతం కల్గిస్తూ విద్వేశాలను రెచ్చగొట్టి రాజకీయ అధికారాన్ని చెలాయిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేయడమే కాకుండా కారుచౌకగా కార్పొరేట్లకు అమ్మేస్తుందన్నారు. మరో పక్క వ్యవసాయ సంస్కరణల పేరిట నల్ల చట్టాలు తెచ్చిందన్నారు. పోరాడిన ఫలితంగా వాటిని నిలిపేసినప్పటికీ విద్యుత్ సంస్కరణల తెచ్చేందుకు రాష్ట్రాల పై వత్తిడి చేస్తుందన్నారు. వాటిని అమలు చేస్తే తెలంగాణలో ఉచిత విద్యుత్ లేకుండా పోతుందన్నారు. అప్పుడు రైతాంగం నష్టపోవడమే కాకుండా కార్మికులు, కర్షకులు,



కూలీలు, పేదలు, మధ్య తరగతి ప్రజలకు నిత్యవసరాల అందకుండా పోతాయన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే ఈజీఎస్ వంటి పథకాలను నీరుగార్చుడం వల్ల పనులు దొరికే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.మల్లేశం, సాయిలు, వ్యకాస జిల్లా కార్యదర్శి నర్సింహులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, ఉపాధ్యక్షులు యాదవరెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షులు బాగారెడ్డి, సహాయ కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం 1520 ఏఎన్ఎం పోస్టుల భర్తీ కోసం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దుచేసి.. ఖాళీ పోస్టుల్లో కాంట్రాక్ట్ వారిని సీనియార్టీ ప్రకారంగా రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సుందరయ్య భవన్లో ఏఎన్ఎంల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. ఈ సమస్యపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నతాధి కారులకు వినతి పత్రాలు సమర్పించామ న్నారు. జులై 31వ తేదీన సమ్మె నోటీసు కూడా ఇచ్చామన్నారు. దీంతో నేటి(మంగళవారం) నుంచి సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయం తీసుకొని నోటీస్ ఇచ్చినా.. ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదువేల మంది కాంట్రాక్ట్ ఏఎన్ఎం అందరూ నేడు జెండా ఆవిష్కరణల అనంతరం సమ్మెలోకి వెళుతున్నట్లుగా ప్రకటించి సమ్మెను ప్రారంభించాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యుల రైజేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తుందని విమర్శించారు. ఇటీవల కాలంలో మెడికల్ ఆఫీసర్ల రిక్రూట్మెంట్ అప్పుడు పరీక్ష లేకు ండా రెగ్యులర్ చేశారు. అలాగే ల్యాబ్ టెక్నీషియన్ ఫార్మసి స్టులు ఏఎన్ఎంలు మేల్ హెల్త్ అసిస్టెంట్లను డైరెక్ట్‌గా రెగ్యులర్ చేశారు. కానీ కాంట్రాక్ట్ ఏఎన్ఎం లో విషయం వరకు వచ్చేసరికి పరీక్ష విధానం పెట్టడం ఇది చాలా అన్యా యమన్నారు. పరీక్ష విధానం రద్దుచేసి యథావిధిగా రెగ్యు లర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు యాదగిరి, మాధవి, సంపూర్ణ, శోభ, మరియమ్మ, రమాదేవి, అలీమా, కిరణ్, రమేష్, యాదయ్య, లక్ష్మణ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తరింపజేయాలి



నవతెలంగాణ-జోగిపేట

లయన్స్ క్లబ్ సేవలను మరింతగా విస్తరింపచేయాల్సిన బాధ్యత క్లబ్ సభ్యులపై ఉన్నదని లయన్స్ క్లబ్ మాజీ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ ఎస్.రవీందర్ గౌడ్ సూచించారు. అందోల్ మండల పరిధిలోని కంసాన్పల్లి గ్రామంలో 2023-24 సంవత్సరానికి గాను జోగిపేట లయన్స్ క్లబ్ 49 ఇన్స్టాలేషన్ కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి నిర్వహించగా.. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా సేవలను విస్తృతంగా చేపడుతున్నామన్నారు. ఇప్పటి వరకు 14 లక్షలకు పైగా సభ్యత్వాలు ఉన్నాయని, సభ్యత్వాల సంఖ్య మరింతగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సమాజంలో లీడర్షిప్ పెంచుకోవాలని సూచించారు. జోగిపేట క్లబ్‌కు మంచి పేరు ఉందని, ఆ వైపుగా సేవా సేవా కార్యక్రమాలు చేపట్టాలనిసూచిం చారు. కార్యక్రమంలో మాజీ రీజియన్ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ విజయ్‌కుమార్, కో చైర్మన్ గా యశ్వంత్ రెడ్డి, సీనియర్ సభ్యులు నారాయణరెడ్డి, ప్రదీప్ గౌడ్, వర్మ, సంతోష్, విట్టల్‌రావు, మాణిక్ రెడ్డి, రామకృష్ణ, మల్లేష్,

నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం...

జోగిపేట క్లబ్బు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షుడిగా షేరి సంగారెడ్డి, కార్యదర్శిగా అల్లే శ్రీకాంత్, కోశాధికారిగా రవి శేఖర్ రెడ్డి, వీఆర్వోగా ఆకుల రాంబాబు ,ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ (రాజు), మాణిక్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా గడ్డమీది సంతోష్‌తోపాటు డైరెక్టర్లను ఎన్నుకున్నారు. వీరి చేత డాక్టర్ రవీందర్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సన్మాన కార్యక్రమాలు చేపట్టారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీపీ



నవతెలంగాణ-సిద్దిపేట

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె.పాటిల్ అధికారులను ఆదేశించారు. 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించనున్న సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాట్లను కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్వేతాతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ మంత్రి హరీశ్‌రావు హాజరై జాతీయ పతాకావిష్కరణ గావించి, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. మంత్రి తోపాటు స్వాతంత్ర్య సమరయోధులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులకు ఎలాంటి ఆసౌకర్యం కలగ కుండా షామియానా, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించేందుకు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కళ్లకు కట్టిపడేలా స్టేజి డెకరేషన్ చేయాలన్నారు. సౌండ్ సిస్టం ముందస్తుగా సిద్ధం చేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారులు పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలీస్ శాఖ పెరేడ్‌కు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో రమేష్, ఏసిపి సురేష్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ మహేష్, డిపిఆర్ఓ రవికుమార్, సమాచారశాఖ డిఇ తిరుపతి నాయక్, సిద్దిపేట అర్బన్ తాసిల్దార్ దిలీప్, పోలీస్, మున్సిపల్, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

దాసరి నర్సయ్య మృతి పార్టీకి తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి

దాసరి నర్సయ్య మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సోమవారం కామ్రేడ్ నరసయ్య మృతదేహంపై పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. కామ్రేడ్ నరసయ్య పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దాసరి ప్రశాంత్, జిల్లా కమిటీ సభ్యులు



భాస్కర్, సర్పంచ్ తాడూరి రవీందర్ తదితరులున్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆజాదీ ర్యాలీ

నవతెలంగాణ-సంగారెడ్డి, జోగిపేట

దేశంలో మహిళలకు రక్షణ కల్పించాలని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలని ఎస్ఎఫ్ఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు సంగారెడ్డి, అందోల్ మండల్ జోగిపేట్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ఆజాది ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్, జోగిపేటలో జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్‌లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. అలాగే దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏండ్లు గడుస్తున్నా.. దేశంలో జీవిస్తున్న ప్రజలకు, విద్యార్థులకు నిజమైన స్వాతంత్ర్యం రాలేదన్నారు. చట్టాలను అమలు చేయకపోవడంతో మణి





పూర్‌లో మహిళల పట్ల దాడులు జరుగుతు న్నాయన్నారు. లైంగికదాడులకు పాల్పడిని వారిపై ఇప్పటికీ శిక్ష విధించలేదంటే బీజేపీ ప్రభుత్వ తీరును అర్థం చేసుకోవచ్చు అన్నారు. నూతన విద్యా విధానం పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు విద్య అందకుండా చేస్తున్నదన్నారు. దేశాన్ని రక్షించుకోవాలంటే మతోన్మాద పేరుతో రాజకీయాలు చేస్తున్న వారిని తరిమికొట్టే విధంగా ఉద్యమాలు చేయాలని ఎస్ఎఫ్ఐ పిలుపునిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రజినీకాంత్ నాయకులు నర్సింలు, శ్రీకాంత్, జోగిపేటలో ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్షులు లక్ష్మణ్ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు నర్సింలు శ్రీకాంత్ ఎల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జనాభా దామాష ప్రకారం రాజకీయ స్థానం కల్పించాలి

నవతెలంగణ-కంగ్టి

తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు జనాభా దామాష ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో స్థానం కల్పించాలని తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్



శివరాథోడ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 2011 జనాభ గణాంకాల ప్రకారం 40 లక్షల పైచిలుకు గిరిజన జనాభ ఉన్నదని.. రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం ఆలోచిం చి గిరిజనులకు జనరల్ స్థానాల్లో సైతం స్థానం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజావాణి అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణిలో అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్ఓ నగేష్‌తో కలిసి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజావాణిలో వివిధ శాఖలకు వచ్చిన అర్జీల ను పరిశీలించి త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 67 దరఖాస్తులు రాగా, 27 దరఖాస్తులు రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, 40 దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించినవి ఉన్నాయి. అర్జీల్లో ఎక్కువగా బిసిలకు, మైనారిటీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం మంజూరీకి, దళితబంధు, గృహలక్ష్మి పథకం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పింఛన్ల మంజూరు కోసం దరఖాస్తులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నగేష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి



నవతెలంగాణ-పటాన్‌చెరు

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తున్నదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని భవానీపురం కాలనీకి చెందిన సిహెచ్ లక్ష్మి, పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలనీకి చెందిన సాయి కిరణ్‌రెడ్డిలు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు లక్ష్మి వైద్యానికి ఒక లక్ష 25 వేల రూపాయలు, సాయి కిరణ్ రెడ్డి వైద్యానికి రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరయ్యాయి. ఈ మేరకు సోమవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇరువురికి ఎల్ఓసి పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, బీఆర్ఎస్ పటాన్‌చెరు మండల అధ్యక్షులు పాండు, అమీన్పూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీధర్ చారి, చందు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



నరోత్తం ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-జహీరాబాద్

ఝరాసంగం మండలం వనంపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు వై.నరోత్తం సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి నరోత్తం ఆహ్వానించారు. చేరిన వారిలో యం.రాములు, జి.రాజు, సంరయ్య, జి.నర్సింలు, కె.చంద్రమ్మ, సుమలత, కమలమ్మ, స్వప్న, నాగప్ప, జి.సామెల్, జి.తుకారాం, జి.సురేష్, ఉల్లాస్,ప్రదీప్, సంసాన్, శంకర్, రాజయ్య ఉన్నారు. కాగా సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరినట్టు వారు తెలిపారు.



ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో పాటల పోటీలు

నవతెలంగాణ-సంగారెడ్డి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రం తార డిగ్రీ కళాశాల ఆవరణలో హాస్టల్ విద్యార్థులకు పాటల పోటీల కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి సంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, నాగభూషణం మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్య పరచడానికి, సంఘటితపరచడానికి ప్రజానాట్యమండలి పనిచేస్తున్నదన్నారు. కులం, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చులేపుతున్న నేటి పాలకుల దుర్మార్గాలను ఎండగడుతూ.. ప్రజలను పాటల ద్వారా చైతన్యం పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి దుర్గేష్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-జోగిపేట

తమకు దళితబంధు పథకం కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అందోల్ మండలం అన్నాసాగర్ గ్రామ ప్రధాన రహదారిపై సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. దళితబంధు పథకం అర్హులైన వారికి ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. అ నర్హులకు దళిత బంధు కేటాయించారని వారు తెలిపారు. తమకు దళిత బంధు ఇచ్చేంతవరకు ఊరుకోమన్నారు. దీంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న జోగిపేట పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనను విరమింప చేశారు.



బీజేపీ ఆధ్వర్యంలో మౌన ప్రదర్శన

నవతెలంగాణ-సంగారెడ్డి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం 'విభజన దివాస్ మౌన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 1947లో ఆగస్టు 14న దేశ విభజన సమయంలో.. ముస్లింలు భారతదేశం నుంచి విడిపోయి పాకిస్తాన్‌ను దేశంగా ఏర్పాటు చేసుకున్నారన్నారు. అయితే పాకిస్తాన్‌లో ఉన్న హిందువులను ఊచకోత కోసి.. హిందూ స్త్రీలపై లైంగికదాడులకు పాల్పడ్డారన్నారు. దేశ విభజన సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారి కోసం ఈ మౌన ప్రదర్శన నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఏ.విష్ణువర్ధన్‌రెడ్డి, రాజేశ్వరరావు దేశ్పాండే, జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎల్.మహేందర్, హనుమంత, జగన్నాథ్, రాష్ట్ర నాయకులు పార్లమెంట్ కోఫూరు సంగమేశ్వర్ దేవేందర్ గౌడ్ డాక్టర్ ఆ రుణ, జిల్లా నాయకులు మాణిక్ రావు, డాక్టర్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికి జాతీయ జెండా పంపిణీ

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

76వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో మున్సిపల్ ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ జెండాలు పంపిణీ చేసే కార్యాచరణ చేపట్టారు.ఈ మేరకు సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీ, మల్లన్న బస్తీ, పలు వార్డుల్లో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరిలో స్వాతంత్ర స్ఫూర్తిని కలిగించేలా పంపిణీ కార్యక్రమాలను చేపట్టినట్లు కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ గోపాల మ్మ, వార్డ్ ఇంచార్జి మల్లేశం, స్థానిక నాయకులు సీతమాహాలక్ష్మి, రవీందర్ రెడ్డి, శేఖర్, రాము, రమేష్, వాసు, శ్రీనివాస్, శైలేష్, భువన్ , కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అల్లాదుర్గ్-మెటల్‌కుంట రోడ్డుపై ఇసుక లారీ బోల్తా


నవతెలంగాణ-న్యాల్‌కల్



అల్లాదుర్గ్ -మెటల్‌కుంట రోడ్డుపై పులిలొంక చర్చి సమీపంలో సోమ వారం ఇసుక లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా మండలంలోని రోడ్లపై అధిక లోడ్లతో ఇసుక లారీలు వెళ్తుండడంతో రోడ్లన్నీ ధ్వంసమై గుంతల మయంగా మారాయని.. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికు లు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను వేగవంతం చేయాలి

- తప్పుల్లేని ఓటరు జాబితా రూపొందించాలి
- స్వీప్ కార్యక్రమాలను విస్తృతం చేయాలి
- స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలపై ఆయా అధికా రులు ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా దళితబంధు, బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం, ఓటరు నమోదు, స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీ క్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరిత గతిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. బీసీ కుల వృత్తు ల వారికి దశలవారీగా ఆర్థిక సాయం ఇస్తారని, మిగిలిన అర్హుల జాబితాలో రెండో విడత పంపిణీకి సిద్ధం చేయాలన్నారు. ఆయా ప్రక్రియ మొత్తం ఈనెల 21లోగా పూర్తి కావాలన్నారు. మొదటి విడత ఇచ్చిన లబ్ధిదారుల నివేదిక ప్రభుత్వా నికి పంపాలన్నారు. రెండో విడత దళితబంధు మంజూరీకి క్షేత్రస్థాయి వెరిఫికేషన్ పూర్తి చేసి, అర్హుల జాబి తాను జిల్లా మంత్రి ఆమోదానికి పంపాలన్నారు. ఆమోదం పొందిన వాటికి పరిపాలన మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గృహలక్ష్మి పథకం కింద వచ్చిన దరఖాస్తులన్నింటిని ఆయా టీములు క్షేత్ర పరిధిలో పరిశీలించాల న్నారు. ఆర్డీవోలు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు టీంల ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అర్హత ఉన్న దరఖాస్తులను అప్లోడ్ చేయాలని సూచించారు. గుర్తించిన లబ్దిదారులకు హౌస్ సైట్ పట్టాల పంపిణీకి త్వరితగతిన ఏర్పాట్లు చేయా లన్నారు. జీవో 58 ,59 పెండింగ్ దరఖాస్తుల వెరిఫికేషన్ వందశాతం పూర్తి కావాలని స్పష్టం చేశారు. ఓటరు నమోదు, మార్పులు చేర్పులు తొలగింపు తదితర ఫారాలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. వచ్చిన దరఖాస్తులు పరిష్కరించిన వాటికి సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని ఏఈఆర్ఓలకు సూచించారు. రెసిడె న్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల వద్దకు వెళ్లి ర్యాండమ్‌గా పరిశీ లించాలన్నారు. స్వీప్ కార్యక్రమాలను విస్తృతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ నగేష్,ఆయా శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గం అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవిన్యూ డివిజనల్‌అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-జిన్నారం

మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్రనేత వెంకటేశం గౌడ్, గడ్డపోతారం, మాదా రం, కొడకంచి, అండూర్,జిన్నారం సర్పంచులు, పులిగిల్ల ప్రకాశం చారి, సరిత సురేందర్ గౌడ్, శెట్టి శివరాజ్, ఖదీర్, అంతిరెడ్డిగారి లావణ్య శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు



మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణను సన్మానించిన కౌన్సిలర్

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రతిపాదించడంపై బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ చంద్రయ్య సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం పటాన్చెరువు పట్టణంలోని సత్యనారాయణను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 24 వరకు 'గాంధీ' చిత్రం ఉచిత ప్రదర్శన

నవతెలంగాణ-సంగారెడ్డి

ఆగస్టు 16 నుంచి 24 వరకు మహాత్మా గాంధీ చలన చిత్రాన్ని జిల్లాలోని 12 థియేటర్లలో ఉచితంగా ప్రదర్శించనున్నట్లు డిఆర్ఓ నగేష్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ లో అదనపు ఎస్పి అశోక్‌తో కలిసి గాంధీ చలనచిత్ర ప్రదర్శన పై సంబంధిత శాఖల అధికారులు, సినిమా థియేటర్ల యజమానులతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఈనెల 16 నుంచి 24 వరకు రాష్ట్రంలోని అన్ని సినిమా థియేటర్‌లలో జాతిపిత మహాత్మాగాంధీ చలన చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. 2022లో వజ్రోత్సవాల ప్రారంభ సమయంలో కూడా విద్యార్థులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే విధంగా గాంధీ చిత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉచితంగా ప్రదర్శించగా, జిల్లాలోని విద్యా ర్థులు వీక్షించారన్నారు. ముగింపు ఉత్సవాల సందర్భంగా కూడా దేశ స్వాతంత్ర్యం కోసం శాంతియుతంగా పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే చిత్రాన్ని విద్యార్థులతో పాటు, వారి తల్లిదండ్రులు, ప్రజలు కూడా ఉచితంగా వీక్షించవచ్చన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటలకు వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందన్నారు. 20 వ తేదీ ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదన్నారు. కాగా థియేటర్ల నిర్వాహకులు, విద్యాశాఖ, రవాణా శాఖ, పోలీసు శాఖ సమన్వయంతో ఈ చిత్ర ప్రదర్శనలను విజయవంతం చేయాలని కోరారు. సంగారెడ్డిలో గల సితార, నటరాజ్, రుక్మిణి థియేటర్ లలో, జహీరాబాద్‌లో గల ఎస్‌వి సినీమాక్స్, శ్రీ మోహన్ టాకీస్, మహేశ్వరి థియేటర్ లలో, సదాశివపేటలో జ్యోతి, మహేశ్వరి థియేటర్లలో, నారాయణఖేడ్ లో శ్రీ వెంకటేశ్వర థియేటర్, బొల్లారంలో జ్యోతి థియేటర్, పటాన్చెరు లో శివరంజని డీలక్స్, ఆర్‌సి పురంలో జ్యోతి థియేటర్‌లలో ఈ చిత్ర ప్రదర్శన ఉంటుందన్నారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ప్రజలు, యువత చిత్ర ప్రదర్శనను ఉచితంగా వీక్షించాలని కోరారు. రోజువారి షెడ్యూల్ మేరకు ఏ థియేటర్‌కు ఏ స్కూల్ నుంచి ఎంతమంది పిల్లలు వెళ్తుంది ముందుగా థియేటర్ యజమానులకు తెలియజే యాలన్నారు. విద్యార్థులను థియేటర్ల వద్దకు తీసుకెళ్లి క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేరేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా థియేటర్ల వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని అదనపు ఎస్పీని కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి అశోక్, ట్రైనింగ్ సెంటర్ అదనపు ఎస్పీ రాములు నాయక్, డీఈవో వెంకటేశ్వర్లు, డీపీఆర్ఓ విజయ లక్ష్మి, సినిమా థియేటర్ల యజమానులు పాల్గొన్నారు.



పటాన్‌చెరు ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక వైద్య సేవలు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- నవజాత శిశువు ఫోటో తెరపి కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-పటాన్‌చెరు



సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వాసుపత్రుల్లో ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ బార్న్ సస్టైనబుల్ యూనిట్‌ను ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటైన వార్డులో నవజాత శిశువులకు తొలి రోజుల్లో వచ్చే వైద్య సమస్యలకు అత్యాధునిక వైద్యం లభిస్తుందన్నారు. పటాన్‌చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేసిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నా యన్నారు. కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్‌కుమార్, పార్టీ పట్టణాధ్యక్షులు అఫ్జల్, ఆస్పత్రి సూపరింటెండెంట్ వసుంధర, ఆస్పత్రి సలహా కమిటీ సభ్యులు శీనయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'గీతం' ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ

నవతెలంగాణ-పటాన్‌చెరు



రుద్రారం, ఇంద్రకరణ్‌లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలతో సహా కందిలోని మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సోమవారం నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, రబ్బర్లు, షార్పనర్లు, స్కేళ్ళను పంపిణీ చేసింది. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఎస్టేట్ అధికారి డీవీఏ మోహన్‌ల నేతృత్వంలో ఐటీసీ భద్రాచలం పేపర్ బోర్డ్స్ సౌజన్యంతో, 2013 నుంచి ఆయా పాఠశాలల్లో గీతం నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న విషయం విదితమే. వినియోగించిన కాగితం పునర్వినియోగం ప్రాముఖ్యత, విలువైన సహజ వనరుల సంరక్షణ, వ్యర్థాల పునరుత్పత్తి వంటి అంశాలను గీతం రెసిడెంట్ డైరెక్టర్ వివరించారు. క్లాస్మేట్ నోట్ బుక్స్, స్టేషనరీ సామగ్రిని తమ చిట్టి చేతుల్లో పట్టుకుని ఆయా పాఠశాలల విద్యార్థులు ఫోటోలకు ఫోజులివ్వడంతో పాటు.. కొత్త వాటిని ఉత్సుకతతో చూపించడం కనిపించింది. గీతం వర్సిటీ యాజమాన్యం, విద్యార్థుల ఉదారతను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బహుదా ప్రశంసించారు. గీతమ్‌లోని ఈ-క్లబ్, జాతీయ సేవా కార్యక్రమం (ఎన్ఎస్ఎస్), వెంచర్ డెవలప్మెంట్ సెంటర్ (వీడీసీ)లు సంయుక్తంగా నిర్వహించిన ఈ పుస్తక వితరణ కార్యక్రమ ంలో ప్రొఫెసర్ పి.త్రినాథరావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు డాక్టర్ సీవీ నాగేంద్రకుమార్, డాక్టర్ టీబీ పాత్రుడు, డాక్టర్ ఎస్. బిజయ్ కేతన్, స్టూడెంట్ లెఫ్ట్ మేనేజర్ సమీర్ ఖాన్, వెంచర్ డెవలప్మెంట్ సెంటర్ ప్రతినిధులు సమీర్ షేక్, పార్థసారథి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో సర్వాయి పాపన్న జయంతిని జరపాలి



నవతెలంగాణ-జోగిపేట

సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జరపాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆశన్న గౌడ్, రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. కల్లు గీత కార్మిక సంఘం అందోల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అందోల్ మండలంలో లక్ష్మీనారాయణ గౌడ్ అధ్యక్షతన 'అమరవీరుల యాదిలో' సామాజిక చైతన్య యాత్ర సభను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కల్లుగీత వృత్తి రక్షణ కోసం, సామాజిక చైతన్యం కోసం పోరాడిన మహనీయులు. గుర్తుచేస్తూ ఆగష్టు 2 బొల్లగాని పుల్లయ్య 35వ వర్ధంతి నుంచి 18న సర్వాయి పాపన్న 373వ జయంతి వరకు 'అమరుల యాదిలో' పేరుతో సామాజిక చైతన్య యాత్రను నిర్వహిస్తున్నావన్నారు.ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు జరిపి అమరవీరుల త్యాగాలను నేటి సమాజానికితెలపుతామన్నారు. కల్లుగీత వృత్తిలో ఉపాధి - ప్రత్యామ్నాయ మార్గాలు ప్రచారం చేస్తూ వేలాదిమందికి సామాజిక చైతన్యం కల్పిస్తామన్నారు. అమరుల యాదితో పాటు.. సామాజిక సేవకులు, సంఘ సంస్కర్తలు పూలే, సావిత్రి బాయి పూలే, నారాయణ గురు, పేరియార్ రామస్వామి, సాహు మహరాజ్, అంబేద్కర్ లాంటి మహనుబావుల జీవిత విశేషాలను నేటి తరానికి తెలియజే స్తున్నామన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో కల్లుగీత కార్మికులను రాజకీయ పార్టీలకతీతంగా ఐక్యం చేసి హక్కుల కోసం పోరాడుతామన్నారు.ఈ సందర్భంగా సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు హెల్త్ క్యాంప్ రక్తదాన శిబిరాలు నిర్వహి స్తున్నామని.. ఇందులో గౌడ సోదరులు, కల్లుగీత కార్మికులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. సర్వాయి పాపన్న 373వ జయంతి సందర్భంగా ఈనెల 18న సంగారెడ్డిలో భారీ బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. ఉదయం 9 గంటలకు ఐబీ నుంచి ర్యాలీ ప్రారంభమై జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగుతుందని.. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సభ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి ప్రసాద్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అంజన్న గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు కుమార్ గౌడ్, శేఖర్ గౌడ్, రాచకొండ రత్నం గౌడ్, పోతిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ సుధాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ కాళిదాసు గౌడ్, మండల నాయకులు శంకర్ గౌడ్, గంగన్న గౌడ్, లక్ష్మణ్ గౌడ్, మానే గౌడ్, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రిన్సిపాల్ విజయను సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

'దేశం అభివృద్ధి చెందకపోవడానికి రిజర్వేషన్లే కారణం' అంటూ రిజర్వేషన్లు, రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జహీరాబాద్ మున్సిపల్ విలీన గ్రామమైన హొతి(కె)లో గల తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ విజయను వెంటనే సస్పెండ్ చేయాలని దళిత సంఘం నాయకులు రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జహీరాబాద్ ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ.. ఓ ప్రభుత్వ అధికారిగా ఉన్నతమైన స్థానంలో ఉండి.. మహిళా రిజర్వేషన్ ద్వారా తాను ఉద్యోగాన్ని పొంది, ఇప్పుడు అదే రిజర్వేషన్‌ని విమర్శించడం ఏవిటని ప్రశ్నించారు. భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ద్వారానే దేశం అభివృద్ధి చెందక పోవడానికి రాజ్యాంగంలోని రిజర్వేషన్లే కారణం అనడం శోచనీయమన్నారు. భారత రాజ్యాంగాన్ని అవమానపరిచిన ఆమెపై తగు విచా రణ చేపట్టి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా గురుకులాల్లో చదువుతున్న దళిత విద్యార్థులపై, తల్లిదండ్రులపై వివక్ష చూయిస్తున్నారని విద్యా ర్థుల తల్లిదండ్రులు తమముందు వాపోయారని రాజు తెలి పారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు ఇచ్చే 'అర్ఫాన్' కోటా సీట్లను కూడా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కాబట్టి వెంటనే ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలన్నారు. కార్యక్రమం లో మాల మహానాడు న్యాల్కల్ మండల గౌరవ అధ్యక్షు రాలు పుండరికం, కోహీర్ మండల మాల మహానాడు అధ్య క్షులు జైపాల్,రాములు, దిలీప్, ఓంకార్,పాండు పాల్గొన్నారు

ఎస్సైగా ఎంపికైన దళిత యువకుడు

నవతెలంగాణ-రాయికోడ్



మండల పరిధిలోని కోడూరు గ్రామానికి చెందిన ఓ నిరుపేద దళిత యువకుడు ఎస్సైగా ఎంపిక య్యాడు. కోడూ రు గ్రామానికి చెందిన సాయమొల సునీత, లక్ష్మణ్ దంపత ులు కుమారుడు ప్రవీణ్ కుమార్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అత్నూరలో పదో తరగతి, ఇంట ర్మీడియట్ కరీంనగర్‌లో, డిగ్రీ అజీమ్ ప్రేమ్ జీ యూనివ ర్సిటీ బెంగళూరులో, పీజీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చదివాడు. దళిత మాల కులానికి చెందిన యువకుడు ఉన్నతో ద్యోగానికి ఎంపిక కావడం పట్ల మండల, గ్రామ దళిత నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మున్సిపాల్టీల్లో పారిశుధ్యానికి ప్రాధాన్యత

నవతెలంగాణ-జహీరాబాద్



మున్సిపాల్టీల్లో పారిశుధ్యానికి ప్రధాన ప్రాధాన్యత ఇస్తున్నామని రీజినల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని డంపుయార్డును సోమవారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలు ష్యాన్ని నివారించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నా మన్నారు. ఎరువుల తయారీ, ప్లాస్టిక్‌తో రోడ్లు వేసేందుకు అనుకూలంగా స్క్రాప్‌ను వేరువేరుగా చేసి వాటి ద్వారా ముడి సరుకులను తయారు చేసేందుకు ప్రణాళిక రూపొందిం చుకున్నామన్నారు. ఇందుకోసం కావాల్సిన పలు సూచనలను అధికారులకు ఇచ్చారు. కార్యక్రమంలో ఆస్కీ డైరెక్టర్ శ్రీనివాస చారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు మరియు బయో మానింగ్ టీం అధికారులు, జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, డీఈ దీప్తి చంద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలు

- రక్తదాన శిబిరాలు, అన్నదానం, రోగులకు పండ్ల పంపిణీ
- పాల్గొన్న జీఎంఆర్, జీవిఆర్ యువసేన సభ్యులు

నవతెలంగాణ-పటాన్‌చెరు

'అతి చిన్న వయసులో వేలాదిమంది యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన గొప్ప నాయకుడు గూడెం విష్ణువర్ధన్‌రెడ్డి' అని పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌లు అన్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పెద్ద కుమారుడు కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి 36వ జయంతి వేడుకల ను జీఎంఆర్, జీవిఆర్ అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు.

పటాన్‌చెరులో..

పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో జీఎంఆర్ యువసేన, జీవిఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు. సుమారు 200 మందికి పైగా జి.వి.ఆర్ స్నేహితులు, జీఎంఆర్ అభిమానులు రక్తదానం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో



రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వేలాదిమంది అభిమానులు, సన్నిహితుల సమక్షంలో కేక్‌కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. నిరుపేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. తండ్రికి తగ్గ తనయుడుగా ఎదుగుతున్న క్రమంలో మృతిచెందడం అత్యంత బాధాకరమన్నారు. విష్ణు ఆదర్శలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రక్తదాన శిబిరాన్ని పటాన్‌చెరు ఏరియా ఆసుపత్రి సూపరిం టెండెంట్ వసుంధర, బ్లడ్ బ్యాంక్ అధికారి డాక్టర్ శ్రీలేఖ, ఆర్ఎంఓ ప్రవీణ, డాక్టర్‌లు శ్రీనివాస్, సంగారెడ్డిలు పర్యవేక్షించారు.

నందిగామలో..

పటాన్‌చెరు మండలంలోని నందిగామ గ్రామంలో జీవిఆర్ ఫ్రెండ్స్, జీఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి,మధుసూదన్‌రెడ్డి,విక్రమ్ రెడ్డిలు ప్రారంభించారు. 80 మందికి పైగా జీఎంఆర్ అభిమానులు రక్తదానం చేశారు.

వృద్ధాశ్రమంలో..

పటాన్‌చెరు మండలంలోని ఇంద్రేశం గ్రామ పరిధిలో గల వృద్ధాశ్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించి, వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ లు యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, వెంకటేష్ గౌడ్, గూడెం సంతోష్ రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, జీవిఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నాయకులు మహేష్, దేవేందర్, దర్పల్ రెడ్డి, వినోద్ రెడ్డి, రాజు, శ్రీనివాస్ రెడ్డి, గాంధీ, గణేష్, సతీష్ రెడ్డి, యంజల్ సతీష్, నవీన్, బాల, నాగరాజు, భాను, రాము, కిట్టు, గుర్రం మధుసూదన్ రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



అన్నారంలో 'మేరీ మిట్టి.. మేరా దేశ్'

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్నారం గ్రామ పరిధిలో గల ఇందిరమ్మ కాలనీలో ఇంచార్జ్ సర్పంచ్ మేడిపల్లి మురళి ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్స వంలో భాగంగా సోమవారం మొక్కలను నాటి 'మేరీ మిట్టి.. మేరా దేశ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ సైనికులు హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇన్చార్జి సర్పంచ్ మేడిపల్లి మురళి మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలన్నారు. దీన్ని యువకులు తమ బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ దయాకర్‌రావు, పంచాయతీ కార్యదర్శి జి.సుదర్శన్, పాలకవర్గం సభ్యులు, యువకులు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కూచన్ పల్లి చెక్ డ్యామ్‌లో మొసలి సంచారం..!



వీడియోలో చిత్రీకరించిన స్థానికులు
ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

కూచన్ పల్లి చెక్ డ్యామ్‌లో మొసలి సంచరిస్తుంది. స్థానికులు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో అటూ వైపు వెళ్లేందుకు రైతులు భయపడాల్సి వస్తుంది. సోమవారం మండల పరిధిలోని కూచన్ పల్లి చెక్ డ్యామ్ లో ఇటీవల కురిసిన వర్షాలకు డ్యామ్ మత్తడి పొంగి పొర్లుతుంది. హల్దీతో పాటు ఘనపూర్ ప్రాజెక్ట్ నీరు పారే ప్రాంతంలో ఈ చెక్ డ్యామ్ ఉంది. అయితే కొంత కాలం క్రితం నిర్మించిన ఈ చెక్ డ్యాంలో ఎక్కడి నుంచో వచ్చిన మొసలి ఉంది. చెక్ డ్యామ్‌లో తిరుగుతున్న మొసలి స్థానికులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో చుట్టూ పక్కల రైతులు భయాందోళనకు గురవుతున్నారు. చెక్ డ్యామ్ వైపు వెళితే ఎక్కడ మొసలి దాడి చేస్తుందో అనే ఆందోళనలో రైతులు ఉన్నారు. అయితే అటూ వైపు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని నీటి పారుదల శాఖ అధికారులు సూచించారు.

వరి నారు కోనలను నాట్లకు ముందు త్రుంచి వేయాలి

నవతెలంగాణ-నార్సింగి



వరి నాట్లు ఆలస్యంగా వేసిన వారు నారును మడిలోనే నారు కోనలను త్రుంచి వేయాలని రామాయంపేట వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు వసంత సుగుణ తెలిపారు. మండల కేంద్రంలో వరి పొలాలను సోమవారం ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వసంత రైతులకు పలు సూచనలు చేశారు. నారు కొనలను త్రుంచి వేయకుండా వరి నాటు వేసినట్లయితే తెల్ల రెక్కల మొగి పురుగు నారు కొనలపై పెట్టిన గుడ్లు, నాటు వేసిన తరువాత సూర్య రష్మికి పొదగబడి, ప్రధాన పొలంలో మోగి పురుగు ఆశిస్తుందన్నారు. అలాగే మోగి పురుగు ఆశించకుండా ఉండడానికి నారు పొలంలోనే ఒక ఎకరాకి సరిపడే నారుమడిలో 250 మిల్లీ లీటర్ల క్లోరోఫైరిఫాస్ మందును వేసి 24 గంటలు ఉంచాలని సూచించారు. పోలాలను సందర్శించిన వారిలో మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ, రైతులు మైలారం శ్రీశైలం, తాడ్వాయి స్వామి గౌడ్‌లు ఉన్నారు.

చెట్టు మాది లొట్టి మాది



గౌడ కులవృత్తుల జోలికి వస్తే ఊరుకోం
బీఆర్ఎస్ పార్టీ మాజీ ఉమ్మడి మండలాల యువత అధ్యక్షులు వంగాల రమేష్ గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

చెట్టు మాది లొట్టి మాది అని గౌడ కులవృత్తుల జోలికి వస్తే ఊరుకునేది లేదంటూ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఉమ్మడి మండలాల యువత అధ్యక్షులు వంగాల రమేష్ గౌడ్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని కూచారంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కులవృత్తులను ప్రోత్సహిస్తూ ఆర్థిక అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే గీత వృత్తిదారులకు ప్రభుత్వం పెన్షన్ సహాయాన్ని కూడా అందిస్తూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. పిట్ల సత్యనారాయణ ఒక గౌరవమైన న్యాయవృత్తిలో ఉండి మా గౌడ కుల వృత్తి గురించి మాట్లాడే అధికారం నీకెక్కడిదన్నారు. కల్లు గీతావృత్తి మా గౌడుల హక్కు అని, చెట్టు మాది, లొట్టి మాదన్నారు. ఎవరైనా మా గౌడ కుల వృత్తి జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. మా ఈత వనాల మీద అధ్యక్షుడయ్యే అధికారం నీకెక్కడిదన్నారు. మర్యాదగా ఇచ్చిన ప్రకటన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా తమ గౌడులు తీసుకునే చర్యలకు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. గౌడ కులవృత్తిదారులకు కీడు చేయాలన్న ఇలాంటి చర్యను గౌడ సంఘాలు తీవ్రంగా ఖండించాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఉమ్మడి మండలాల యువత అధ్యక్షులు ఒంగోలు రమేష్ గౌడ్ సూచించారు.

మహిళలకు రక్షణ కల్పించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆజాది ర్యాలీలు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల పూర్తి చేసుకుంటున్న ఇప్పటివరకు మహిళలపై చిన్నచూపు చూస్తున్న కేంద్ర ప్రభుత్వం మహిళలపై దాడులు జరుగుతున్నా మాట్లాడటం లేదని ఈ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, కార్యదర్శి సంతోష్‌లు పేర్కొన్నారు. సోమవారం మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆజాది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలపై దాడులు జరుగుతున్నా మోడీ మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. అలాగే పేదరికం నిరుద్యోగం ఆకలి చావులు లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్ సంతోష్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు తూప్రాన్ మండల కేంద్రంలో మునిసిపల్ ఆఫీసు నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలోఆజాది ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని స్వాతంత్రం వచ్చి రేపటికి 77 సంవత్సరాలు అవుతుందని కానీ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆయన మండిపడ్డారు. విద్య వ్యవస్థ మొత్తం కూడా కార్పొరేటీకరణ వైపు తీసుకొస్తున్నారని అలాగే ప్రభుత్వ వనరులన్నిటిని ప్రైవేటు పరం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో పేదరికం నిరుద్యోగం ఆకలి చావులు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు స్వాతంత్రం కోసం తమ ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ ఆజాది ర్యాలీలు మెదక్ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ దేశంలో ఎవరికీ కూడా స్వేచ్ఛ సమానత్వం లేకుండా పోయిందని ఇంకా అంటరానితనం వెంటాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంపూర్ణ



స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను ఈ దేశానికి అంకితం చేసిన భగత్ సింగ్ గురించి తెలుసుకోవాలని ఈ దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కార్తీక్ డివిజన్ నాయకులు రమేష్ చరణ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

మెదక్‌లో ఈ నెల 19వ తేదిన నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కోరారు. సోమవారం సాయంత్రం పెద్ద శంకరంపేటలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మెదక్‌లో ఈ నెల 19వ తేదిన నూతన కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించనున్నారని వివరించారు. నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి 12 వేల మందిని ముఖ్యమంత్రి సభకు తరలించనున్నట్లు ఆయన తెలిపారు. పెద్ద శంకరంపేట మండలం నుంచి 5000 మందిని తరలిస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసి విజయరామరాజు,పేట సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్, స్వప్న రాజేశ్వర్, మాజీ ఎంపీపీ బాసడ రాజు, రైతుబంధు మండల అధ్యక్షుడు సురేష్ గౌడ్, నాయకులు వేణుగోపాల్ గౌడ్ ఆర్ ఎస్ సంతోష్ కుమార్, పున్నయ్య అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

అగ్రస్థానంలో తెలంగాణ

ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాపన్నపేట

దేశంలోనే తెలంగాణ అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పాపన్నపేట మండల పరిధిలోని కొంపల్లి సీతానగర్ గ్రామాలలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల కరెంటుతోపాటు రైతులకు రైతుబంధు, రైతు బీమా, రైతు రుణమాఫీ కల్పించి రైతన్నల అభివృద్ధికి కృషి చేసిందని వెల్లడించారు. అంతేకాకుండా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందించిందని, కాళేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుందని, వృద్ధాప్య, వితంతు తదితర పెన్షన్ లను అందిస్తుందని గుర్తు చేశారు, ఇంకా ఎవరికైనా పెన్షన్ రాని వారు ఉంటే వారికి కూడా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కేవలం సీతానగరం గ్రామంలోనే 114 పెన్షన్లు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. దళిత బంధు కార్యక్రమం సైతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విషయాన్ని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దళితులను ఆర్థిక స్వలంబన దిశగా తీసుకెళ్లాలన్న తలంపుతో ప్రభుత్వం దళిత బంధు కార్యక్రమం చేపట్టిందని పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఏది ఏమైనా చివరి దళితుడికి దళిత బంధు అందించడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ఆమె వెల్లడించారు.

19న మెదక్‌కు సీఎం రాక

ముఖ్యమంత్రి కేసీఆర్‌య ఈ నెల 19వ తేదిన మెదక్ పట్టణానికి రానున్నారని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి తెలిపారు, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. గతంలో ఎంతో వెనకబడ్డ మెదక్ జిల్లాను తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధివైపు తీసుకెళ్లారని పేర్కొన్నారు. మెదక్‌ను జిల్లా కేంద్రం చేయడంతో పాటు మెదక్‌లో కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం నిర్మించడం జరిగిందని వాటిని ప్రారంభించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తున్నారన్నారు. ఆ కార్యక్రమానికి మండలం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల చైర్మన్ బాల గౌడ్ ఏఎంసీ చైర్మన్ వెంకట్ రెడ్డి, పాపన్నపేట సర్పంచి గురుమూర్తి గౌడ్ ఏడుపాయల మాజీ చైర్మన్ గోపాల్ రెడ్డి, రైతుబంధు సమితి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్లు బుజ్జమ్మ ఆశయ్య, మంజుల సాయి రెడ్డి, లింగారెడ్డి, స్రవంతి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



వేళాపాళా లేని బస్సులతో విద్యార్థుల అవస్థలు

బస్సుల కోసం నిరీక్షించాల్సి వస్తుంది, చౌరస్తాలో విద్యార్థుల రాస్తారోకో



నవతెలంగాణ-టేక్మాల్

వేళాపాళా లేకుండా బస్సులు నడవడం వలన పాఠశాలకు వెళ్లాల్సిన సమయం బస్సుల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి వచ్చిందని, ఏబీవీపీ జిల్లా కార్యదర్శి నాగులపల్లి మురళి గౌడ్ అన్నారు. సోమవారం టేక్మాల్ చౌరస్తా వద్ద ధర్నా రాస్తారోకో నిర్వహించిన అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. సమయపాలన లేకుండా బస్సులు నడవడం వలన విద్యార్థులు తమ విలువైన సమయాన్ని కోల్పోతున్నారన్నారు. సమయానికి చేరుకోకపోవడంతో పాఠశాలలో ఉపాధ్యాయులు శిక్షిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సులు సమయానికి అనుకూలంగా నడిపితే విద్యార్థులు తమ విలువైన సమయాన్ని కోల్పోకుండా ఉంటారని చెప్పారు. గతంలో ఈ విషయంపై మెదక్ రీజినల్ మేనేజర్‌కు రాతపూర్వకంగా ఇచ్చినప్పటికిని స్పందించడం లేదన్నారు. అధికారులు స్పందించి విద్యార్థుల సమయానికి అనుకూలంగా బస్సులను కళాశాలల వరకు నడిపించాలని ఆయన డిమాండ్ చేశారు. నడిపించకుంటే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. అనంతరం ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులతో మాట్లాడి ఆర్ఎంతో మాట్లాడి సకాలంలో బస్సులను నడిపే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

గీతా స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



మహనీయుల త్యాగఫలం...స్వతంత్ర భారతం... భరతమాత దాస్యశృంఖలాలకు విమోచనం కలిగిన దినం.. 76వ స్వాతంత్ర దినోత్సవ ముందస్తు వేడుకలను తూప్రాన్ గీతా స్కూల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తూప్రాన్ గీతా స్కూల్ మైదానంలో విద్యార్థులు ప్రదర్శించిన "మువ్వన్నెల పతాక సన్నివేశం" విశేషంగా ఆకట్టుకుంది. కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగుల్లోని దుస్తులు ధరించిన విద్యార్థులు త్రివర్ణ పతాక ఆకృతిలో కూర్చుని అలరించారు. డెబ్బై ఆరవ స్వాతంత్ర్య దినోత్సవం, ఆశోకుని ధర్మ చక్రం ప్రతిబింబించేలా విద్యార్థుల విన్యాసం ఆకట్టుకుంది. సుమార 500 మంది విద్యార్థులు మూడు వరుసల్లో నిలుచుని జాతీయ జెండాకు వందనం చేస్తున్న దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్, మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్, డైరెక్టర్, మున్సిపల్ కౌన్సిలర్ కె. నారాయణ గుప్త, ప్రిన్సిపాల్ సి.హెచ్. వెంకటకృష్ణారావు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రేంరాజ్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

దళిత బంధు కొందరికి కాదు అందరికి కావాలి

నవ తెలంగాణ-టేక్మాల్



దళితుల ముఖాల్లో ఆనందం చూడడం కోసం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు కొందరి ముఖాల్లోనే మోకాల్లోనే కాంతులు విరజిమ్ముతున్నాయని సూరంపల్లి గ్రామానికి చెందిన దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా సోమవారం గ్రామపంచాయతీ ఆవరణంలో దళితులందరూ మూకుమ్మడిగా గ్రామం వద్ద వచ్చి, కొందరికి దళిత బంధు రావడంపై సర్పంచ్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద దళితులను గుర్తించి దళిత బంధు ఇప్పించాల్సింది పోయి ఉన్నత వర్గం వారికి వత్తాసు పలకడం సర్పంచ్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పిస్తే అందరికీ దళిత బంధు ఇప్పించాలి లేకుంటే మా గ్రామానికి దళిత బంధు వద్దు అని తీర్మానం చేయాల్సిందిగా సర్పంచ్ పై ఒత్తిడి తీసుకువచ్చారు. తీర్మానం రాసి పలిలిలి మడిగా సంతకాలు సేకరించి పై అధికారులకు పంపించడం జరిగింది.

మారుమూల గ్రామ విద్యార్థికి ఎంబిబిఎస్ డాక్టర్ పట్టా

తండ్రి ప్రోత్సాహంతో పట్టువదలకుండా లక్ష్య సాధన

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్





హవేలీ ఘనపూర్ మండలంలోని మారుమూల గ్రామ విద్యార్థి ఎంబిబిఎస్ పూర్తి చేసి పట్టా అందుకున్నారు. మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం జక్కన్నపేటకు చెందిన చామంతుల ప్రవళిక ఆదిలాబాద్ రిమ్స్ లో ఎంబిబిఎస్ (2017)పూర్తిచేసి పట్టా అందుకుని అందరిచే శభాష్ అనిపించుకున్నారు. చామంతుల సత్యనారాయణ (మాజీ సర్పంచ్), గాయత్రిలకు కూతుళ్లు స్నేహ, ప్రవళిక, కుమారుడు రాహుల్ జన్మించారు. వీరు బాల్యంలో ఉండగానే తల్లి గాయత్రిని రోడ్డు ప్రమాదం కబళించింది. మృత్యు ఒడికి చేరింది. అయినప్పుయికీ తండ్రి సత్యనారాయణ తల్లి లేని లోటు కనిపించనివ్వకుండా ప్రోత్సహించాడు. మంచి విద్యను అందించాడు. అదే స్థాయిలో పిల్లలు బాగా కష్టపడి చదివారు. తల్లి లేని ఆ పిల్లలకు సరస్వతి మాత కరుణించింది. వీరి చదువులో తండ్రితో పాటు అమ్మమ్మ మేన మామల కృషి కూడ ఉంది. పెద్దమ్మాయి స్నేహ బీటెక్ పూర్తి చేయగా ప్రస్తుతం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా ఉద్యోగం చేస్తున్నారు. కుమారుడు రాహుల్ వరంగల్‌లో నిట్‌లో బీటెక్ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. రెండవ అమ్మాయి ప్రవళిక ఆదిలాబాద్ రిమ్స్‌లో ఎంబిబిఎస్ పూర్తి చేసింది. ఆదివారం రాత్రి పట్టా అందుకున్నారు. మారుమూల జక్కన్నపేట గ్రామంలో జన్మించిన విద్యా కుసుమలను పలువురు అభినందించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



బస్టాండ్‌లో మృతదేహం లభ్యం

నవతెలంగాణ-కొల్చారం

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కిష్టాపూర్ బస్టాండ్‌లో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. మృతుడి భార్య అనిత తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ మండలం సూరారం గ్రామం శివాలయ నగర్‌కు చెందిన కుర్ర లక్ష్మణ్ (33) ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేసేవాడు. అయితే ఆదివారం ఏడుపాయల్లో మొక్కు చెల్లించేందుకు బంధువులతో కలిసి రావడం జరిగిందన్నారు. అయితే మొక్కలు చెల్లించుకున్న అనంతరం తిరుగు ప్రయాణం రాత్రి వేళలో మద్యం సేవించిన తమతో గొడవ పడి అక్కడి నుంచి తిరుగు ప్రయాణం ఇంటికి నడుచు కుంటూ వెళ్తున్న లక్ష్మణ్ మార్గమధ్యలో కిష్టాపూర్ బస్టాండ్‌లో అనుమాన స్పద స్థితిలో చనిపోయి ఉన్నట్లు తెలిపారు. చాలా సేపటికి రాకపోవడంతో తమ కుటుంబ సభ్యులతో కలిసి వెతకగా కిష్టాపూర్ గ్రామానికి చెందిన కర్రె సిద్దయ్య ద్వారా స్థానిక బస్టాండ్‌లో గుర్తు తెలియని వ్యక్తి శవం ఉందన్న సమాచారంతో అక్కడికి వెళ్లి చూడగా అప్పటికే చనిపోయి ఉన్నాడని తెలిపారు. మృతుడి భార్య అనిత పిర్యాదు మేరకు ఎస్సై మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఒక కూతురు, కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆర్టీసీ రాయితీ

నవ తెలంగాణ-మెదక్ టౌన్



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక రాయితీలను ప్రకటించింది. పల్లె వెలుగు బస్సుల్లో వెళ్లే సీనియర్ సిటీజన్లకు టికెట్ లో 50 శాతం రాయితీ ఇవ్వాలని సంస్థ నిర్ణయించింది. వారు ప్రయాణ సమయంలో వయసు ధ్రువీకరణ కోసం బస్ కండక్టర్‌కు తమ ఆధార్ కార్డును చూపించాల్సి ఉంటుంది. టి-24 టికెట్ పై భారీ రాయితీని సంస్థ ప్రకటించింది. ఆ టికెట్ ను పెద్దలకు రూ.75కి, పిల్లలకు రూ.50కి అందజేస్తోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిఎం సుధా పేర్కొన్నారు. రాష్ట్రంలోని పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే సీనియర్ సిటిజన్లతో పాటు హైదరాబాద్ సిటీలోని సాధారణ ప్రయాణికులకు టికెట్ లో భారీ రాయితీలను కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

నవతెలంగాణ- కొల్చారం



మండల కేంద్రం కొల్చారం గ్రామానికి చెందిన తిమ్మనగారి నరేష్ (39) ఇటీవల హైదరాబాద్ కొంపల్లిలో విద్యుత్ షాక్‌తో శుక్రవారం ఉదయం మృతి చెందారు. మృతుడు నరేష్ మెదక్ జిల్లాకు చెందిన ఒ దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ తిమ్మనగారి శ్రీధర్ సోదరుడు. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సోమవారం కొల్చారంలోని మృతుడి కుటుంబీకులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఏ అవసరం ఉన్నా తమను సంప్రదించాలని తిరుపతి రెడ్డి భరోసా కల్పించారు. ఆయన వెంట కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులుగారి మల్లేష్ గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు రామచంద్ర గౌడ్, మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మెదక్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, మెదక్ టౌన్ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్దన్, మండల జనరల్ సెక్రెటరీ గంగసాని మహేశ్వర్ రెడ్డి, నాయకులు బాల్ రాజ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అక్రమ్, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ - చేగుంట



పొదుపు సంఘాల మహిళలు బ్యాంకు రుణాలు తీసుకొని మంచి వ్యాపారాలు చేసి ఆర్థికంగా ఎదగాలని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సోమవారం చేగుంట, నార్సింగ్ మండలాల మహిళ పొదుపు సంఘాల సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మహిళలు బ్యాంకుల వద్ద రుణాలు తీసుకొని వాయిదా పద్ధతులు సక్రమంగా చెల్లించినట్లయితే వడ్డీ లేని రుణాలు ఎక్కువ వస్తాయన్నారు. రుణాలు తీసుకొని వ్యాపారాలు చేసుకోవాలని, రెండు మండలాలలో మహిళ భవనాలు కొన్నిచోట్ల లేవని ఎంపీకి వినతిపత్రం అందజేయగా లేనిచోట కొత్త భవనాలు మంజూరు చేయిస్తానని మహిళ సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, ఆర్థికంగా ఎదగాలని, ఐకెపి కి సంబంధించిన సమస్యలు ఏమన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చూస్తామన్నారు. అలాగే నార్సింగ్ మండలానికి చెందిన షేర్ పల్లి రామచంద్రం, నర్సింగ్ లక్ష్మణ్ కు వికలాంగులు కావడంతో వారికి ఉచిత స్కూటీలను నేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి ఆర్ఎస్ నాయకులు మనోహర్ రావు, చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ , నార్సింగ్ ఎంపీపీ చిందం సబితా రవీందర్, జడ్పిటిసిలు శ్రీనివాస్, బాణాపురం కృష్ణారెడ్డి, పీడీ శ్రీనివాస్, ఏపిడి భీమయ్య, ఏపీఎంలు లక్ష్మీనరసమ్మ, అశోక్, సీసీలు, సిఏలు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల నియామకం



నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని వల్లూరు గ్రామంలో పలు గ్రామ కమిటీల నియామకం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్‌ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కమిటీల నియామకం జరిగిందని, వల్లూరు గ్రామ పార్టీ అధ్యక్షుడిగా చాకలి స్వామిని, ఉపధ్యక్షునిగా సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా భూమయ్యను నియమించారని తెలిపారు. గ్రామ ఫిషర్మన్ అధ్యక్షుడిగా స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మహేష్, ఓ.బీ.సీ సెల్ అధ్యక్షుడిగా వినోద్, కిసాన్ సెల్ విభాగం అధ్యక్షుడిగా నాగేష్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నర్సమ్మ, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా ముహమ్మద్ అఫ్సర్, సోషల్ మీడియా అధ్యక్షుడిగా హరీష్, బూత్ ఏజెంట్‌గా రాజులను నియమిస్తూ ఈ కార్యక్రమంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్ గౌడ్, వినోద్‌లతో పాటు డీసీసీ జిల్లా నాయకుడు ఈరప్పా యాదగిరి యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాచి స్వామి, మండల ఫిషర్మన్ అధ్యక్షుడు సుధాకర్, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికే దిక్సూచిగా మారిన రాష్ట్ర పథకాలు

జెడ్పీ చైర్ పర్సన్ రేఖల హేమలత శేఖర్ గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే దిక్సూచిగా మారాయని మెదక్ జిల్లా జెడ్పి చైర్ పర్సన్ రేఖల హేమలత శేఖర్ గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని జెడ్పి చైర్ పర్సన్ దత్తత గ్రామం గౌతాజిగూడకు తూప్రాన్ నుంచి మేడ్చల్ వైపు వెళ్ళు ఆర్టిసి బస్సు సర్వీస్‌లను గ్రామం మీదుగా వెళ్లేలా చర్యలు తీసుకొని బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించిన తరువాత ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకు వచ్చినట్లు తెలిపారు. మన ఊరు మన బడి ద్వారా విద్య వ్యవస్థ పటిష్టం చేయడం జరిగిందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ఇలా ఎన్నో కార్యక్రమాల ద్వారా దేశానికే దిక్సూచిల ముఖ్యమంత్రి ఆలోచనలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే ఆర్టీసీ సర్వీసులను మారుమూల గ్రామాలకు కూడా విస్తరించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు. గ్రామాలకు వస్తున్న ఆర్టీసీ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితమైందని ఆటోలలో ప్రయాణించడం మంచిది కాదని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఉప సర్పంచ్ పంచమి రేణు కుమార్ , వార్డు సభ్యులు, కార్యదర్శి నందిని, గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు.నియోజకవర్గంలో అందరితో కలిసి పోయి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2024లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2024లో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.

కన్యకా పరమేశ్వరి అమ్మవారికి 33 రకాల నైవేద్యాలు

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



అధిక శ్రావణమాసం పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘ భవనంలో 33 రకాల నైవేద్యాలను సమర్పించి మహిళలు సోమవారం మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దశంకరంపేట మండల ఆర్యవైశ్య మహిళ సంఘం ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు సామూహిక లలితా సహస్ర పారాయణం పఠించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మి మండల మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు రాగం అర్చన ప్రధాన కార్యదర్శి చకిలం విశాల తదితరులు పాల్గొన్నారు.

యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

నవ తెలంగాణ-నర్సాపూర్



18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులను ఓటు హక్కు నమోదు చేసుకోనేలా వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ అవకాశం అక్టోబర్ 2023 వరకు ఉందని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో నర్సాపూర్ డివిజన్ పరిధిలో 17 గ్రామాల శివారుల విదుగా వెళ్తుందన్నారు. ప్రస్తుతం 14 గ్రామాలలో రింగ్ రోడ్డు నిర్మాణం కోసం భూ సర్వే చేయడం జరిగిందన్నారు. మరో మూడు గ్రామాలలో భూసర్వే చేయాల్సి ఉందన్నారు. రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండలం మక్కరాజుపేట గ్రామంలో బీజేపీ నాయకుడు మల్లారెడ్డి భాస్కర్ రెడ్డి మరణించారు. సోమవారం విషయం తెలుసుకున్న భాస్కర్ రెడ్డి అంత్యక్రియలో ఎమ్మెల్యే రఘునందన్ రావు అంత్రక్రియల్లో పాల్గొన్నారు. మండలంలోని పులిమామిడి గ్రామానికి చెందిన గొర్రె రాజు, శ్యామల, యశ్వంత్, నర్సింలు మరణిం చారు. వారి కుటుంబాలను నేరుగా పరామర్శించారు. వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్య క్రమంలో పలువురు బీజేపీ నా యకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కృష్ణ



నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా నంగునూరు చెందిన రాగుల కృష్ణ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం నాడు జిల్లా అధ్యక్షులు కొండపాక విజయ్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఇద్దరు కలిసి వారి చేతుల మీదుగా కృష్ణకి అందించారు. అనంతరం కొండపాక విజయ్, యాదగిరిలు మాట్లాడుతూ రానున్నది కాంగ్రెస్ పార్టీ పేదల రాజ్యమేనని ప్రజలు దీమాగా ఉండాలని పిలుపు ఇచ్చారు. మళ్లీ మునుపటి రోజులు రావాలంటే కాంగ్రెస్ పార్టీకి దళితుల మద్దతు ఉండాలన్నారు. పార్టీ అభివృద్ధి కోసం వాళ్ళను ఏకం చేస్తానన్నారు. నా పై నమ్మకం ఉంచి తనకు పదవిని ఇచ్చిన జిల్లా అధ్యక్షులు విజయ్ కి, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజా నరసింహ్మా, సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డికి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరికి మండల కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు చెలికాని యాదగిరి, గౌరబోయిన రాజు, దేవులపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రేబర్తిలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ టీం పర్యటన



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ ఎస్ఎస్‌జీ టీం కోఆర్డినేటర్ ప్రవళిక ఆధ్వర్యంలో టీం సభ్యులు సోమవారం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో అమలవుతున్న పారిశుధ్యం పనులు, మురుగు కాలువల నిర్వహణ, ఇంకుడు గుంతల పనితీరు, అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలలు, పల్లె దావకాన తదితర ప్రదేశాలను పరిశుభ్రతను టీం సభ్యులు పరిశీలించారు.అదేవిధంగా పలువురి ఇండ్లను టీం సభ్యులు ప్రత్యేకంగా పరిశీలించారు. పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్ చెన్నారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్,ఎం పి ఓ కాజా మొయినుద్దీన్, గ్రామ సర్పంచ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్,పంచాయతీ కార్యదర్శి మాధవ్, జాదవ్,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కుంటయ్య కుటుంబానికి సోలిపేట సుజాత పరామర్శ



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం పద్మశాలి గడ్డ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త సునుగురి కుంటయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకొని ఆ కుటుంబ సభ్యులను సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాత రామలింగారెడ్డి పరామర్శించారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడబోయిన మాధవిస్వామి,వార్డ్ సభ్యులు రాజు,యాదగిరి,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రవి, పోతుగంటి ఆంజనేయులు, రైతు సమన్వయ అధ్యక్షుడు రాజశేఖర్,గ్రామ ఉప అధ్యక్షుడు చెరుకు మహేష్,సోషల్ మీడియా అధ్యక్షుడు రజినీకాంత్ తదితరులు ఉన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవ తెలంగాణ కొండపాక

గుర్తుతెలియని వాహనము ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన కొండపాక మండలం నాగుల బండ వద్ద ఆదివారం రాత్రి జరిగింది. త్రీటౌన్ సిఐ భాను ప్రకాష్ అందించిన వివరాల ప్రకారం కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి చెందిన అన్వర్ భాష మోటార్ సైకిల్ పై సిద్దిపేట నుంచి స్వగ్రామానికి అంకిరెడ్డిపల్లికి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దాంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తము హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతునికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

పలు కుటుంబాలకు సోలిపేట సుజాత పరామర్శ



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక మండలంలోని పలు కుటుంబాల్ని సోలిపేట సుజాత రామలింగారెడ్డి సోమవారం పరామర్శించారు. రాజక్కపేట గ్రామానికి చెందిన గందం దేవరాజు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురి కాగా వారినీ అలాగే అదే గ్రామానికి చెందిన బాయికడి ఎల్లయ్య గుండె పోటుకు గురై బైపాస్ సర్జరీ చేసుకున్న విషయం తెలుసుకొని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాత రామలింగారెడ్డి సర్పంచ్ పద్మ పర్వతాలు, ఎంపీటీసీ మమత రాధ మనోహర్ రెడ్డిలతో కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో సోలిపేట వెంట మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి,బిఆర్ఎస్వి నాయకులు పిన్నోజి వంశీ,పెరుగు రాజు,పెరుగు నరేష్,నవీన్,అజయ్,పవన్,రమేష్, ప్రేమ్, ప్రసాద్, గణేష్ తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జేఎస్ఆర్



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన పోగుల రాజశేఖర్ కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పరామర్శించారు. రాజశేఖర్ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ విజయలక్ష్మి, నార్లపురం సత్యం, పూదరి శివలింగం, వెల్దండి సత్యనారాయణ, బొమ్మగాని జగన్నాథం, తాటికొండ శ్రీనివాస్, పినికాశి రాజు, వెల్దండి నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ పనులు ప్రారంభం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని రాములపల్లి గ్రామంలో సోమవారం నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ పనులను సర్పంచ్ గంగం మదన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నూతన భవనానికి రూ.20 లక్షలతో మంజూరు అయినట్లు తెలిపారు. భవన నిర్మాణం పనులు వేగవంతంగా చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకుల హరీష్ , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడలలో రాణించాలి

నవతెలంగాణ-మర్కుక్

యువత చదువుతో పాటు క్రీడలలో రాణించాలని బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని పాములపర్తిలో గ్రామస్థాయి టోర్నమెంట్ నిర్వహించారు .ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు ప్రథమ ద్వితీయ ప్రైజ్ మనీ అందజేసి బహుమతులను ప్రదానం చేశారు. మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, క్రీడాకారులు ప్రభాకర్, శ్రీకాంత్, మహేష్, బలరాజు, కర్ణాకర్, నాగరాజు, వెంకటస్వామి, తదితరులున్నారు.

ప్రత్యేక ఎన్ఐసీ క్యాంపు పర్యవేక్షణ



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ బాయ్స్ ఎడ్యుకేషనల్ హబ్‌లో ఎంతోమంది ఎన్‌సీసీ క్యాండిడేట్లు వారి ప్రతిభను కనబరిచారని రాష్ట్ర యన్ సీ సీ డీడీజీ వి.యం రెడ్డి అన్నారు. సోమవారం ఎడ్యుకేషనల్ హబ్‌లో స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ నలుమూలల నుండి రాబోయే యన్ సీ సీ కాడెట్లచే స్పెషల్ యన్ఐసీ క్యాంపును ఈదసరా సెలవుల్లో నిర్వహించబోతున్నమన్నారు. తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యన్ సీ సీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఏయిర్ కమొడార్ వి. మధుసూదన్ రెడ్డి, నిజామాబాద్ గ్రూప్ అధికారి కల్నల్ సునీల్ అబ్రహం లు బాధ్యత వహిస్తారు అన్నారు. వారు బాలుర డిగ్రీ కళాశాల, హాస్టల్, కళాశాల ఆడిటోరియం,గ్రౌండ్, మహతి ఆడి టోరియంలను సందర్శించారన్నారు. అంతకు ముందు కళాశాల యన్ సీ సీ కాడెట్లు రాష్ట్ర డీడీజీ నకు ,గ్రూప్ కమాండర్ లకు గౌరవ వందనంతో స్వాగతం పలికారు.సీఎం కేసీఆర్ నియోజక వర్గంలో చాలా అభివృద్ధి జరిగిందని కొనియాడారు. దేశ నలుమూలల నుండి వచ్చే విద్యార్థులకి ఈ ప్రదేశం లో క్యాంపు నిర్వహించడం గొప్ప అవకాశమని తెలిపారు. మన రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలను తెలుపుతూ రాష్ట్ర నాయకత్వాన్ని తెలంగాణ అభివృద్ధిని ప్రతిబింబించే విధంగా ఈ క్యాంపు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా గల ఈ ఎడ్యుకేషన్ హబ్ లని దాదాపు పదిహేడు యన్ సీ సీ డైరెక్టరేట్ ల నుండి వచ్చే అత్యుత్తమ కేడెట్ లు వినియోగించుకోవడం ఒక మంచి అవకాశమన్నారు . అదే విధంగా దేశంలో ప్రతిష్టాత్మకమైన ఈ స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు ను ఇక్కడ నిర్వహించడం రాష్ట్ర ప్రజలందరికి గర్వ కారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్నల్ సంజయ్ గుప్తా,సంగారెడ్డి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ పీ యస్ నందా, సుబేదర్ మేజర్ సురేంద్ర గురుంగ్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేశ్ బాబు, యన్ సీ సీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ భవాని, అధ్యాపకులు ,యన్ సీ సీ బృందం తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై పోరాటం చేస్తాం



సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ -అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో కేశవపూర్, మల్లంపల్లి, పెద్దతండా, కట్కూరు, కన్నారం గ్రామాల్లో ప్రజల వద్దకు సిపిఐ, ప్రజా సమస్యలపై పోరాటం అనే నినాదంతో ప్రజా సమస్యలు తెల్సుకోవడానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజాలుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మాటలకే పరిమితమయ్యాయి తప్ప హామీలను అమలు చేయటంలో విఫలమైందని అన్నారు, పేద ప్రజలను మోసం చేస్తూ గృహలక్ష్మి, బీసి బందు , దళిత బందు, రైతు బంధు, పథకాలు ఎంత మందికి ఇచ్చారు అని రాష్ట్ర ప్రభుత్వన్ని వారు ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కేవలం బీఆర్ ఎస్ నాయకులకు మాత్రమె పనిచేస్తున్నాయని వారికే లబ్ది చేకూరేలా ఉన్నాయని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగిరి సత్యనారాయణ, ఎడల వనేశ్, భీమాదేవరపల్లి మండల కార్యదర్శి ఆధారి శ్రీనివాస్, ఏఐ ఎస్ఎఫ్ అధ్యక్ష,కార్యదర్శులు సంగెం మధు, జేరిపోతుల జెనార్దన్, సీపీఐ నాయకులు తెరాల సత్యనారాయణ, మడిశెట్టి శ్రీధర్, బూడిద సదాశివ, మార్కరాజయ్య, బుచ్చల శ్రీనివాస్, తల్లా ప్రశాంత్, గుండాల భిక్షపతి, జాల శ్రీనివాస్, రాజు, ముక్కెర కుమార్, గొర్ల వెంకన్న, గుగులోతు వీరన్న యాదగిరి, కొమ్ముల శివ లక్ష్మీ, స్వరూప, రజిత, హమాలి సంఘ అధ్యక్ష,కార్యదర్శులు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజల బతుకుల మార్పు కోసం పోరాడేది సిపిఐ ఒక్కటే



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా పోరాడుతున్న సిపిఐ పార్టీ ఒక్కటేనని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వైద్యుల సేవలు రోగుల సంఖ్య ఆసుపత్రిలో మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఐ నిర్వహించే ప్రజా పోరాటాల ఫలితంగానే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంద పవన్, గడిపె మల్లేశ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యెడల వనేష్,జాగీర్ సత్యనారాయణ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి,సిపిఐ నియోజకవర్గ నాయకులు తెరాల సత్య నారాయణ, బూడిద సదాశివ, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ,తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి నేలవేణి స్వప్న, రాజు కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జెరిపోతుల జనార్దన్, జంగ విజయ, గుడిపెల్లి రమేష్, పిట్టల స్వామి పాల్గొన్నారు.

బీసీ కులాల ఐక్యవేదికకు తరలిరండి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో నిర్వహిస్తున్న బీసీ కులాల ఐక్యవేదికకు కదిలి రావాలని మున్సిపాల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో బీసీ కులాలను ఐకమత్యం చేస్తామని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో బీసీ కులాల ఐక్యవేదిక కమిటీలు వేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో బీసీ కులాల రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహిస్తామన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లోని 9 మండలాల్లో ప్రతి మండలంలో బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆ మండలంలోని బీసీ కులాలను ఏకం చేసి సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఈ సమావేశాలు కాకుండా నిరంతరంగా బీసీ కులాల ఐక్యవేదిక ఇక ముందు నిరంతరంగా ఉద్యమిస్తుందని ఆయన తెలిపారు. పార్టీలకు అతీతంగా గజ్వేల్ నియోజకవర్గం లోని ముఖ్యమైన నాయకులు ఏకమై ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయాలు పదవులు పక్కకు పెట్టి బీసి నినాదాలు చట్టసభల్లో సీట్లు సాధించేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. బీసీ రాజాధికారాన్ని సాధించాలని లక్ష్యంతోనే గజ్వేల్ నియోజకవర్గం కేంద్రంగా ఎన్నుకున్నామన్నారు. బీసీ కులాల ఐక్యవేదిక ఉద్యమం గజ్వేల్ నుండే ప్రారంభించి నియోజకవర్గ స్థాయి బలోపేతం చేసి ఆ తర్వాత జిల్లాల వారీగా ఉద్యమాన్ని తీసుకుంటామన్నారు. బీసీ రిజర్వేషన్ల ప్రకారం చట్టసభల్లో బీసీలకు రావాల్సిన ప్రాధాన్యతను రాజకీయ పార్టీలు ఇవ్వడం లేదని కేవలం ఓట్ల కోసమే వాడుకుంటున్నారని మండిపడ్డారు. గత 60 సంవత్సరాలుగా బీసీ కులాలు 130 వరకు ఉన్నాయని ఆ అన్ని కులాలు కూడా రాజకీయ పార్టీలు ఓట్లు వేసుకొని వారికి రిజర్వేషన్లు వచ్చిన చోట కూడా ఆధిపత్య కులాలకు ప్రాధాన్యతిస్తున్నారు తప్ప బీసీలకు చోటు దక్కడం లేదన్నారు. ఈసారి వార్డు నెంబర్ నుండి పార్లమెంటు వరకు బీసీ రిజర్వేషన్ ప్రకారం రావలసిన శాతం సీట్ల కోసం కుస్తీ పోరాటం తప్పదన్నారు. ఇందుకు గజ్వేల్ నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లో ఉన్న బీసీ ప్రజాప్రతినిధులను ఏకం చేసి ఉద్యమాన్ని మరింతగా ముందుకు తీసుకుపోతామన్నారు. రెడ్డి వెలుమలకు, తక్కువ రిజర్వేషన్లు ఉన్న ఎక్కువ సీట్లు సాధిస్తున్నారని ఆయన ఆవేద చెందారు. బీసీలకు 60 శాతం ఉన్నప్పటికీ కనీస ప్రాధాన్యత తగ్గిందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చట్టసభల్లో బీసీలకు న్యాయం జరగాలని లక్ష్యంతోనే రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

సీఎం క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించడానికి సిద్ధం



నవతెలంగాణ జగదేవపూర్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సొంత నియోజకవర్గంలో దళితబంధు సిచ్చు రగిలింది. దళితబంధు తమ కుటుంబంలో సిచ్చు పెట్టిందని దళితులు లబోదిబో మంటున్నారు. సొంత నియోజకవర్గంలో పరిస్థితులు ఇలా ఉంటే ఏంటని వాపోతున్నారు. సోమవారం జగదేవపూర్ మండలంలో ఏకంగా సర్పంచ్ ఇంటి ముందు ధర్నాకు దిగారు. దళితబంధు అంటే న్యాయమైన దళితులకు ఇవ్వాలని పార్టీ కార్యకర్తలకు కాదని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఆర్థికంగా బలపడినవారికి మాత్రమే సర్పంచ్ చుట్టూ తిరిగే వారికి మాత్రమే దళిత బంధు పథకానికి ఎంపిక చేశారని ఎద్దేవా చేశారు. తిమ్మాపూర్ గ్రామంలో సుమారు రెండు గంటల పాటు సర్పంచ్ ఇంటి ముందు ధర్నా నిర్వహించారు. దౌలపూర్ గ్రామంలో కూడా రోడ్డు పై బైఠాయించారు అనర్హులకు దళితబంధు ఇవ్వడం సిగ్గు చేటు అంటూ దుర్భాశలాడారు. కేసీఆర్, హరీష్ రావు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. నిజమైన లబ్ధిదారులను ఎన్నికలు చేయాలని లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని దళితులు తెలిపారు. సర్పంచ్ లను సైతం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. తక్షణమే లబ్ధిదారులు ఎన్నిక న్యాయపరంగా నిజమైన లబ్ధిదారులను ఎన్నిక చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల గజ్వేల్ లో గల క్యాంపు కార్యాలయాన్ని మండల వ్యాప్తంగా దళితులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు.

కాంగ్రెస్ పాలనలోనే సకల జనుల అభివృద్ధి



నవ తెలంగాణ రాయపోల్

కాంగ్రెస్ పార్టీ పరిపాలనలోనే రాష్ట్రంలో సబండ వర్గాల ప్రజలు బాగుపడ్డారని తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకవద్దామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ అన్నారు. సోమవారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంతూర్ గ్రామ కమిటీ వేయడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ, అభివృద్ధి పథకాలు గ్రామస్థాయి సామాన్య ప్రజల వరకు కూడా అందించడం జరిగిందని, బిఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటూ కుటుంబ పాలన కొనసాగిస్తున్నారు. యువతకు ఉద్యోగాలు లేవు, మిగులు రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్ ది అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి నుండి కమిటీలు వేసుకుంటూ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. మళ్లీ తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తేవడం లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. మంతుర్ గ్రామ అధ్యక్షులు జూపల్లి కిష్టయ్య, ఉపాధ్యక్షులు బందారం నర్సింలు, ఎస్సీ సేల్ అధ్యక్షులు కుంటి భిక్షపతి,కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరవైన యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మల్లేశం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు యాదగిరి,యూత్ నియోజకవర్గ నాయకులు అనీల్ గౌడ్, నాయకులు ఇప దయాకర్,కిష్టారెడ్డి వెంకటరెడ్డి,దుర్గారెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

రోజురోజుకు పెరుగుతున్న బీజేపీ ఆగడాలు



ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవ తెలంగాణ మిరు దొడ్డి

బీజేపీ నాయకుల ఆగడాలు రోజురోజుకు పెట్రేగిపోతున్నాయని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. అధికారంలోకి రావడానికి ప్రజలపై గూండాయిజం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. అక్బర్‌పేట భూంపల్లి మండలం రుద్రారం గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త పై ఎమ్మెల్యే రఘునందన్‌రావు అనుచరుడు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. దాడి చేసిన బాధితుడిని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాడులు చేసి భయపెట్టాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. బిజెపి పార్టీ కార్యకర్తలకు గుండాయిజం, రౌడీయిజం పార్టీలో చేరినప్పటి నుండే అలవాటు చేస్తారని ఆరోపించారు. అలాంటి నీచ సంస్కృతిని గ్రామాల్లో ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి పార్టీకి ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడి చేసిన బిజెపి నాయకుల పై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి ఎంపీపీ గజాల సాయిలు, జడ్పిటిసి లక్ష్మీ లింగం టిఆర్ఎస్ నాయకులు సురేష్ ,అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడ్డవారిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం



నవ తెలంగాణ దౌల్తాబాద్

బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షులు డాకోళ్ల ఆంజనేయులుగౌడ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్‌లోని పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నివాసంలో దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ నాయకులు గొల్ల రమేష్, మినుగు రాజు, కుమ్మరి శ్రీనివాస్, మొద్దు రమేష్, పోషమైన సత్తయ్య తదితరులు పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేయబోయే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడాల రాములు ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండారు లాలు,దౌల్తాబాద్ మాజీ సర్పంచులు ఆది వేణుగోపాల్,మాదంశెట్టి భద్రయ్య,గొడుగుపల్లి మాజీ ఎంపీటీసీ మద్దెల స్వామి నాయకులు పడాల మల్లేశం,మర్కంటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పినకు కృషి



నవ తెలంగాణ మిరు దొడ్డి

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తామని వెల్లడించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామపంచాయతీ భవనం లేక ఇబ్బందులు పడేవారని ఇప్పుడు భవన ప్రారంభోత్సవంతో ఇబ్బందులు తొలగాయన్నారు. అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా ముందుండి గ్రామాలను అన్ని రంగాల్లో ముందుకు సాగేలా చూడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం పథకాలను ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. గ్రామంలో మురికి కాలువలు సిసి రోడ్ల సమస్య ఉందని స్థానిక సర్పంచ్ రాములు ఎంపీటీసీ నరసింహులు ఎమ్మెల్యే, ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో. ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి ఎంపీపీ గజ్జాల సాయిలు , జెడ్పిటిసిలక్ష్మి లింగం, సర్పంచులు రాములు, సిది భారతి భూపతి గౌడ్ ,వలల సత్య నారాయణ, బాపు రెడీ ,ప్రతినిధులు బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

నేడు గాజులపల్లిలో బస్టాండ్ ప్రారంభం



నవ తెలంగాణ - దౌల్తాబాద్

మండలం గాజులపల్లి గ్రామంలో గాజులపల్లి సోమవారం దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు పర్యటించనున్నారు. తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన నూతన బస్టాండ్ ను ప్రారంభించనున్నారు అదే మాదిరిగా అనంతరం 65 మంది యువకులకు లర్నింగ్ లైసెన్స్ లను అందజేయడం జరిగింది. గాజులపల్లి గ్రామంలో పలువురి కుటుంబాలను పరామర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు పోతరాజు కిషన్, ఉపాధ్యక్షుడు గడ్డమీద స్వామి, రంజిత్ గౌడ్, రామస్వామిగౌడ్, దుర్గారెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాల పంపిణీ



నవతెలంగాణ మద్దూరు

76వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మద్దూరు,దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు,ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో సర్పంచ్ జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు జాతీయ జెండాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇండ్లపై జాతీయ జెండాను ఎగురవేసి తమ దేశభక్తిని చాటి చెప్పాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోప్ప కనకమ్మ నాగయ్య, ఉపసర్పంచ్ ఎండి ఆరిఫ్,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

మద్యానికి బసైన వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ జగదేవపూర్

మద్యానికి బానిసైన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం జగదేవపూర్ గ్రామానికి చెందిన రాగుల జాంగిర్ 38 తన ఇంటిలో సోమవారం తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. గత కొంతకాలంగా మద్యం కు బానిసై తన భార్య పుష్పను డబ్బుల కోసం వేధించేవాడని తెలిపాడు. అదే క్రమంలో ఆదివారం సాయంత్రం సమయంలో మద్యం సేవించడం కోసం డబ్బులు అడగగా లేవని చెప్పడంతో అది మనసులో పెట్టుకున్న జాంగిర్ ఇంటిలోనే సోమవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు .భార్య పుష్ప ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మత్తడిని ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామ శివారులో ఉన్న నాగోసు కుంట మత్తడిని ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు రాజగోపాల్ పేట ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు.ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వెల్కటూర్ గ్రామానికి చెందిన పిండి కనకయ్య తన భూమి మునుగుతుందని, పంట వేయడానికి వీలు లేకుండా ఉందని, ఈ నెల 12న రాత్రి 8 గంటల సమయంలో జేసీబీతో మత్తడిని తొలగించాడన్నారు. ఇరిగేషన్ ఏఈఈ జక్కుల రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

ప్రమాద వశాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతి

నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల రెడ్డమైన చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్ ఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం ఇప్ప పోచయ్య 28 ఆదివారం మధ్యాహ్నం సమయంలో లింగారెడ్డిపల్లి గ్రామానికి తన వ్యక్తిగత పనిపై వెళ్లి తిరిగి వచ్చే సమయంలో రెడ్డమైన చెరువు వద్ద కాలకృత్యాలు తీసుకుని చెరువు వద్దకు వెళ్లగా ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. సోమవారం ఉదయం వెతకగా మృతదేహం కోసం సోమవారం సిద్దిపేట నుంచి గజ ఈతగాళ్లను పిలిపించి వేతకగా మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. తండ్రి నరసయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తహసీల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరెడ్డిని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి, మద్దూరు ఎంపీటీసీ బొప్ప కనకమ్మ నాగయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మద్దూరు గ్రామ శాఖ ప్రచార కార్యదర్శి రాచకొండ సాయి ఉన్నారు.

భవిష్యత్తుతరాలకు తెలియజేయడానికి విభజన గాయాల స్మృతి దినం



నవ తెలంగాణ - సిద్దిపేట

1947 ఆగస్టు 14న బ్రిటిషవారు మతం పేరిట దేశాన్ని రెండు భాగాలుగా విభజించారని, ఆనాడు పాకిస్తాన్‌లో హిందువులపై అనేక అరాచకాలు జరిగాయని, వాటిని భవిష్యత్ తరాల వారికి తెలియచేయడం కోసమే విభజన గాయాల స్మృతి దినాన్ని ప్రధాని మోడీ పిలుపుమేరకు దేశంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు తెలిపారు. సోమవారం బిజెపి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర దేవాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు మూతికి నల్ల గుడ్డలు ధరించి చేపట్టిన మౌన ప్రదర్శనలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. గంగాడి మోహన్ రెడ్డి, విద్యాసాగర్, రామచంద్ర రావు, ఉపేందర్ రావ్, బూరుగు సురేష్ గౌడ్, కోడూరి నరేష్, ఉడుత మల్లేశం, పత్రి శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, పరుశరాములు, కొత్తపల్లి వేణుగోపాల్, బైరి శంకర్, గోనె మార్కండేయులు, అరుణ రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి తలసానిని కలిసిన యాదవ సంఘం సభ్యులు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

అఖిలభారత యాదవ సంఘం గజ్వేల్ మండల అధ్యక్షులుగా ఎక్కల దేవి కనకరాజు యాదవ్ ఎన్నికయ్యారు. సోమవారం నూతన కమిటీ సభ్యులు పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీహరి యాదవ్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కూచారం రవీంద్ర యాదవ్ ఆధ్వర్యంలో గజ్వేల్ మండల కనకరాజు యాదవ్ ను మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల నియోజకవర్గ యాదవులంతా ఐక్యమత్యంతో ఉండలన్నారు. మన ప్రియతమ ముఖ్యమంత్రిని అఖండ మెజారిటీతో గెలిపించాలని మంత్రివర్యులు కోరారు.యాదవులు కోసం రూ. కోట్ల వెచ్చించి అభివృద్ధి సకరిస్తున్నాడని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ లేని పథకాలని సీఎం కేసీఆర్ మన యాదవులు కోసం ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వర్గల్ జడ్పిటిసి బాలు యాదవ్, మాజీ సర్పంచి వనం మల్లేశం, గజ్వేల్ మండల ఉపాధ్యక్షులు అక్కారం మల్లేశం యాదవ్, గజ్వేల్ మండల యూత్ ప్రెసిడెంట్ లింగం యాదవ్, రాజు యాదవ్ ,ప్రజ్ఞాపూర్ యాదవ సంఘం అధ్యక్షుడు దువ్వల బిక్షపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జయప్రదం చేయాలి



నవతెలంగాణ-కొండాపూర్

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జయప్రదం చేయాలని కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వాణి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 8,9,10 తేదీల్లో సంగారెడ్డి పట్టణంలో మూడ్రోజుల పాటు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు నిర్వ హిస్తున్నామని.. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయా లని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొ ంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విద్యార్థి ప్రతినిధు లతో చర్చలు జరిపి.. భవిష్యత్తు ప్రణాళికను రూపొందించుకోవడం కోసం ఈ ప్లీనరీ సమావేశాలు వేదిక కాబోతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 500 మంది విద్యార్థి ప్రతినిధులు ఈ మహాస భకు హాజరవుతున్నా రన్నారు. కాబట్టి మండలంలోని విద్యార్థులం దరూ పెద్ద ఎత్తున పాల్గొ నాలని కోరారు. సెప్టెంబర్ 10న సంగారెడ్డి పట్టణంలో వేలాదిమంది విద్యార్థులతో మహా ప్రదర్శన బహిరంగ సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్లీనరీ సమావేశాలకు ఆల్ ఇండియా నాయకులు హాజరవుతున్నా రన్నారు. విద్యార్థులు, ప్రజాసం ఘాల నాయకులు ఈ ప్లీనరీ సమావేశాలు జయప్రదం కోసం అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశాంత్, అర్చన, శ్యామల, అక్షయ, మానస తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని బీజేపీ బొల్లారం అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో మీడియా సోదరుల చేతుల మీదుగా జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. 'హర్ ఘర్ తిరంగా' ఆజాదికా అమృత మహొత్సవంలో బాగంగా ప్రతీ ఇంటి పై జాతీయ జెండా ఎగరాలని ఆ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మీడియా సోదరులు కృష్ణ కిశోర్, నరసింహ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్లు సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బీజేపీ సీనియర్ నేత టీ.రవిందర్ రెడ్డి, మేఘనా రెడ్డి, స్రవంతి రెడ్డి,రాఘవేంద్రరెడ్డి, శివ,విష్ణచారి, రోహిత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

'చదువే మన తలరాతలు మారుస్తుంది'



నవతెలంగాణ-జహీరాబాద్

'చదువే మన తలరాతలను మారుస్తుంది' అని కళాకారులు ఆముదాల రమేష్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో, పౌరసంబంధాల శాఖ సౌజన్యంతో జహీరాబాద్ మండలం హుగ్గెల్లి తాండాలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం విద్య మొదలైన అంశాలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల కోసం డిగ్రీ వరకు గురుకులాలను ఏర్పాటు చేసి ఉచిత భోజనం, విద్య అందిస్తున్నదని కళాకారులు పాటల ద్వారా వివరించారు. అలాగే విదేశాల్లో చదువుకోవడం కోసం ఇరవై లక్షల రూపాయిలు సహాయం అందిస్తున్నదని తెలిపారు. విద్య అక్షరాలతో పాటు విలువలు కూడా నేర్పి సమాజంలో ఎలా బతకాలో నేర్పిస్తుందని వివరించారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ చదువుకోవాలని కళాకారులు రమేష్ బృందం అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో కళాకారులు అయిదాల సునీల్, నీరుడి దుర్గేష్, డప్పోళ్ళ రమేష్, భామిని నవీన్, సంబరబోయిన మల్లేష్, గౌని శంకర్ మరియు గ్రామ యువకులు గోవర్ధన్, శివరాం, నాగరావ్, విజయ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా అంబేద్కర్ కమిటీ హాల్ నిర్మాణ పనులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఖలీల్‌పూర్ గ్రామంలో అంబేద్కర్ కమిటీ హాల్ నిర్మాణ పనులు శరవే గంగా జరుగుతున్నాయి. కాగా జహీరా బాద్ ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు రూ.8 లక్షలు నిధులివ్వడంతో పనులు చకా చకా సాగుతున్నాయని ఖలీల్‌పూర్ అంబేద్కర్ సంఘం నాయకుడు పూర్ణ చందర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావుకు అంబేద్కర్ సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-న్యాల్‌కల్

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని జహీరాబాద్ – బీదర్‌రోడ్డులో గల ఖలీల్‌పూర్ శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం 5 గంటల సమయంలో జహీరాబాద్ నుంచి బీదర్ వైపు టీఎస్15ఈఈ 6242 అనే నెంబర్ గల కారులో డ్రైవర్ సాంసన్ వెళ్తుండగా.. ఖలీల్‌పూర్ గ్రామ శివారులో ఓ గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొట్టాడు. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కాగా మృతుడి వయస్సు 45 ఏండ్లు ఉండొచ్చని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో సర్వాయి పాపన్న జయంతిని జరపాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సర్వార్ సర్దాయి పాపన్న జయంతిని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అడిషన ల్ కలెక్టర్ చంద్రశేఖర్‌కి సోమవారం వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఆగస్టు 18న సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని, వర్ధంతిని ఏప్రిల్ 2న ప్రభుత్వం అధికారికంగా జరపాలని జీవో జారీ చేసిన ప్పటికీ.. కేవలం జిల్లా కేంద్రంలో మాత్రమే జరుపుతున్నా రన్నారు. కిందిస్థాయిలో జరగడం లేదన్నారు. ఈనెల 18న జరిగే 373వ జయంతి అన్ని గ్రామాలలో అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా జరిపాలని ప్రభుత్వాన్ని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా సంగారెడ్డి కలెక్టర్ ఆడిటోరియంలో సభ జరపాలన్నారు. కాగా జయంతి సభ సందర్భంగా సంగారెడ్డిలోని ఐబి నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించన్నుట్టు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లాలోని గౌడ సోదరులు, కల్లుగీత కార్మికులు సామాజిక సంఘాల నాయకులు, బహుజనులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు అంజన్న గౌడ్, అనిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బస్సుల కోసం విద్యార్థుల రాస్తారోకో



నవతెలంగాణ-గుమ్మడిదల

సమయానికి బస్సులు రాకపోవడంతో కళాశాలలకు సరైన సమయానికి చేరుకోలేకపోతున్నామని ఎన్ఎస్‌యూఐ నాయకులు మోహన్ సాయి, రోహిత్ రెడ్డిలతో కలిసి విద్యా ర్థులు గుమ్మడిదల బస్టాండ్ ప్రాంగణం వద్ద ప్రధాన రహదారిపై సోమవారం రాస్తారోకో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ నాయకులు మాట్లాడుతూ.. ఈ సమస్యను పలుమార్లు జీడిమెట్ల, నర్సాపూర్, మెదక్ డిపో మేనేజర్ల దృష్టికి తీసుకుపోయిన ప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీంతో ఆగ్రహించిన విద్యార్థులు రోడ్డుపై బైఠాయించారన్నారు. వెంటనే సంబంధిత డిపోల ఉన్నత అధికా రులు స్పందించి ఉదయం వేళల్లో పాఠశాలలకు కళాశాల లకు వెళ్లే విద్యార్థులకు సమయానికి వెళ్లే విధంగా బస్సు లను నడపాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లు, కండక్టర్లు ఆ యా గ్రామాల బస్టాండ్‌లో బస్సులను నిల పడం లేదని.. ప్రయాణికులు విద్యార్థులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా మెదక్ డిపో అధికారి సుధా స్పందించి.. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు. ఈ నిరసనలో బాల్‌రెడ్డి, సందీప్, బాల రాజు యాదవ్, ఉపేందర్ రెడ్డి, ఏబీవీపీ నాయకులు ఉదయ్ సాగర్, విజయ్,సాయిరాం, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ నాయకులకే సంక్షేమ పథకాలా?

- పుల్కల్ పంచాయతీ కార్యాలయం ఎదుట యువకుల ఆందోళన



నవతెలంగాణ-పుల్కల్

ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ బంధు లాంటి సంక్షేమ పథకాలను కేవలం అధికార పార్టీ నాయకులకు మాత్రమే ఇస్తున్నారని.. ఇది ఎంతవరకు సమంజసమంటూ పుల్కల్ గ్రామ యువకులు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను అర్హులకు కేటాయించకుండా.. అధికార పార్టీకి చెందిన వారికే కేటాయించడం సరికాదన్నారు. గ్రామానికి చెందిన పలువరు అధికార పార్టీ నాయకులు ఇటీవలే ఆర్థిక మంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా బీసీబంధుల చెక్కులను తీసుకోవడం సిగ్గుచేటన్నారు. గ్రామంలో నివసిస్తున్న నిరుపేదలకు కాకు ండా అన్ని విధాలుగా ఉన్నవారికి ఈ పథకాలు వర్తింప జేయడం దురదృష్టకరమన్నారు. అన్ని వర్గాలకు సమాన న్యాయం జరిగే విధంగా పని చేస్తున్నామని పదేపదే చెప్పే అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్.. నిజమైన లబ్ధిదారులకు కాకుండా తమ పార్టీ కార్యకర్తలకు ఈ పథకాలు వర్తింపజేయడం ఎంతవరకు న్యాయమన్నారు. ఇలా చేసేవారికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. అంతేకాకుండా గ్రామంలోని అధికార పార్టీ నాయకులు.. గ్రామాలభివృద్ధి కోసం వచ్చిన నిధులను తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్నారు. లేనియెడల యువత అంతా ఏకమై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చూవి స్తామన్నారు. ఈ నిరసనలో గ్రామంలోని అన్ని యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్ల పట్టాలివ్వాలి



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని సైదాపూర్, గంగారం, మారేపల్లి గ్రామాల్లో అధికార పార్టీ కార్యకర్తలకే ఇండ్ల పట్టాలను ఇచ్చారని.. వెంటనే ఆ పట్టాలను రద్దు చేసి అసలైన అర్హులకు ఇండ్ల పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సదర్భంగా సీపీఐ(ఎం) నాయకులు రాంచెందర్ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ఇటీవల కాలంలో ఇచ్చిన ఇండ్ల పట్టాలను వెంటనే రద్దుచేసి, అర్హులైన పేదల కు ఇవ్వాలన్నారు. ప్రధానంగా సైదాపూర్, గంగారం, మారే పల్లి గ్రామాల్లో అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వకు ండా.. స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ అధికార బలంతో వాళ్ల కార్యకర్తలకే పట్టాలను ఇప్పించుకున్నారని ఆరోపించారు. పేదలకు ఇవ్వాల్సిన ఇండ్ల పట్టాలలో రాజకీయ నాయకుల జోక్యం సరికాదన్నారు. రెవెన్యూ అధికారులు సరైన పరిశీలన చేయకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే రెవెన్యూ అధికారులు చొరవ తీసుకుని అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలని మం జూరు చేయాలన్నారు. లేని యెడల సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో అర్హులైన పేదలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తా మని.. ఇండ్ల స్థలాల్లో గుడిసెలు వేసి కబ్జా చేస్తామని హెచ్చ రించారు. పార్టీ నాయకులు బాబురావు, వెంకయ్య రాజు, వాణి,గోపాల్, లబ్ధిదారులు కమలమ్మ, పోచమ్మ రాజు తదితరులు పాల్గొన్నారు.



శాన్విట కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని పారిశ్రామిక క్లస్టర్ పరిధిలో గల శాన్విట కంపెనీ సకాలంలో వేతనాలు చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులు పెడుతున్నదని.. వెంటనే సదరు కంపెనీ యాజ మాన్యంపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ బాబురావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతినెల వేతనాలు సకాలంలో చెల్లించకుండా కార్మికుల జీవితాలతో శాన్విట యాజమాన్యం ఆటలాడుతున్నదన్నారు. రెండు నెలలకొకసారి వేతనాలు చెల్లిస్తుండడంతో.. కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై నిలదీసిన కార్మిక లను బెదిరిస్తూ.. డ్యూటీ ఆఫ్ చేస్తున్నారన్నారు. అలాగే కంపెనీలో కార్మికులకు కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు. కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న శాన్విట యాజ మాన్యంపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు జోక్యం చేసుకొని ప్రతినెలా క్రమం తప్పకుండా కార్మికులకు వేతనాలు వచ్చే విధంగా చూడాలని కోరారు. లేని యెడల సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల పక్షాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ టీయూ నాయకులు వెంకయ్య, సంపత్, కుమార్ ఉన్నారు.



గీతారెడ్డికి లేదా స్థానికులకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెటివ్వాలి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి డాక్టర్ జై గీతా రెడ్డికి లేదా జహీరాబాద్ నియోజకవర్గంలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారికి మాత్రమే టిక్కెట్ ఇవ్వాలని దళిత సంఘం నాయకులందరూ కలసి తీర్మానించినట్టు కోహిర్ మండల జెడ్పీటీసీ రాందాస్ తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గస్థాయి ఎస్సీ నాయకుల సమా వేశాన్ని జహీరాబాద్ పట్టణంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాందాస్ మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుస్తుందని.. ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి ప్రస్తుత టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ జై గీతారెడ్డి అభ్యర్థిగా ఉండాలని నియోజకవర్గస్థాయి నాయకులందరూ ఈ సమావేశంలో ఆమోదించారన్నారు. ఒకవేళ గీతా రెడ్డి జహీరా బాద్ నియోజకవర్గం నుండి పోటీ చేయని యెడల స్థానిక సీనియర్ నాయకులకు అవకా శం కల్పించాలని అందరి ఏకాభిప్రాయంతో కోరారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు ఎలాంటి అపోహలు నమ్మొద్దన్నారు. ఏది ఏమైనా జహీరాబాద్ నియోజకవర్గం ఎప్ప టికీ కాంగ్రెస్‌కు కంచుకోట అని.. ఈసారి ఎన్నికలలో భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు. కార్యకర్తలు కాంగ్రెస్ వెంటే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింలు, ఝురాసంఘం జెడ్పీటీసీ వినిలా నరేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపా ధ్యక్షులు భీమయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ రాజయ్య, ఇప్పేపల్లి మాజీ సర్పంచ్ గోపాల్, జహీరాబాద్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిన్న తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికలకు సిద్ధం కావాలి



నవ తెలంగాణ-దౌల్తాబాద్

రాబోయే ఎన్నికలకు సంసిద్ధం కావాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దుబ్బాక నియోజకవర్గం నాయకులకు దిశానిర్దేశం చేశారు. హైదరబాద్‌లోని ఆయన నివాసంలో నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు ముత్యాల నర్సింలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ అంటే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,అగ్రవర్ణ పేదల పార్టీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా అధికంగా ఉన్నందున బీసీలను చైతన్యపరిచి బీసీ నాయకత్వాన్ని పెంపొందించాలన్నారు.

మంత్రిని కలిసి ఆశీర్వాదం తీసుకున్న జిల్లా నాయకుడు



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిదిలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ వింగ్ జిల్లా నాయకులు అలెటి సంతోషి రెడ్డి సోమవారం తన జన్మదినం సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మరియు వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ను ఆశీస్సులు తీసుకున్నారు. సంతోష్ రెడ్డి ని మంత్రి ఆశీర్వదించారు. అనంతరం పూల మొక్క అందించారు .మంత్రిని కలిసిన వారిలో రైతు బంధు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్, బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి, బెండే మధు, నాయకులు ప్రశాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలి



నవతెలంగాణ-నార్సింగి

మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ షేక్ కరీంను వారి కార్యాలయంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బీ.ఆర్.ఎస్ పార్టీ పెద్ద తాండా అధ్యక్షుడు బాషా నాయక్, మాజీ టెలికాం సభ్యుడు అంచనూరీ రాజేష్, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ బిక్యా నాయక్‌లు తహసీల్దార్‌ను శాలువాతో సన్మానించారు. మండల ప్రజలకు రెవెన్యూకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని, రైతులకు, ప్రజలకు తన సహకారం అందించాలని వారి సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక చొరవ చూపాలని తహసీల్దార్‌ను కోరారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



తహసీల్దార్ షేక్ కరీం

నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండల నూతన తహసీల్దార్‌గా షేక్ కరీం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎం.అర్.ఓ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఎవరికైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా ఇబ్బందులు కలిగినా, వ్యవసాయ భూముల విషయంలో ఇబ్బందులు కలిగినా తనను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. రెవెన్యూకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తేవాలని కోరారు. తన పరిధిలోని సమస్యలను తాను పరిష్కరిస్తానని, ఇతర సమస్యలను తమ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. మండల ప్రజలకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, ప్రజలు కూడా తమ తోడ్పాటు అందించాలని తహసీల్దార్ షేక్ కరీం కోరారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి



నవతెలంగాణ-నార్సింగి : పట్టణానికి చెందిన దొంతి పోచమ్మ (57) ఈ నెల 11 న ఉదయం 11 గంటల ప్రాంతంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. భర్త రాములు తాగుడకు బానిసగా మారి ఇంట్లోని వస్తువులు అమ్ముతూ ఉండేవాడు. ఈ బాధలు భరించ లేక ఆత్మహత్య చేసుకోవడానికి పురుగుల మందు తాగింది. అది గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స కోసం తొలుత నార్సింగిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. పరిస్థితి విషమించడంతో డాక్టర్ సూచనల మేరకు సిద్దిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పోచమ్మ 14న ఉదయం 8 గంటలకు మృతి చెందారు. నార్సింగి ఏ.ఎస్.ఐ టీ. మానిక్ ప్రభు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆసుపత్రిలోనే పాప చనిపోయింది

ఓఆర్ఎస్ ఊపిరితిత్తులలోకి పోవడం వల్లనే పాప మరణం : డాక్టర్ల వివరణ

నవతెలంగాణ-సిద్దిపేట

డాక్టర్ పట్టించుకోక పోవడం మూలంగానే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మా పాప తన్విక (2) చనిపోయిందని పాప తండ్రి, బంధువులు తెలిపారు. కుటుంబ సభ్యుల, బంధువుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తొగుట మండలం తుక్కాపూర్‌లో అమ్మమ్మ ఇంటిలో పాప తన్వికపై ఈ నెల 9న వ తేదిన వేడి గంజి పడింది. అదే రోజు పట్టణంలోని సందీప్ పిల్లల ఆసుపత్రిలో వైద్యులకు చూపించి , చికిత్స చేయించారు. డాక్టర్ సూచనల మేరకు ఆసుపత్రికి తీసుకువచ్చి కాలిన గాయాలపై డ్రెస్సింగ్ చేయించుకుంటూ వెళ్లారు. పాప సరిగా నిద్రపోవడం లేదని సోమవారం ఉదయం ఆసుపత్రికి తల్లిదండ్రులు తెచ్చారు. వైద్యుల సూచనల ప్రకారం మందులు తాగించారు. పాప పరిస్థితిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో పాప తల్లిదండ్రులు వైద్యులను అడగగా కొన్ని టెస్టులు చేపించి మందులు ఇచ్చారు. సాయంత్రం పాపకు శ్వాస రావడం లేదని, వెంటిలేటర్‌పై ఉంచాలని, ప్రభుత్వాసుపత్రికి తీసుకుపోవాలని ఆస్పత్రి సిబ్బంది అంబులెన్స్ మాట్లాడి అక్కడికి పంపించారు. అక్కడ వైద్యులు పరిశీలించి పాప మరణించిందని తెలిపారు. వైద్యులు పట్టించుకోకపోవడం మూలంగానే తమ పాప మరణించిందని ఆసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేశారు. పాపకు ఓఆర్ఎస్ తాగించడం మూలంగానే ఆమె ఊపిరితిత్తులలోకి వెళ్లి శ్వాసకు ఇబ్బంది జరిగిందని, దాని మూలంగానే పాప మరణించిందని వైద్యులు తెలిపారు.



ఇకపై ప్రభుత్వ మీరు ఉద్యోగులు

పల్లెల అభివృద్ధికి కష్టపడి పనిచేయాలి
ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు రెగ్యులరైజ్ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే
నియామక పత్రాలు అందజేసిన మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ-మెదక్

జూనియర్ పంచాయతీ సెక్రెటరీలు ఇకపై ప్రభుత్వ ఉద్యోగులుగా మారారని, మరింత బాధ్యతతో కష్టపడి పల్లెల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. సోమవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెదక్ జిల్లాలోని 72 మంది పంచాయితీ సెక్రెటరీలను రెగ్యులరైజ్ చేస్తూ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇప్పటి నుంచి అందరూ ప్రభుత్వ ఉద్యోగులేనని, మరింత ఉత్సాహంతో కష్టపడి పని చేయాలని కోరారు. సొంత తల్లిదండ్రుల్లాగా ఆలోచించి మీ కష్టాలు గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ పంచాయతీ ఉద్యోగులను రెగ్యులర్ చేసినట్లు తెలిపారు. కల్మషం లేని ప్రేమ కేసీఆర్‌ది అని, ఉద్యోగం ఇవ్వడంతో పాటు ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసినట్లు తెలిపారు. ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అన్న నానుడి ఒక 40 ఏళ్ల దేశంలో నడిచిందని, కానీ ఇప్పుడు



తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే స్థాయికి రావడం ముఖ్యమంత్రి కేసీఆర్ వల్ల సాధ్యమైందనట్లు వివరించారు. ప్రతి తాండ గ్రామపంచాయతీ చేసుకొని కొత్త గ్రామ పంచాయతీలో సెక్రెటరీ ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్తగా పదివేల పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 80 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందన్నారు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో తెలంగాణ లాంటి అభివృద్ధి చెందిన పల్లెలు కనపడవని తెలిపారు. ప్రతి గ్రామంలో నర్సరీ, డంప్ యార్డ్, వైకుంఠధామంలతో విజయవంతంగా పల్లెలను పరిశుభ్రంగా కాపాడుకుంటున్నట్లు పేర్కొన్నారు. పల్లె ప్రగతి ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా



సీజనల్ వ్యాధులు తగ్గినట్లు తెలిపారు. గతంలో వానకాలం వచ్చిందంటే రోగాలతో ఊర్లు వణికి పోతున్నాయనే వార్తలు చూసేవాళ్ళమని గుర్తుచేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ, పల్లె ప్రగతి కార్యక్రమాలతో పరిస్థితితులు మారినట్లు తెలిపారు. పల్లెల్లో అంటు వ్యాధులను నిర్మూలించగలిగామని తెలియజేశారు. దేశంలో మూడు శాతం జనాభా ఉన్న తెలంగాణకు 38 శాతం అవార్డులు గ్రామపంచాయతీలకు వస్తున్నాయంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపు వల్లే సాధ్యమైందని తెలిపారు ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్ అని, డాక్టర్ల ఉత్పత్తిలో సైతం తెలంగాణ నెంబర్ వన్ గా మారిందన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెంది దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు పద్మా దేవేందర్ రెడ్డి, మధన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, క్రాంతి కిరణ్, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మెన్ హేమలత, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, కలెక్టర్ రాజర్షి షా, జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి తదితరులు ఉన్నారు.

పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని. ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డిలు అన్నారు. సోమవారం నర్సాపూర్ మండల పరిధిలోని జక్కపల్లి గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాని. ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు అన్ని వసతులను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో శిథిలావస్థకు చేరిన పురాతన పాఠశాల భవనాలను, ప్రహరీ గోడలను ,మరుగుదొడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు .ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నామని వారు పేర్కొన్నారు .ప్రైవేటు పాఠశాలలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని సూచించారు .అంతకుముందు నూతనంగా నిర్మించిన మత్స్యకారుల భవనాన్ని ఎమ్మెల్యే మదన్ రెడ్డి, సునీత రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మదన్ రెడ్డికి పలు సమస్యలను విన్నవించారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి సమస్యలు పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తాననిఎమ్మెల్యే మదన్ రెడ్డి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, పి ఆర్ డి ఈ రాధిక, పి ఆర్ ఏ ఈ స్వామి దాస్ ,ఎంఈఓ బుచ్చానాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ వెంకటలక్ష్మి శ్రీనివాస్, ఉప సర్పంచ్ సునీత శ్రీనివాస్ గౌడ్, నాయకులు శివకుమార్ ,షేక్ హుస్సేన్, సురా నర్సింలు, సర్పంచులు శ్యామల లక్ష్మణ్ గౌడ్ , జితేందర్ రెడ్డి, రవి, వెంకటేష్ గౌడ్ ,సేనాధిపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల బ్రతుకులు మార్చిన ఘనత కేసీఆర్‌దే

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తాండా వాసులు

నవతెలంగాణ-నార్సింగి



గిరిజనుల బ్రతుకులు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని పెద్ద తాండా సర్పంచ్ చత్రియా నాయక, మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, సొసైటీ డైరెక్టర్ బిక్యా నాయక్ అన్నారు. గిరిజన తండాలలోని రోడ్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు, నిధుల మంజూరుకు కృషి చేసిన మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల చిత్రపటాలకు తండా వాసులు సోమవారం పాలాభిషేకం చేశారు. పెద్ద తాండా సర్పంచ్ చత్రియా నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చత్రియా, బాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాషా నాయక్, సొసైటీ డైరెక్టర్ బిక్యా నాయక్‌లు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా గిరిజన తాండా ప్రజల బ్రతుకులు మారలేవని, తాండా లో అభివృద్ధి పనుల కొరకు అనుబంధ గ్రామ పంచాయతీ ల పై ఆధార పడాల్సి వచ్చేదన్నారు. దుబ్బాక నియోజకవర్గం రోడ్ల అభివృద్ధిలో భాగంగా మండలంలోని జేమ్ల తాండా నుంచి నర్సంపల్లి జెడ్పీ రోడ్డు వరకు వయా పెద్ద తాండా దూరం 1.2 కిలోమీటర్ల దూరానికి రూ.90 లక్షలు, నర్సంపల్లి జెడ్పీ రోడ్డు నుంచి కాస్లాపూర్ వరకు వయా చిన్న తాండా దూరం 2.5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేశారన్నారు. సీఎం కేసీఆర్ తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చి అన్ని రకాల అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, ఎంపిపి సబిత రవీందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

మసీదు నిర్మాణానికి రూ.లక్ష విరాళం

నవ తెలంగాణ-ములుగు

సీఎం కేసీఆర్ పాలనలో కుల మత బేధాలు లేకుండా అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పిస్తూ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని రాష్ట్ర యూత్ అధ్యక్షులు జుబేర్ పాషా అన్నారు.మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్ తో కలిసి గ్రామంలో పర్యటించారు .గ్రామంలో మసీదు నిర్మాణానికి లక్ష రూపాయల విరాళాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర పాలనలో మైనార్టీలను ఓటు బ్యాంకుగా చూసారని నగరాల్లో మతకలహాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో కులమత బేధాలు లేకుండా అందరూ కలిసి ఉంటున్నారని ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత మసీదులలో దేవాలయాల్లో పూజారులకు వేతనాలు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని జుబేర్ పాషా అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ మత పెద్దలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

పిరమిడ్ ఆకారంలో కరాటే విద్యార్థులు

నవ తెలంగాణ - సిద్దిపేట



జపాన్ కరాటే అసోసియేషన్ షోటోకన్ కరాటే స్టయిల్ సిద్ది పేట ఆధ్వర్యంలో స్థానిక అంబిటస్ స్కూల్‌లో ఈ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కరాటే విద్యార్థులు పిరమిడ్ ఆకారంలో నిలిచిన దేశభక్తిని చాటారని సిద్దిపేట జోనల్ చీఫ్ కరాటే మాస్టర్ భాగ్యరాజ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కరాటే శిక్షణ ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ఆరోగ్యం, బరువు నియంత్రణ ఉంటుందని, అమ్మాయిల స్వీయరక్షణకు, ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

అఖిల భారత మహాసభ మండల ఉపాధ్యక్షుడిగా సంతోష్ యాదవ్



నవతెలంగాణ-మర్కుక్

అఖిల భారత యాదవ మహాసభ మర్కుక్ మండల ఉపాధ్యక్షుడిగా వనం సంతోష్‌యాదవ్ ఆదివారం జరిగిన అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో నియమించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ తమ పై నమ్మకం తో పదవీ బాధ్యతల ను అప్పగించి రాష్ట్ర, జిల్లా భాద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ కుల అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ ఎన్నికలకు సహకరించిన మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్ ,ఎంపీటీసీల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు కృష్ణ యాదవ్ ,రవిందర్ యాదవ్, బాబు యాదవ్ ,మహేష్ యాదవ్, రమేశ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, యాదవ కుల భందవులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు పల్లె వెలుగులో ప్రయాణం సీనియర్ సిటిజనులకు 50 శాతం రాయితీ

నవ తెలంగాణ - సిద్దిపేట

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రయాణికులకు ఆర్టీసీ ప్రత్యేక రాయితీలను ప్రకటించిందని, రాష్ట్రంలోని పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే సీనియర్ సిటిజన్లకు టికెట్ లో భారీ రాయితీలను కల్పిస్తూ నిర్ణయం తీసుకుందని, గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో తిరిగే పల్లె వెలుగు సర్వీసుల్లో వెళ్లే సీనియర్ సిటీజన్లకు టికెట్ లో 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు డిపో మేనేజర్ వై.సుఖేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ ఒక్కరోజు అవకాశం ఉంటుందని సీనియర్ సిటిజల్లు సద్వినియం చేసుకోవాలని కోరారు.

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుల పరిశీలన

నవ తెలంగాణ - సిద్దిపేట



మంత్రి హరీశ్ రావు ఆదేశాను సారం 18 వ వార్డులో గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు పెట్టుకున్న వారి ఇంటికి వెళ్లి పరిశీలించడం జరిగిందని వార్డు బిఆర్ఎస్ నాయకులు అడ్డగట్ల శేఖర్ , అంజలిలు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ మంత్రి హరీశ్ రావుతో మాట్లాడి గృహలక్ష్మి పథకం మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ ప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోతే మల్లికార్జున్ , బుంపల్లి కరుణాకర్, వల్లపు కనకరాజు, డిష్ తిరుపతి, బొమ్మల శీను, బాలు, కిరాణా షాప్ శీను, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్



మండలం పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన చిన్నబోయిన బిక్షపతి(76) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. సోమవారం మర్కుక్ ఎంపీపీ తాండలపాండు గౌడ్, బాధిత కుటుంబాన్ని పరామర్శించి ,రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్ల సత్యనారాయణ, చిన్నబోయిన కృష్ణ, చెక్కలి రాములు, చెక్కలి చంద్రం, బోయిని ఆంజనేయులు, బోయిని మల్లేశం, మేకల శ్రీనివాస్, లక్ష్మయ్య, తదితరులున్నారు.

మంత్రి ఆశీర్వాదం తీసుకున్న జిల్లా నాయకుడు

నవతెలంగాణ జగదేవపూర్



జగదేవపూర్ మండల పరిదిలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన బిఆరెస్ యూత్ వింగ్ జిల్లా నాయకులు అలెటి సంతోషి రెడ్డి సోమవారం తన జన్మదినం సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మరియు వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ను ఆశీస్సులు తీసుకున్నారు. సంతోష్ రెడ్డి ని మంత్రి ఆశీర్వదించారు. అనంతరం పూల మొక్క అందించారు .మంత్రిని కలిసిన వారిలో రైతు బంధు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్, బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి, బెండే మధు, నాయకులు ప్రశాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట గ్రామాల మధ్య బీటీ రోడ్డు వేయాలి

సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట గ్రామాల మధ్య బీటీ రోడ్డు వేయాలని కోరుతూ సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో పోతిరెడ్డిపల్లిలో ఆందోళన నిర్వహించారు. పెద్దరాజుపేట వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ పోతిరెడ్డిపల్లి నుండి పెదరాజుపేట ఒక కిలోమీటర్ వరకు ఉన్న మట్టి రోడ్డు మీదుగా విద్యార్థులు, ప్రజలు ప్రయాణికులు, చేర్యాల, కొండపోచమ్మ, హైదరాబాద్, యాదగిరిగుట్ట తదితర ప్రాంతాలకు నిత్యం ప్రయాణం చేస్తుంటారని, వర్షం పడితే ఈ మట్టి రోడ్డు అస్తవ్యస్తంగా మారి గుంతలు ఏర్పడడంతో బస్సుల తోపాటు ఇతర వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని అన్నారు. గత పది సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు వరి నాట్లతో నిరసన తెలిపి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలతో విన్నపాలు చేసినప్పటికీ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మంత్రి హరీష్ రావు, రోడ్డు రవాణా శాఖ అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ గ్రామాల ప్రజలను ఏకం చేసి కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బంగారు ప్రేమ్ కుమార్, సీపీఐ నాయకులు గర్నపల్లి కనకయ్య, మరికొండ నరేష్, శెట్టి రాజు, పాల కమలాకర్, గుడిసె నర్సయ్య, మామిండ్ల మహేష్, కత్తుల బాపురెడ్డి, గర్నపల్లి సురేష్, గర్నపల్లి రాజు, మెడమైన మహేష్, మెడమైన రాకేష్, చాప హరీష్, పోరెడ్డి మల్లయ్య, గుడిసె కనకయ్య,బొకూరి నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై బెల్టుల పంపిణీ

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గుండారం ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ శెట్టి లావణ్య సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయుడు చెలుకల తిరుపతి రెడ్డి తన స్వంత ఖర్చులతో టై,బెల్టులు సమకూర్చి విద్యార్థులకు అందించాలనే గోప్ప సంకల్పం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ పాఠశాల అభివృద్ధిలో బాగాస్వాములవ్వాలని సూచించారు. అనంతరం ఉపాద్యాయుడు తిరుపతి రెడ్డిని సర్పంచ్ లావణ్య శాలువా కప్పి సన్మానించారు.బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని ముస్త్యాల సర్పంచ్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి అన్నారు. చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని రెండో వార్డులో ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి నిధులు రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు సోమవారం సర్పంచ్ ఎల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమ ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.ప్రజల కోసం వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కమర్ సుల్తానా, ఉప సర్పంచ్ మీస రవితేజ, పంచాయతీ కార్యదర్శి పాకాల నవ్య,వార్డు సభ్యులు మేడిపల్లి ప్రసన్న ,అవధూత కిష్టయ్య తోపాటు నగేష్ ,చంద్రమౌళి, బాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం

నవతెలంగాణ-తొగుట

దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి అన్నారు. సోమవారం మండలం లోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, తొగుట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశా రు.గ్రామ పార్టీ అధ్యక్షుడు కనికి స్వామి,ఉపాధ్య క్షుడుగా చెట్టి శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి సిగిరి కనకయ్య,యూత్ ప్రెసిడెంట్ కనికి బయన్న చందు, కిసాన్ సెల్ ప్రెసిడెంట్ చత్రి స్వామి,ఎస్సీ సెల్ ప్రెసి డెంట్ రాంపురం స్వామి,సోషల్ మీడియా కన్వీనర్ గా బైతి ప్రవీణ్, మైనారిటీ సెల్ అధ్యక్షు నిగా మహ మ్మద్ ఫరీద్,బూత్ ఏజెంట్ బైతి స్వామి, గౌరోల్ల యాదయ్య, సలహాదారుగా దేవు నూరి రామయ్య లను నియమించారు. అలాగే తొగుట మండల కార్యదర్శిగా చెరుకు బాల్ రెడ్డి,ఎస్సీ సెల్ ఉప అధ్యక్షునిగా రాంపురం రమేష్ ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు నిరంజన్ రెడ్డి,ఎస్సీ అధ్య క్షుడు లింగాల కృష్ణ, కాసర్ల నర్సింలు,తిరుపతి పాల్గొన్నారు.

అంగన్వాడీలో అక్షరాభ్యాసం

నవతెలంగాణ-మర్కుక్

అంగన్వాడీ కేంద్రాల్లోనే బాలల విద్యకు భవితను కల్పిస్తుందని గంగాపూర్-యూసుప్‌ఖాన్‌పల్లి సర్పంచ్ గడ్డ ప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గంగాపూర్-యూసుప్ ఖాన్ పల్లి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య అందుతుందని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరారు. అదేవిధంగా అంగన్‌వాడిలో చిన్నారి బాలలకు ఉన్నతమైన విద్య అందుతుందన్నారు. 3సంవత్సరాల పిల్లలకు ఆట పాటల ద్వారా విద్యను అందించడం ద్వారా వారికి మంచి భవిత ఏర్పడుతుందన్నారు. గర్భిణీలకు, చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అరుణ ఐలేని, అంగన్వాడీ టీచర్ నాగమణి,ఎఎన్ఎం స్వప్న,అశావర్కర్ లక్ష్మీ భాయి, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు తదితరులున్నారు.

శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకంపై అవగాహన

నవ తెలంగాణ ములుగు

ఇంటిగ్రేటెడ్ బి కీపింగ్ డెవలప్మెంట్ సెంటర్, అటవీ కళాశాల ములుగు వారు జాతీయ తేనెటీగల పెంపకం , తేనె మిషన్ పథకం కింద రైతులు/తేనెటీగల పెంపకం దారులు/ వాటాదారులు తేనె ఉత్పత్తి కోసం తాజా , నైపుణ్యాభివృద్ధి ప్రోత్సహించడానికి , వ్యాప్తి చేయడానికి, అవగాహన కల్పించడానికి, ఆదాయం, ఉపాధి కల్పన కోసం ఇతర అధిక విలువైన తేనెటీగ ఉత్పత్తులు వ్యవసాయ , వ్యవసాయేతర కుటుంబాలకు జీవనోపాధిని అందించడం , వ్యవసాయం తోటల పెంపకం, అటవీ ఉత్పత్తి ని మెరుగుపరచడం కోసం సోమవారం రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు . దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె ఎన్ కుమార్ ఐఏఎస్ , కళాశాల డీన్ ప్రియాంక వర్గీస్, డాక్టర్ కే లక్ష్మీ రావు, రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్, శ్రీ శ్రీనివాసరావు, జాయింట్ డైరెక్టర్, శ్రీ వెంకటేశ్వర్లు, శ్రీ నరసింహా రెడ్డి , హార్టికల్చరల్ డిహెచ్‌ఓస్, పీజే టీఎస్ ఏయు శాస్త్రవేత్తలు ప్రోగ్రెసివ్ బి కీపర్స్, ప్రోగ్రెసివ్ ఫార్మర్స్, మహిళలు, స్టేక్ హోల్డర్స్, విద్యార్థులు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు. శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం ద్వారా మన తెలంగాణ రైతులకు ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి మరియు దీని వలన వచ్చే తేనె ఉత్పత్తులను సేకరించడం, ప్రాసెస్ చేయడం మార్కెటింగ్ చేయడం కోసం ఇంటిగ్రేటెడ్ భీ కీపింగ్ డెవలప్మెంట్ సెంటర్ ఎఫ్ సి ఆర్ ఐ లో ఉన్న ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ గురించి రైతులకు వివరించి తేనెటీగల పెంపకం ద్వారా వచ్చే ఆదాయ మార్గాలు మరియు పాలినేషన్ సపోర్ట్ ద్వారా వచ్చే ఉపయోగాలను, తేనెటీగల వివరించారని శ్రీమతి శైలజ. వి ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ వెల్లడించారు.

ఘనంగా జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మర్కుక్

బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ రాష్ట్ర నాయకులు అలేటి సంతోష్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంత్రి హరీశ్ రావు నివాసంలో కలసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్, ఎంపీటీసిల ఫోరం రాష్ట్రాద్యక్షులు దేవి రవీందర్, బీఆర్ఎస్ గజ్వేల్ మండలాధ్యక్షులు బెండా మధు,తదితరులున్నారు. బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ రాష్ట్ర నాయకులు అలేటి సంతోష్ రెడ్డి జన్మదినం సందర్భంగా మర్కుక్ మండల కేంద్రములో బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాద్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి ,మేకల కనకయ్య ముదిరాజ్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి శాలువతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పండరి రవీందర్ రావు, కొండపాక బీఆర్ఎస్ పార్టీ మండలాద్యక్షులు నూనె కుమార్ యాదవ్,గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబుయాదవ్,అత్మ కమిటి డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి. వట్టిపల్లి ఎంపీటీసి కావ్య దుర్గయ్య, నాయకులు పత్తి రమేష్, పాతూరు మల్లేష్,సాయి కుమార్ గౌడ్,ప్రశాంత్ రెడ్డి, దినేష్ రెడ్డి, తదితరులున్నారు.

కబడ్డీ పోటీల ముగింపు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

యువత చదువు ఆటల్లో రాణించినప్పుడే ఉన్నత శిఖరాలు అవరోధిస్తారని రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం ఏ జెడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ జెడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందుకు సామాజిక సేవలో భాగంగా మహమ్మద్ జుబేర్ ఇంత పెద్ద కార్యక్రమాన్ని గజ్వేల్ లో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గంలో యువతకు యువతే ఆదర్శంగా నిలిచే విధంగా సామాజిక సేవలో ముందుకు వెళుతున్నారు అన్నారు. జుబేర్ సీనియర్ బిఆర్ఎస్ నేత కుమారునిగా ఏ జెడ్ వ్యవస్థాపన అధ్యక్షుడిగా ముందుకెళ్లడం అభినందనీయమన్నారు. ఈ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో రాష్ట్ర నలుమూలల నుండి యువత 24 పాల్గొన్నాయన్నారు. ఇందులో మహిళా 12, పురుషులు 12, జట్టులుగా తలపడ్డాయి అన్నారు. పురుషుల జట్టులో గజ్వేల్ మండలం నెంటూర్ యువత గెలుపొందిందన్నారు. మహిళా విభాగంలో రంగారెడ్డి చెందిన యువతలు గెలుపొందారున్నారు. వీరికి బహుమతులుగా రూ 20వేల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో జుబేర్ ఆదర్శంగా తీసుకొని ఇలాంటి క్రీడలు నిర్వహిస్తే యువతలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసిన వాళ్ళ మైతామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్. సి రాజమౌళి,ఏసీపీ ఎం.రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ జకీయోద్దీన్,కౌన్సిలర్ లు బొగ్గుల చందు,వంటేరు గోపాల్ రెడ్డి,నాయకులు ఎన్. సి సంతోష్, కరుణాకర్ రెడ్డి,కన్నాయదవ్,ఎర్ర రాజేష్,తదితరులు పాల్గొన్నారు.